


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 15 | సంచిక: 323

SUNDAY Special | ఆదివారం 6-8-2023



చంద్రుడి కక్ష్యలోకి.. చంద్రయాన్-3

గత నెల 14న ప్రయోగించిన చంద్రయాన్-3 మిషన్‌ను ఇస్రో శాస్త్రవేత్తలు శనివారం రాత్రి 7 గంటలకు చంద్రుడి కక్ష్య లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. దీంతో రెండో ఘట్టం పూర్తయ్యింది. ఈనెల 23న ల్యాండర్ మాడ్యూల్‌ను చంద్రుడిపై దించడంతో చివరి ఘట్టం పూర్తవుతుంది. - 6లో

SIMULTANEOUSLY PRINTED AT CHENNAI | DELHI | VIJAYAWADA | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఇమ్రాన్‌ఖాన్ క్లీన్‌బౌల్డ్

తోషఖానా అవినీతి కేసులో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను దోషిగా తేలుస్తూ ఇస్లామాబాద్ కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది.

వివరాలు 6లో ▸



మళ్లీ మణిపూర్‌లో హింస

మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు చెలరేగాయి. బిష్ణుపూర్ జిల్లాలో ఓ వర్గం వారిపై మిలిటెంట్లు చేసిన దాడిలో ముగ్గురు మరణించారు.

వివరాలు 6లో ▸



పర్యాటకుల ఆకర్షణలో ఏపీ జోష్

దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచిందని కేంద్ర పర్యాటక శాఖ వెల్లడించింది.

వివరాలు 14లో ▸



ఆర్చరీలో విశ్వ విజేతలు

వరల్డ్ ఆర్చరీ చాంపియన్‌షిప్ కాంపౌండ్ విభాగంలో అదితి గోపీచంద్ స్వర్ణం సాధించగా.. జ్యోతి సురేఖ కాంస్యం గెలుచుకుంది.

వివరాలు 12లో ▸

ఫ్యాక్ట్‌చెక్

మిరప పంటకు 'ఈనాడు తెగులు'

విత్తు నుంచి విక్రయం వరకు మిరప రైతుకు అండగా ప్రభుత్వం

- ఆర్బీకేల ద్వారా రైతులకు శిక్షణ కార్యక్రమాలు
- 4 ఏళ్లుగా ప్రతి రైతుకు ఉచిత పంటల బీమా
- విపత్తుల్లో నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ
- పెరిగిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్.. అన్ని బ్యాంకుల నుంచి రుణాలు
- క్వింటా రూ.20 వేలకు పైగా పలుకుతున్న ధరలు
- ప్రభుత్వ చర్యల ఫలితంగా ఏటా పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- వాస్తవాలు తెలుసుకోకుండా ఈనాడు అబద్ధాల కథనాలు

- వివరాలు 5లో

పోలీసులపై దాడికి టీడీపీ ప్రత్యేకంగా వ్యూహరచన

- ముందస్తుగా రాళ్లు, మద్యం బాటిళ్లు తరలింపు.. వాహనాలు తగులబెట్టేందుకు పెట్రోలు బాటిళ్లూ సిద్ధం
- సదుం, సోమల, పులిచెర్ల నుంచి కిరాయి మూకల రాక
- రూట్‌మ్యాప్‌ను కాదని పోలీసులతో వాగ్వాదం.. ఇద్దరు డీఎస్పీలే లక్ష్యంగా పచ్చ మూకల దాడులు


శుక్రవారం పోలీసు వాహనాలను ధ్వంసం చేస్తున్న టీడీపీ కిరాయి మూకలు

పక్కా ఎల్లో స్కెచ్

'పచ్చ' నేతల కనుసన్నల్లోనే పుంగనూరు విధ్వంసకాండ

ఇలాగైనా ప్రజల్లో గుర్తింపు పొందాలని బరితెగింపు

చిత్తూరు అర్బన్: పుంగనూరు బైపాస్ రోడ్డు వద్ద విధ్వంసకాండకు టీడీపీ రెండు రోజుల ముందే వ్యూహ రచన చేసిందా? ఇందులో భాగంగానే పలుమార్లు రూట్ మ్యాప్‌ను మార్చారా? కృష్ణదేవరాయ కూడలి వద్ద ముందుగానే రాళ్లు పోగేసుకున్నారా? సమీపంలోని పంట పొలాల్లోకి ఖాళీ మద్యం సీసాలను తీసుకొచ్చి దాచారా? ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానం వినిపిస్తోంది. ఎలాగైనా సరే అల్లర్లు సృష్టించి, రాజకీయ లబ్ధి పొందాలని పన్నాగం పన్నారని స్పష్టమవుతోంది. టీడీపీ పెద్దల సూచన మేరకు కొందరు నేతలు, కార్యకర్తల కనుసన్నల్లో ఈ వ్యూహం రూపొందిందని ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుస్తోంది. ముందుగా రూపొందించిన వ్యూహం మేరకు చంద్రబాబు నాయుడు నుంచి వచ్చిన అధికారిక పర్యటన రూట్ మ్యాప్‌లో పుంగనూరు పట్టణంలో ఎలాంటి కార్యక్రమం లేదు. అయినప్పటికీ పుంగనూరు పట్టణంలోకి చంద్రబాబు రావడానికి పట్టుపట్టాలని, అందుకు పోలీసులు ఒప్పుకోరని.. అప్పుడు పోలీసులపై రాళ్లు రువ్వాలన్నది ముందస్తు వ్యూహం. ఇందులో భాగంగా

మిగతా 2వ పేజీలో ▶

టీడీపీపై సర్వత్రా ఆగ్రహం

- చిత్తూరు జిల్లా వ్యాప్తంగా చంద్రబాబు దిష్టిబొమ్మల దహనం
- స్వచ్ఛందంగా బంద్ పాటించిన ప్రజలు

- వివరాలు 2లో

చంద్రబాబు ఏ1గా కేసు నమోదు చేస్తాం

- హోం మంత్రి తానేటి వనిత
- విధ్వంసాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం

- వివరాలు 2లో

కఠిన చర్యలు తప్పవు

- డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి
- ఉద్దేశపూర్వకంగానే వాహనాలు తగులబెట్టారు.. నిందితులను గుర్తించాం

- వివరాలు 2లో

22(ఎ) జాబితా నుంచి.. ఆ భూముల్ని తొలగించవచ్చు

- రెవెన్యూ రికార్డులు ఆధారంగా సుమోటోగా నిషేధిత జాబితా నుంచి తొలగించండి
- పేదలకు 1954కు ముందిచ్చిన భూములపై కలెక్టర్లకు ప్రభుత్వం స్పష్టత.. ఉత్తర్వులు జారీ



సాక్షి, అమరావతి: పేదలకు 1954వ సంవత్సరానికి ముందు ఇచ్చిన (అసైన్డ్) భూములను నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించవచ్చని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి స్పష్టంచేసింది. ఈ మేరకు స్పష్టతనిస్తూ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ తాజాగా సర్క్యులర్ జారీచేశారు. కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్

మిగతా 3వ పేజీలో ▶

తెలంగాణ అసెంబ్లీలో చంద్రబాబు 'ఖ్యాతి'!



చంద్రబాబుపై తెలంగాణ మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో సెటైర్లు వేశారు. 'గతంలో ఒకాయన అన్నీ నేనే చేశానని చెప్పుకునేవాడు. ఎర్రగడ్డ ఆస్పత్రికి వెళ్లి అక్కడున్న పేషెంట్లతో హైదరాబాద్ కట్టింది నేనే.. అని చెప్పాడు. అప్పుడు ఆ పేషంట్.. ఔనా, విశాఖ పక్కన సముద్రాన్ని నేనే ఏర్పాటు చేశా అని చెబితే ఇక్కడికి తీసుకొచ్చారని బదులిచ్చాడు' అని కేటీఆర్ సెటైర్ వేశారు.

- వివరాలు 10లో

టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి



తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జారీ చేశారు. కాగా, తనను ఎంపిక చేసినందుకు సీఎం జగన్‌కు భూమన కరుణాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

- వివరాలు 3లో


శరీరంలో అత్యంత కీలకమైన కిడ్నీలను రెండు జీవనశైలి వ్యాధులు భూతాల్లా పట్టుకున్నాయి. వాటి బారిన పడి కిడ్నీలు దెబ్బతిని ఆస్పత్రులకు వస్తున్న వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. ఆ భూతాలే మధుమేహం, రక్తపోటు. ఈ రెండూ అదుపులో లేకపోవడంతో వాటి ప్రభావం కిడ్నీలపై పడుతోంది. క్రమంగా అవి చెడిపోతున్నాయి. కిడ్నీ వ్యాధులకు మిగతా కొన్ని కారణాలు కూడా ఉన్నప్పటికీ, 85 శాతం వ్యాధిగ్రస్తుల్లో మధుమేహం, రక్తపోటు బాధితులే ఉన్నారు. ఇటీవల వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం ఈ వ్యాధుల నియంత్రణకు తోడ్పడుతోంది. వైద్యులు గ్రామాలకు వెళ్లిన సమయంలో ప్రజలో వీటిపై అవగాహన కల్పిస్తున్నారు. ఇలా ఫ్యామిలీ డాక్టర్ విధానం గ్రామీణ ప్రాంతాల వారికి వరంలా మారింది.

- లబ్బీపేట (విజయవాడ తూర్పు)



ఫ్యామిలీ డాక్టర్ ఓ వరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం గ్రామీణులకు వరంలా మారింది. నెలలో రెండు రోజులు గ్రామాలకే వెళ్లి పరీక్షలు చేయడంతో కిడ్నీ వ్యాధుల లక్షణాలను ముందుగానే గుర్తించగలుగుతున్నారు. కిడ్నీ వ్యాధి ఉన్నట్లు సందేహం ఉన్న వారికి పీహెచ్‌సీలకు పంపించి పరీక్షలు చేయిస్తున్నారు. దీంతో ఏమాత్రం చిన్నపాటి లక్షణాలు గుర్తించినా ఫెయిల్యూర్‌కు దారితీయకుండా కాపాడుకోగలుగుతున్నారు. నిపుణుల వద్దకు వెళ్లి మెరుగైన వైద్యం పొందుతున్నారు.



కిడ్నీలపై.. జంట భూతాల ప్రభావం

మధుమేహం, రక్తపోటులతో కిడ్నీలు ఎఫెక్ట్


85 శాతం మందికి ఈ రెండే కారణం

- అవగాహనతో అదుపులో ఉంచుకోవాలంటున్న నిపుణులు
- ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో లక్షణాలు గుర్తింపు
- ముందుగానే మెరుగైన వైద్యం పొందుతున్న గ్రామీణులు

అవగాహన లేకనే..

అవగాహన లేమి, అదుపులో లేని మధుమేహం, రక్తపోటు, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్ వినియోగం కిడ్నీ వ్యాధులకు దారి తీస్తుంది. కిడ్నీ వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే చివరకు డయాలసిస్, ఆ తర్వాత కిడ్నీ మార్పిడి చేయించుకోవాల్సి వస్తుంది. ఇదంతా అత్యంత వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారం. అందువల్ల ముందు జాగ్రత్తే మంచిదని వైద్యులు చెబుతున్నారు. కిడ్నీ వ్యాధుల్లో కొందరిలో ముందుగా కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో ఏ లక్షణాలూ కనిపించకుండానే డయాలసిస్ అవసరం అయ్యేంత పరిస్థితికి దారితీస్తున్నాయి. కిడ్నీ వ్యాధులకు గురయ్యే వారిలో 45 శాతం మందికి మధుమేహం కారణం కాగా, మరో 55 శాతం మందికి అధిక రక్తపోటు, ఇతర కారణాలుగా చెబుతున్నారు. యూరిన్ ఆల్బుమిన్, సీరమ్ క్రియాటిన్, స్కానింగ్ వంటి చిన్నపాటి పరీక్షలతో కిడ్నీ పని తీరును తెలుసుకోవచ్చు. కిడ్నీ ఫెయిల్యూర్ రెండు రకాలుగా ఉంటుంది. అక్యూట్ ఫెయిల్యూర్, క్రానిక్ ఫెయిల్యూర్. అక్యూట్ ఫెయిల్యూర్‌ను సరైన చికిత్సతో సాధారణ స్థితికి తేవచ్చు. క్రానిక్‌లో అలా చేయలేం.

కిడ్నీ ఫెయిల్యూర్‌కు కారణాలు



- ▲ అదుపులో లేని మధుమేహం, రక్తపోటు
- ▲ గ్లొమెరుల్లోనెఫ్రిటిస్
- ▲ ఎడిపికెడి–పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ (ఇది వంశపారంపర్యంగా వస్తుంది)
- ▲ ఆటో ఇమ్యూన్ జబ్బులు
- ▲ ఊబకాయం, ధూమపానం
- ▲ విచ్చలవిడిగా నొప్పి నివారణ మాత్రలు వాడటం.. దీర్ఘకాలం పాటు గ్యాస్ మాత్రల వినియోగం
- ▲ దీర్ఘకాలంలో గుండె, ఇతర జబ్బులు
- ▲ మాంసాహార ప్రొటీన్ అధికంగా తీసుకోవడం

కిడ్నీ ఫెయిల్యూర్ లక్షణాలు..

- ▸ ఆయాసం, అలసత్వం
- ▸ కాళ్ల వాపులు, ముఖం వాపు
- ▸ మూత్రం తగ్గిపోవడం
- ▸ ఎముకలు, కండరాల నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయి
- ▸ కొందరిలో ఎలాంటి లక్షణాలు లేకుండా డయాలసిస్ స్టేజీకి చేరవచ్చు

నిర్ధారణ ఇలా: కిడ్నీ వ్యాధులను సీరమ్ క్రియాటిన్, యూరిన్ ఆల్బుమిన్, పొట్ట అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి పరీక్షల ద్వారా తెలుసుకుంటున్నారు

జీవనశైలి వ్యాధుల కట్టడి



కుటుంబ డాక్టర్ విధానాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్‌కు నెలలో రెండుసార్లు విజిట్ చేస్తున్నాం. అందులో జీవనశైలి వ్యాధులైన మధుమేహం, రక్తపోటు వంటివి ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నాం. వారు తీసుకోవల్సిన జాగ్రత్తలు, మధుమేహం, రక్తపోటుఅదుపులో ఉంచుకోవడంపై అవగాహన కలిగిస్తున్నాం. కిడ్నీ వ్యాధులు, గుండె పోటు వంటి వాటికి పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నాం. దీంతో వారు పెద్దాస్పత్రిలకు వెళ్లి పరీక్షలు చేయించుకుని, సమస్యలు ఉంటే తొలిదశలోనే గుర్తించి వైద్యం పొందగలుగుతున్నారు. –డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ, ఎన్టీఆర్ జిల్లా

కిడ్నీ వ్యాధులకు ఆ రెండే కారణం



కిడ్నీ వ్యాధులు ఉన్న వారిలో 85 శాతం మందికి మధుమేహం, రక్తపోటు వల్లే వస్తున్నాయి. మిగిలిన 15 శాతం మందికి వంశపారంపర్యం, ఒబెసిటీ ఇతర కారణాలు ఉంటున్నాయి. కిడ్నీ వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన లేక పోవడంతోనే ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. ఒక్కోసారి కిడ్నీ 50 శాతం పాడైనా క్రియాటిన్ నార్మల్‌గా ఉండవచ్చు. కిడ్నీ వ్యాధులను తొలి దశలో గుర్తించేందుకు యూరిన్ ఆల్బ్యూమిన్ పరీక్ష చేయించుకోవాలి. చిన్నపాటి పరీక్షలతో కిడ్నీ వ్యాధులను గుర్తించవచ్చు. కిడ్నీలు పూర్తిగా పాడైన వారు డయాలసిస్ చేయించుకుంటూ ఉండాలి. లేకుంటే ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకోవచ్చు. –డాక్టర్ భీమవరపు భార్గవ్, కిడ్నీ వ్యాధుల నిపుణులు

క్లుప్తంగా...

బాబు జీవితమంతా కుట్రలు, కుయుక్తులే..

ఏపీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ ఆగ్రహం



సాక్షి, అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ జీవితం మొత్తం కుట్రలు, కుయుక్తులేనని, తన రాజకీయ లబ్ధి కోసం ఎంతటి దుర్మార్గాలకు అయినా వెనుకాడడని ఏపీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్(బుడ్డి) మండిపడ్డారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పుంగనూరు, అంగళ్లలో జరిగిన ఘటనలు చంద్రబాబు పక్కా ప్లాన్ ప్రకారమే చేయించినవేనని తేటతెల్లమవుతోందన్నారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ, 14 ఏళ్లు ముఖ్యమంత్రిని అని చెప్పుకునే చంద్రబాబు ఒక్క నీటిపారుదల ప్రాజెక్ట్‌ను పూర్తి చేయలేదన్నారు. ఇప్పుడు సిగ్గులేకుండా ప్రాజెక్టులబాట అనే సాకుతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను సృష్టించేలా టీడీపీ శ్రేణులను రెచ్చగొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. తానే గొడవ పెట్టుకుని తర్వాత గుక్కపెట్టి ఏడ్వడం చంద్రబాబుకు అలవాటేనని ఎద్దేవా చేశారు.

చంద్రబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

పోలీస్ శాఖకు ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్ విజ్ఞప్తి



సాక్షి, అమరావతి: రాజకీయ స్వార్థం కోసం శాంతిభద్రతల సమస్య సృష్టించిన చంద్రబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. పుంగనూరు ఘటనపై చర్య తీసుకోవాలంటూ శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాజకీయ స్వార్థం కోసం శాంతిభద్రతలకు చిచ్చు పెట్టేలా చంద్రబాబు వ్యవహరించారని పేర్కొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఉక్రోషంతో చంద్రబాబు మాట్లాడిన తీరు ప్రజలు గమనించారని, పోలీసుల అనుమతి లేకున్నా వేరే రూట్‌లోకి వచ్చిన చంద్రబాబు టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి పుంగనూరులో విధ్వంసానికి కారణమయ్యారని ధ్వజమెత్తారు.

అంగళ్లు, పుంగనూరు ఘటనలపై విచారణ జరిపించండి

గవర్నర్‌కు టీడీపీ వినతి

సాక్షి, అమరావతి: అంగళ్లు, పుంగనూరులో జరిగిన ఘటనలపై నిష్పాక్షికంగా విచారణ జరిపించాలని టీడీపీ నేతలు గవర్నర్ అబ్దుల్‌నజీర్‌ను కోరారు. శనివారం రాజ్‌భవన్‌లో టీడీపీ నేతలు వర్ల రామయ్య, బొండా ఉమ, నిమ్మల రామానాయుడు, అశోక్‌బాబు వినతిపత్రం ఇచ్చారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం కోసం వైఎస్సార్‌సీపీ శ్రేణులు దాడులు చేశాయని, పోలీసులు ఇందుకు సహకరించారని అందులో పేర్కొన్నారు.

శతాధిక వృద్ధురాలికి రేషన్ కార్డు మంజూరు



మహాలక్ష్మికి రేషన్ కార్డు ఇచ్చి సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ

నిడదవోలు: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు పంచాయతీ నాలుగో వార్డుకు చెందిన 108 ఏళ్ల వృద్ధురాలు మల్లవరపు మహాలక్ష్మికి కొత్త రేషన్ కార్డు మంజూరైంది. నిడదవోలు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్ పర్సన్ గంగుల వెంకటలక్ష్మి శనివారం ఆ వృద్ధురాలి ఇంటికి వెళ్లి కొత్త రేషన్ కా ర్డు అందజేశారు. అనంతరం వృద్ధురాలిని వా రు సత్కరించారు. మల్లవరపు వెంకటరత్నం, మహాలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానం. పదిహేనేళ్ల కిందట ఆమె భర్త వెంకటరత్నం మరణించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు మంజూ రు చేయడంతో వృద్ధురాలు మహాలక్ష్మి ఆ నందం వ్యక్తం చేసింది.

రాధాకృష్ణ, జేసీ ప్రభాకర్‌రెడ్డిపై నాయీ బ్రాహ్మణుల ఫిర్యాదు



బంజారాహిల్స్ (హైదరాబాద్) : నాయీ బ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లా డిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ, టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయీబ్రాహ్మణ యువకులు శనివారం ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత ఆదివారం ఏబీఎన్‌లో ప్రసారమైన ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే కార్యక్రమంలో రాధాకృష్ణ... మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డితో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఏపీ ప్రభుత్వం జారీ చేసిన ఒక జీవోపై చర్చ పేరుతో నాయీబ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నారాయణ ప్రకాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

టీడీపీ తీరుపై సర్వత్రా ఆగ్రహం

- చిత్తూరు జిల్లా వ్యాప్తంగా చంద్రబాబు దిష్టిబొమ్మల దహనం
- స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారులు, ప్రజలు
- డిపోలకే పరిమితమైన 371 ఆర్టీసీ బస్సులు
- పూతలపట్టులో పోటీగా ధర్నాకు దిగిన టీడీపీ గూండాలు
- ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేతలపై దాడికి యత్నం
- ఎమ్మెల్యే సంయమనం, పోలీసుల చర్యలతో తప్పిన ఘర్షణ



చిత్తూరులో బంద్ నేపథ్యంలో నిర్మానుష్యంగా మారిన ఆర్టీసీ బస్టాండ్



స్వచ్ఛందంగా మూతపడిన దుకాణాలు

సాక్షి, చిత్తూరు : పుంగనూరు వద్ద చంద్రబాబు సమక్షంలో టీడీపీ విధ్వంసకాండ సృష్టించడం ద్వారా పలువురు పోలీసులను గాయపరచి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడాన్ని నిరసిస్తూ శనివారం చిత్తూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బంద్ విజయవంతమైంది. శుక్రవారం చంద్రబాబు రెచ్చగొట్టడం వల్లే అన్నమయ్య జిల్లా అంగళ్లు, చిత్తూరు జిల్లా పుంగనూరులో పచ్చదండు రెచ్చిపోయి పోలీసులపై దాడులకు తెగబడటం.. పదుల సంఖ్యలో పోలీసు అధికారులు, సిబ్బందికి రక్తగాయాలవ్వడం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ దౌర్జన్యాలు నిరసిస్తూ పోలీసులకు మద్దతుగా శనివారం వైఎస్సార్‌సీపీ చిత్తూరు జిల్లా బంద్‌కు పిలుపునిచ్చింది. ఉదయం నుండి సాయంత్రం వరకు జిల్లాలోని ఏడు నియోజవర్గాల్లో చిత్తూరు, కుప్పం, పలమనేరు, పుంగనూరు, పూతలపట్టు, జీడీ నెల్లూరు, నగరిలో బంద్ అనుకున్న స్థాయి కంటే విజయవంతంగా ముగిసింది. వ్యాపారులు, దుకాణదారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్‌కు సహకరించారు. జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు పాదయాత్రలు, బైక్ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలతో చంద్రబాబు కుట్రను ఎండగట్టారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చంద్రబాబు దిష్టిబొమ్మలు దహనం చేశారు. జిల్లాలోని మొత్తం ఐదు డిపోల్లో 371 బస్సులు డిపోలకు పరిమితయ్యాయి. ముందు జాగ్రత్తగా శుక్రవారం రాత్రి 11 గంటల నుండి బస్సులను డిపోలకే పరిమితం చేశారు. అత్యవసర సర్వీసులకు బంద్‌లో మినహాయింపు ఇచ్చారు. సాయంత్రం 4 గంటల నుండి ఆర్టీసీ బస్సులు తిరిగి రోడ్కెక్కాయి.

పోలీసులను పరామర్శించిన మంత్రి పెద్దిరెడ్డి

టీడీపీ అల్లరి మూక చేతిలో తీవ్రంగా గాయపడి చిత్తూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోలీసు అధికారులు, సిబ్బందిని శనివారం ఉదయం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డిని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ పుంగనూరు, అంగళ్ల దాడులకు పూర్తి బాధ్యత చంద్రబాబుదేనన్నారు. రాష్ట్రంలో ఎలాగూ గెలవకపోయినా, చంద్రబాబుకు కుప్పంలో ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి కుట్రలు, కుతంత్రాలకు బరితెగించారని విమర్శించారు. షాట్ గన్, కత్తులు, కటార్ల వంటి మారణాయుధాలతో ర్యాలీ నిర్వహించడం చంద్రబాబు దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.

పూతలపట్టులో టీడీపీ దౌర్జన్యం

బంద్‌లో భాగంగా పూతలపట్టు నడిబొడ్డున ఎమ్మెల్యే ఎంఎస్ బాబు శాంతియుతంగా నిరసన తెలిపారు. అయితే కూడలి ప్రాంతంలో తమ ఫ్లెక్సీలు చించేశారనే నెపంతో టీడీపీ నేతలు అక్కడికి భారీగా చేరుకున్నారు. బూతులు తిడుతూ 'రండి రా.. చూసుకుందాం..' అంటూ రెచ్చగొట్టారు. ఫ్లెక్సీలకు కట్టిన కర్రలు చేతబట్టుకుని దాడి చేసేందుకు యత్నించారు. ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, వందలాది మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులు బాధ్యతతో సంయమనం పాటించారు. అంత డీఎస్పీ శ్రీనివాసమూర్తి, సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని టీడీపీ నేతలను అక్కడి నుండి పంపించారు.

'ఈనాడు' నైజం బట్టబయలు

వైఎస్సార్‌సీపీ నాయకుడికి టీడీపీ ముసుగేసిన వైనం

కురబలకోట: చంద్రబాబు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో చోటుచేసుకున్న గొడవలో శుక్రవారం కురబలకోట మండలంలోని అంగళ్లుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత అర్జున్‌రెడ్డి టీడీపీ దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. అయితే శనివారం ఈనాడు దినపత్రిక పతాక శీర్షికలో అర్జున్‌రెడ్డిని టీడీపీ కార్యకర్తగా పేర్కొంటూ ఫొటో ప్రచురించింది. రక్తమోడుతున్న టీడీపీ కార్యకర్త అని ప్రచారం చేసింది. దాడిలో దెబ్బలు తిన్నది వైఎస్సార్‌సీపీ నాయకుడైతే నిస్సిగ్గుగా టీడీపీ కార్యకర్త అని దుష్ప్రచారం చేయడం ఈనాడు రామోజీకే చెల్లిందని అంగళ్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ తనను టీడీపీ కార్యకర్తగా ప్రచురించడం ఈనాడు తన 'పచ్చ'పాతాన్ని చాటుకుందన్నారు. తాను తొలి నుంచి వైఎస్సార్‌సీపీ వీరాభిమానినన్నారు. కాగా, శనివారం అర్జున్‌రెడ్డిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.



అర్జున్‌రెడ్డి టీడీపీ కార్యకర్త అని ఈనాడులో ప్రచురితమైన ఫొటో (వృత్తంలో)



అర్జున్ రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

చంద్రబాబు ఏ1గా కేసు నమోదు చేస్తాం

హోం మంత్రి తానేటి వనిత



రాజమహేంద్రవరం రూరల్: పుంగనూరులో రెచ్చగొట్టేలా మాట్లాడి విధ్వంసానికి కారకుడైన ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఏ1గా కేసు నమోదు చేస్తామని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోలీసులపై టీడీపీ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలనే ఉద్దేశంతో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు ముందే నిర్ణయించిన షెడ్యూల్ రూట్‌లో వెళ్లకుండా, ఎందుకు పుంగనూరులోకి ప్రవేశించాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కల్పించాలనే కుట్రేనని అన్నారు. బీరు బాటిళ్లు, రాళ్లు, కర్రలు వారికి అప్పటికప్పుడు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. ఈ ఘటనలో పోలీసులు సహా 50 మందికిపైగా తీవ్ర గాయాలయ్యాయన్నారు. గాయపడిన పోలీసులకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. పోలీసులు సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. పోలీసులపై దాడి, పోలీసు వాహనాల విధ్వంసాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 40 మందిని అదుపులోకి తీసుకున్నామని.. సీసీ ఫుటేజ్, ఇతర ఆధారాలు పరిశీలిస్తున్నామని, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

కఠిన చర్యలు తప్పవు

- పుంగనూరు ఘటనపై డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి
- రాళ్లు రువ్విన, నిప్పు పెట్టిన వారందరినీ గుర్తించాం
- ఉద్దేశపూర్వకంగానే వాహనాలు తగులబెట్టారు
- చంద్రబాబు రెచ్చగొట్టే ప్రసంగాలపై కూడా దృష్టి పెట్టాం



సాక్షి, అమరావతి: పుంగనూరు ఘటనపై విచారణకు ఆదేశించామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారందరిపై కఠిన చర్యలు తప్పవని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి హెచ్చరించారు. ఘటన పూర్వాపరాలపై విచారణ జరపాలని డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ రిషాంత్‌లను ఆదేశించామన్నారు. ఈ విషయమై శనివారం ఆయన సాక్షితో మాట్లాడుతూ.. చంద్రబాబు పర్యటన సందర్భంగా టీడీపీ కార్యకర్తలు చేసిన దాడిలో పోలీసులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. అక్కడ వాహనాలను సైతం టీడీపీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా తగులబెట్టారని చెప్పారు. రాళ్లు రువ్విన, నిప్పు పెట్టిన వారందరినీ గుర్తించామన్నారు. ఘటన స్థలిలో సీసీ కెమెరా ఫుటేజీలను విశ్లేషిస్తున్నామని, ఇప్పటికే పలువురిని గుర్తించామని.. మరికొందరు అనుమానితుల కదలికలపై నిఘా పెట్టామన్నారు. చంద్రబాబు రూట్ ప్లాన్ మార్పు వ్యవహారం కూడా విచారణలో తేలుతుందన్నారు. చంద్రబాబు చేసిన రెచ్చగొట్టే ప్రసంగాలపై కూడా దృష్టి పెట్టామని చెప్పారు.

ఈ గొడవకు కర్త, కర్మ, క్రియ.. చంద్రబాబే అనేందుకు ఇంత కంటే సాక్ష్యాలు అవసరమా? 'పదండి పుంగనూరుకు.. ఆ పుడింగి సంగతి తేలుద్దాం' అని రెచ్చగొట్టింది ఎవరు? తన చుట్టూ బ్లాక్ క్యాట్ కమాండోలు ఉన్నారనే ధైర్యంతో.. కార్యకర్తలు ఎలా చస్తే తనకేంటన్న నిర్లక్ష్యంతో.. కేవలం తన స్వార్థ రాజకీయం కోసం ఈ విధ్వంసానికి పుసిగొల్పారు. ఇది పక్కా స్కెచ్ కాకపోతే రోడ్డుపై కుప్పలు కుప్పలుగా పడిన రాళ్లన్నీ ఎక్కడి నుంచి వచ్చినట్లు? బాబు అరాచకాలకు వంతపాడే 'పచ్చ'పాత ఈనాడు అయితే ఇంకో అడుగు ముందుకేసింది. ఈ గొడవలో పోలీసుల వజ్ర, మినీ వ్యాన్ ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయట! అందరి కళ్లెదుటే నిప్పంటించిన పచ్చ మూకను దాచాలన్నది మీ లక్ష్యం అని ఎవరికి తెలియదు!?

పక్కా 'ఎల్లో' స్కెచ్

▶ మొదటి పేజీ తరువాయి

ముందురోజు కొన్ని వాహనాల్లో రాళ్లను తీసుకొచ్చి కృష్ణదేవరాయుల కూడలి సమీపంలో అక్కడక్కడ పోసి ఉంచారు. బార్లు, మద్యం షాపుల నుంచి ఖాళీ బీరు సీసాలు, మద్యం బాటిళ్లను తీసుకొచ్చి సమీపంలోని పొలం వద్ద దాచారు. పరిస్థితిని బట్టి ఉపయోగించాలని కొన్ని బాటిళ్లల్లో పెట్రోలు నింపుకొచ్చి అక్కడ ఉంచారు. చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికేందుకు తీసుకొచ్చిన 50కి పైగా పెద్ద సైజు పేలుడు పదార్థాల ఉండలను (బాంబుల్లాంటివి) ఓ ప్రదేశంలో దాచారు. శుక్రవారం సదుం, పులిచెర్ల, సోమల మండలాల నుంచి పలువురిని కిరాయికి తీసుకొచ్చి జన సమూహంలో కలిపేశారు. అంగళ్లలో చంద్రబాబు ఎప్పుడైతే రెచ్చగొట్టే ప్రసంగం చేస్తూ.. 'పదండి పుంగనూరుకు.. ఆ పుడింగి సంగతి తేలుద్దాం' అని పిలుపునిచ్చారో ఆ తర్వాత కూడా పలువురు టీడీపీ నేతలు మదనపల్లి నుంచి వస్తూ వస్తూ వారి వాహనాల్లో ఖాళీ మద్యం బాటిళ్లు, రాళ్లు, కర్రలు వేసుకుని వచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత స్థానిక టీడీపీ ఇన్‌చార్జ్ చల్లా బాబు బైపాస్ రోడ్డు వద్దకు చేరుకుని, చంద్రబాబును పట్టణంలోకి అనుమతించాలని పట్టుపట్టారు. జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న ప్రతిపక్ష నేత పర్యటనను ఎలా పడితే అలా ఉన్నట్లుండి మార్చడం కుదరదని పోలీసులు చెప్పినా వినిపించుకోలేదు. దీంతో కార్యకర్తల్ని చల్లా బాబు రెచ్చగొట్టాడు.

బాటిళ్లు, చెప్పులతో దాడి

చల్లా బాబు మాటలతో రెచ్చిపోయిన కార్యకర్తలు.. ఇద్దరు డీఎస్పీలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డారు. గతేడాది కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటనలో ప్రసంగాలకు ముందస్తు అనుమతిలేదని పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, చిత్తూరు దిశ పోలీస్ స్టేషన్ డీఎస్పీ బాబుప్రసాద్ నోటీసులు జారీ చేశారు. 'నాకే నోటీసులు ఇచ్చే ధైర్యమా? మీ కథ చూస్తా' అంటూ అప్పుడు చంద్రబాబు సైతం డీఎస్పీలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు డీఎస్పీలను లక్ష్యంగా చేసుకున్న టీడీపీ శ్రేణులు తొలుత ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, చెప్పులను పోలీసులపైకి విసిరారు. ఇది పద్ధతికాదని పోలీసు అధికారులు నచ్చజెపుతుండగానే ఒక్కసారిగా పక్కనే ఉన్న రాళ్లు విసురుతూ విరుచుకుపడ్డారు. పోలీసులు తేరుకునేలోపే టీడీపీ నేతలు తీసుకొచ్చిన కిరాయి కార్యకర్తలు వందల సంఖ్యలో రాళ్లు, మద్యం బాటిళ్ల వర్షాన్ని కురిపించారు. దీంతో పరిస్థితి అదుపుతప్పింది.

పోలీసులు బతిమాలినా వదల్లేదు

కొందరు పోలీసులు వద్దని బతిమిలాడుతుంటే వాళ్లను వ్యాను పక్కకు లాక్కెళ్లి పోలీసు లాఠీలు లాక్కుని మరీ చావ బాదారు. టపాకాయ బాంబులను పోలీసులపై విసురుతుంటే ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలో తమను తాము కాపాడుకునే ప్రయత్నంలో చేతిలో ఉన్న ప్లాస్టిక్ గార్డులను అడ్డుగా పెట్టారు. రాళ్ల దెబ్బకు అవన్నీ ధ్వంసమయ్యాయి. అంతటితో ఆగక పోలీసుల వాహనాలపైకి టపాకాయ బాంబులు విసురుతూ.. ముందుగా తెచ్చుకున్న పెట్రోలును వాటిపై పోసి నిప్పంటించారు. రాళ్ల దెబ్బలతో రక్తమోడుతున్న పోలీసులను చూసి మానవత్వం లేకుండా దాదాపు 40 నిమిషాల పాటు ఏకధాటిగా రాళ్లు, బాటిళ్లను విసురుతూ పచ్చ మూకలు పైశాచిక ఆనందం పొందాయి.

కీలకపాత్రధారి చల్లా బాబు

మీడియాతో డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ రిషాంత్

పుంగనూరులో జరిగిన అల్లర్లు, పోలీసులపై దాడులు మొత్తం ముందస్తు ప్లాన్ ప్రకారం జరిగినవేనని రాయలసీమ డీఐజీ అమ్మిరెడ్డి, చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం చిత్తూరులోని పోలీసు అతిథి గృహంలో వారు మీడియాతో మాట్లాడారు. పుంగనూరులో టీడీపీ మూకలు పోలీసులపై ఎలా దాడులకు పాల్పడ్డాయో వీడియో ద్వారా చూపించారు. కొన్నిచోట్ల పోలీసులు బతిమాలుతున్నా వినిపించుకోకుండా, వాళ్ల లాఠీలు లాక్కుని పోలీసుల్నే కొట్టారని చెప్పారు. వాహనాలపైకి టపాకాయ బాంబులు వేయడంతో పాటు, పెట్రోలు పోసి నిప్పంటించారని చెప్పారు. అసలు చంద్రబాబు నాయుడు ఇచ్చిన షెడ్యూల్ మేరకు పుంగనూరు పట్టణంలో ఆయన పర్యటనే లేదని, స్థానిక టీడీపీ ఇన్‌చార్జ్ చల్లా బాబు ఉద్దేశ పూర్వకంగా ప్లాన్ చేసి గొడవలు సృష్టించారన్నారు. బాబును పుంగనూరులోకి అనుమతించాలని పార్టీ శ్రేణులను రెచ్చగొట్టి పోలీసులపై దాడులు చేయించారని చెప్పారు. ప్రజల ప్రాణ, మాన, ఆస్తులను కాపాడడమే లక్ష్యంగా పోలీసులు ధైర్యంగా నిలబడి అల్లరి మూకలు పుంగనూరులోకి ప్రవేశించకుండా అడ్డుగా నిలబడ్డారని తెలిపారు. దెబ్బలు తగిలి రక్తం కారుతున్న వేళ, పోలీసుల వద్ద ఆయుధాలు ఉన్నప్పటికీ సంయమనం పాటించారన్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీసులు విధులు నిర్వర్తించి ధైర్య సాహసాలు ప్రదర్శించారని ప్రశంసించారు. ఈ దాడుల్లో పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జ్ చల్లా బాబు కీలక పాత్రధారిగా కేసు నమోదు చేశామన్నారు. విధుల్లో ఉన్న పోలీసులను చంపాలని చూడడం, పోలీసు వాహనాలు ధ్వంసం చేయడం తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని చెప్పారు. ప్రస్తుతం 40 మందిని అరెస్టు చేశామని, మరికొందరిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు.



శుక్రవారం పోలీసులపై దాడులకు తెగబడుతున్న టీడీపీ శ్రేణులు

చివరకు చిల్లర గొడవలే దిక్కా!?

ముందస్తు మేనిఫెస్టో, లోకేశ్ పాదయాత్ర.. ఇలా ఎన్ని ప్రయత్నాలు చేసినా టీడీపీ తేరుకునే అవకాశాలు లేకపోవడంతో చంద్రబాబు చివరకు తనకు అలవాటైన ఘర్షణలనే నమ్ముకున్నారని పుంగనూరు ఘటన స్పష్టం చేస్తోంది. ప్రజాదరణ లేదని తెలిపోవడంతో రోడ్‌షోలతో వీధి గొడవలకు దిగుతున్నారు. ప్రాజెక్టుల సందర్శన ముసుగులో పర్యటిస్తున్న చంద్రబాబు అసలు ఆ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అంతిమ లక్ష్యం రెచ్చగొట్టి ఘర్షణలకు పురిగొల్పడమేనని స్పష్టమవుతోంది. తన పర్యటనలను యుద్ధభేరిగా మార్చుకోవటాన్ని బట్టే వాస్తవాలు బహిర్గతమవుతున్నాయి. ఇందులో భాగంగానే రాయలసీమలో గొడవలు సృష్టించేందుకు ఒక పథకం ప్రకారం చంద్రబాబు పర్యటనల ద్వారా డిజైన్ చేసినట్లు స్పష్టమవుతోంది. తొలుత పులివెందులలో కూడా ఇలానే రెచ్చగొట్టి గొడవ సృష్టించడానికి విఫలయత్నం చేయడం తెలిసిందే. వాస్తవానికి పులివెందులలో టీడీపీకి దిక్కులేదు. అందుకే కిరాయి జనంతో రోడ్‌షో నిర్వహించి హడావుడి చేశారు. అనుకున్న లక్ష్యం నెరవేరక పుంగనూరుపై దృష్టి సారించి, గొడవ సృష్టించడంలో సఫలమయ్యారు.

పోలీసులపై టీడీపీ దాడి అమానుషం

చంద్రబాబు వ్యాఖ్యలతోనే వివాదం

- డీఎస్పీ స్థాయి వ్యక్తిని బట్టలిప్పుమనడం సరికాదు
- ఉద్దేశపూర్వకంగానే రెచ్చగొట్టి 50 మంది పోలీసులను గాయపర్చారు
- తుపాకులు, బుల్లెట్లు, కత్తులు, కర్రలతో సమావేశానికి వచ్చారు
- అల్లర్లకు కారణమైన చంద్రబాబును అరెస్టుచేయాలి
- ఏపీ పోలీసు అధికారుల సంఘ ప్రతినిధుల డిమాండ్



మాట్లాడుతున్న ఏపీ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జె. శ్రీనివాసరావు

విజయవాడ స్పోర్ట్స్ : 'టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రెచ్చగొట్టే వ్యాఖ్యలతోనే శుక్రవారం చిత్తూరు జిల్లా పుంగనూరులో వివాదం చెలరేగింది. ఆ పార్టీ నేతల ముందస్తు వ్యూహంతోనే తుపాకులు, బుల్లెట్లు, కత్తులు, కర్రలు, రాళ్లు తమ వాహనాల్లో నింపుకుని సమావేశానికి వచ్చారు. చంద్రబాబు ఎప్పుడైతే పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారో.. వెంటనే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాళ్లు, కర్రలతో విరుచుకుపడ్డారు. ఈ దాడిలో పోలీసులు 50 మంది గాయపడ్డారు.. 13 మంది ఆసుపత్రిలో ఉన్నారు.. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది'.. అంటూ ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల సంఘ ప్రతినిధులు తెలిపారు. విజయవాడ వ్యాస్ భవన్‌లో శనివారం వారు మీడియాతో మాట్లాడారు. పోలీసులపై దాడికి కారణమైన చంద్రబాబు, అతని అనుచరులను వెంటనే అరెస్టుచేయాలని, రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డిని వారు కోరారు.

అనుమతిలేని మార్గంలోకి..

సంఘ అధ్యక్షుడు జె. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సమావేశం జరిగే ప్రాంతానికి వెళ్లాల్సిన మార్గంలో కాకుండా హైవే పై నుంచి వెళ్లేందుకు చంద్రబాబు ప్రయత్నించాడన్నారు. అనుమతిలేని మార్గం ద్వారా వెళ్లొద్దని పోలీసు అధికారుల సూచనను పట్టించుకోకుండా అటువైపు వాహనాలు తిప్పారని, ఈ క్రమంలోనే డీఎస్పీపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయన్నారు. పోలీసులపై దాడి చేయాలనే ముందస్తు వ్యూహంతోనే ఆయన అక్కడకు వెళ్లారన్నారు. 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, 14 ఏళ్లు సీఎంగా అనుభవం ఇదేనా మీకు నేర్పిందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు అనునిత్యం శ్రమిస్తున్న పోలీసులపై దాడిచేయడం ఎంతవరకు సబబన్నారు. అదే సమయంలో పోలీసు అధికారులు సహనం కోల్పోతే మీ పరిస్థితి ఏమై ఉండేదో ఊహించుకోవాలని చంద్రబాబుకు జె. శ్రీనివాసరావు సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో గెలిచిన నాయకుల ఆదేశాలను పాటించడం పోలీసు శాఖ కర్తవ్యమన్నారు.

టీడీపీ నేతల వాహనాల్లో ఆయుధాలు..

సంఘ కోశాధికారి సోమశేఖరరెడ్డి, సంఘ విజయవాడ ప్రతినిధి నాగిని, సంఘ నేత శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు రక్షణ కల్పిస్తున్న తమపై దాడిచేయడం సబబు కాదన్నారు. రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాల వెనుక పోలీసుల కష్టం ఉందన్న విషయాన్ని చంద్రబాబు తెలుసుకోవాలన్నారు. ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాయాల్సిన దుస్థితి తమ శాఖకు లేదని, ఈ అల్లర్లలో రెండు పోలీసు వాహనాలను తగులబెట్టారని, ప్రజల ఆస్తిని నాశనం చేసి ఏం సాధించారని వారు ప్రశ్నించారు. చంద్రబాబు తన హుందాతనాన్ని, మర్యాదను కోల్పోయారన్నారు.

పుంగనూరు ఘర్షణకు బాధ్యుడు చంద్రబాబే

- మంత్రి పెద్దిరెడ్డి ధ్వజం
- అపనమ్మకంతోనే దుష్ట సంప్రదాయానికి తెరతీశాడు
- మొదటి నుంచీ చీప్ ట్రిక్స్ అలవాటే
- ఆయన్ను రాజకీయాల నుంచి బహిష్కరించాలి



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అనంతపురం అర్బన్: పుంగనూరులో చోటు చేసుకున్న ఘర్షణకు చంద్రబాబు నాయుడే బాధ్యుడని రాష్ట్ర విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. తన మీద తనకు నమ్మకం కోల్పోవడం వల్లే బాబు దుష్ట సంప్రదాయానికి తెరతీశాడన్నారు. ఆయన ఎప్పుడూ చెప్పేది ఒకటి.. చేసేది మరొకటని ధ్వజమెత్తారు. ఆయనకు చీప్ ట్రిక్స్ మొదటి నుంచీ అలవాటేనన్నారు. శనివారం మంత్రి పెద్దిరెడ్డి అనంతపురంలో విలేకరులతో మాట్లాడారు. పుంగనూరు వెళ్లడం లేదని ముందు రోజు (గురువారం) రాత్రి 10.30 గంటల సమయంలో స్వయంగా చంద్రబాబు ప్రకటించారన్నారు. బైపాస్ మీదుగా పలమనేరు, ఇతర నియోజకవర్గాలకు వెళతానని చెప్పడమే కాకుండా రోడ్ మ్యాప్‌ను పోలీసులకు ఇచ్చారన్నారు. అయితే ఇందుకు భిన్నంగా వ్యవహరించారని తెలిపారు. ఒక పథకం ప్రకారం ఘర్షణకు తన కార్యకర్తలను ప్రేరేపించాడని విమర్శించారు. కొట్టండంటూ దుర్భాషలాడుతూ.. బందోబస్తుగా వచ్చిన పోలీసులపైకి కార్యకర్తలను ఉసి గొల్పాడన్నారు. ఆయన కాన్వాయ్‌లో వచ్చిన రౌడీమూక కట్టెలు, రాళ్లతో పోలీసులపై విచక్షణ రహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. అయినప్పటికీ పోలీసులు ఎంతో సంయమనంతో వ్యవహరించారని తెలిపారు. రాజకీయంగా తనకు నిలువ నీడ లేకుండా పోతోందనే అపనమ్మకంతోనే చంద్రబాబు ఇలాంటి దుష్ట సంప్రదాయానికి తెరతీశాడని విమర్శించారు. రాజకీయాలకు అనర్హుడైన ఇలాంటి వ్యక్తిని ప్రజలు పూర్తిగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

ఇక సహకార జనరిక్ మెడికల్ షాపులు

రాష్ట్ర వ్యాప్తంగా 132 సొసైటీ, 13 డీసీఎంఎస్‌లలో ఏర్పాటు

తొలి దశలో జిల్లాకు ఐదు చొప్పున ఎంపిక





సాక్షి, అమరావతి: సొసైటీల ఆధ్వర్యంలో సహకార జన ఔషధి కేంద్రాలు రాబోతున్నాయి. ప్రజలకు అత్యంత తక్కువ ధరకు మందులను అందుబాటులో ఉంచడంతోపాటు ఆదాయ వనరులు పెంపొందించుకోవడమే లక్ష్యంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్‌ల)కు అనుబంధంగా వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే వివిధ రకాల వ్యాపారాలతో పీఏసీఎస్‌లు లాభాల బాట పట్టాయి. ఇదే కోవలో నష్టాల్లో ఉన్న సంఘాలు తమ ఆర్థిక స్థితిని పెంచుకునే దిశగా అడుగులేస్తున్నాయి. బహుళ సేవా కేంద్రాలుగా పీఏసీఎస్‌లను తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. జనరిక్ మందుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో గ్రామ స్థాయిలో జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

ప్రభుత్వాల ఆర్థిక చేయూత

తొలి దశలో జిల్లాకు ఐదు పీఏసీఎస్‌లను ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 132 పీఏసీఎస్‌లతో పాటు 13 డీసీఎంఎస్‌లలో కూడా వీటిని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాల పేరిట వీటిని ఏర్పాటు చేస్తున్నారు. వీటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక చేయూత ఇవ్వనున్నాయి. ఒక్కో జన ఔషధి కేంద్రం ఏర్పాటుకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల చొప్పున వెచ్చించనున్నారు. వీటిద్వారా నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పించడంతో పాటు గ్రామీణుల్లో ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందిస్తారు.

సొసైటీల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు

స్థలాలు అందుబాటులో ఉన్న 106 పీఏసీఎస్‌లలో ఒక్కొక్క చోట రూ.25 లక్షల అంచనా వ్యయంతో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నారు. స్థలాలు చూపిస్తే చాలు ఫీజుబిలిటీ రిపోర్టు ఆధారంగా పైసా ఖర్చు లేకుండా డీలర్‌షిప్‌లు మంజూరుకు ఆయిల్ కంపెనీలు ముందుకొచ్చాయి. బంక్ నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్నాయి. 27 పీఏసీఎస్‌లలో పెట్రోల్ బంక్‌ల ఏర్పాటుకు సంబంధిత శాఖలు ఇప్పటికే ఎన్‌వోసీలు ఇచ్చాయి. ఆరు చోట్ల పెట్రోల్ బంక్‌లు ప్రారంభించారు. మిగిలిన 83 పీఏసీఎస్‌ల ఆధ్వర్యం బంక్‌ల ఏర్పాటుకు అవసరమైన ఎన్‌వోసీలను సాధ్యమైనంత త్వరగా సాధించే దిశగా సహకార శాఖ చర్యలు చేపట్టింది. అదే బాటలో ఎంపిక చేసిన పీఏసీఎస్‌లలో జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సొసైటీల బలోపేతమే లక్ష్యం



నష్టాల్లో ఉన్న సొసైటీలను లాభాల బాట పట్టించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. పెట్రోల్ బంక్‌లు ఏర్పాటుకు అవసరమైన ఎన్‌వోసీల జారీలో జాప్యాన్ని నివారించేందుకు సంబంధిత జిల్లాల జాయింట్ కలెక్టర్ల సమన్వయంతో ముందుకెళ్తున్నాం. పెట్రోల్ బంకులు, జన ఔషధి కేంద్రాలతో పాటు స్థానిక డిమాండ్ ఉన్న వ్యాపారాలు చేసుకునే వెసులుబాటును సొసైటీలకు కల్పిస్తున్నాం.

– కాకాణి గోవర్ధన్‌రెడ్డి,
వ్యవసాయ, సహకార శాఖల మంత్రి

టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి

సాక్షి, అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి (టీటీడీ బోర్డు) చైర్మన్‌గా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. ప్రస్తుతం టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి, ధర్మకర్తల మండలి పదవీకాలం ఈ నెల 8వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో టీటీడీ చైర్మన్‌గా భూమనను సీఎం వైఎస్ జగన్ నియమించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను దేవదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్ శనివారం జారీ చేశారు. ధర్మకర్తల మండలి సభ్యులను త్వరలో నియమిస్తామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సీఎం జగన్‌కు భూమన కృతజ్ఞతలు

తనను టీటీడీ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు సీఎం వైఎస్ జగన్‌కు భూమన కరుణాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితుడైన భూమన కరుణాకర్‌రెడ్డి 1958, ఏప్రిల్ 5న వైఎస్సార్ జిల్లా నందలూరు మండలం ఈదరపల్లెలో జన్మించారు. ఆయన తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ నుంచి ఎంఏ పట్టా పొందారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో 2004–06 మధ్య తుడా(తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్‌గా భూమన పనిచేశారు. ఆ తర్వాత 2006–08 మధ్య టీటీడీ బోర్డు చైర్మన్‌గా అత్యంత సమర్థవంతంగా పనిచేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హఠాన్మరణం తర్వాత వైఎస్ జగన్ వెంట భూమన నడిచారు. తిరుపతి శాసనసభ స్థానానికి 2012లో జరిగిన ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఘనవిజయం సాధించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి శాసనసభ స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసి రెండోసారి విజయం సాధించారు. సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా భూమన వ్యవహరిస్తున్నారు.

విద్యుత్ ఉద్యోగులకు 7 శాతం ఫిట్‌మెంట్!

- మాస్టర్ స్కేల్ పరిధి రూ.2.27 లక్షల నుంచి రూ.2.40 లక్షలకు పెంపు
- అంగీకరించకుండా ఆందోళన కొనసాగించాలని ఉద్యోగుల నిర్ణయం

సాక్షి, అమరావతి: విద్యుత్ ఉద్యోగులు, జేఏసీ నేతలతో ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, మూడు డిస్కంల యాజమాన్యాల చర్చలు శనివారం కూడా కొనసాగాయి. రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) వెల్లడించిన వివరాల ప్రకారం.. ఉద్యోగులకు 7 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు, మాస్టర్ స్కేల్ పరిధిని రూ.2.27 లక్షల నుంచి రూ.2.40 లక్షలకు పెంచేందుకు యాజమాన్యాలు ముందుకు వచ్చాయి. ఇదివరకు పర్సనల్ పే అనేది మాస్టర్ స్కేల్‌పై ఉంటుందన్న యాజమాన్యాలు ఇప్పుడు కేడర్ స్కేల్ కూడా వర్తిస్తుందని తేల్చిచెప్పాయి. రెండు పెండింగ్ డీఏలు వాయిదాల్లో చెల్లిస్తామని పేర్కొన్నాయి. అయితే ఈ ప్రతిపాదనలపై సాయంత్రం 5 గంటలలోపు అంగీకారాన్ని తెలియజేస్తూ అగ్రిమెంట్ చేయాలని గడువు విధించాయి. పర్సనల్ పే(పీపీ)కి ఒప్పుకుంటామని, మాస్టర్ స్కేల్ పరిధిని మాత్రం రూ.3 లక్షల వరకు పెంచి.. కేడర్ స్కేల్‌కు పీపీని తొలగించాలని ఉద్యోగ సంఘాలు కోరుతూ యాజమాన్యం ప్రతిపాదనలను తిరస్కరించాయి. షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 10వ తేదీన సమ్మెను యథాతథంగా నిర్వహిస్తామని, అంతకు ముందే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవాడ విద్యుత్ సౌధ వద్ద ఈ నెల 8న జరుపుతామని స్పష్టం చేశాయి.

మెడికల్ పీజీ, డిప్లొమా, బీడీఎస్ ఫలితాలు విడుదల



లబ్బీపేట(విజయవాడతూర్పు): డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య వర్సిటీ ఈ ఏడాది జూన్‌లో నిర్వహించిన మెడికల్ పీజీ, డిప్లొమా, ఈ ఏడాది జూలైలో నిర్వహించిన బీడీఎస్ మొదటి ఏడాది పరీక్షల ఫలితాలను శనివారం విడుదల చేశారు. ఈ ఫలితాలపై రీటోటలింగ్ కోరే మెడికల్ పీజీ, డిప్లొమా విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు రూ.2 వేలు చెల్లించి ఈ నెల 18లోపు, బీడీఎస్ విద్యార్థులు ఈ నెల 11 లోపు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్‌లో నిర్వహించనున్న సెకండ్ ఎంబీబీఎస్ (ఓఆర్), ఫైనల్ ఎంబీబీఎస్ పార్ట్–1 (ఓఆర్) సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు చెప్పారు. వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్ పరీక్షల షెడ్యూల్‌ను నోటీస్ బోర్డుల్లో ప్రదర్శించాలని ఆదేశించారు.

• తెలంగాణ

బాబ్రీ లాంటి ఘటనలు పునరావృతం కావొద్దు: అసద్



సాక్షి, హైదరాబాద్: జ్ఞాన్‌వాపి మసీదుపై ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్‌ఐ) సర్వే నివేదిక వచ్చిన తర్వాత 'డిసెంబర్ 23 లేదా డిసెంబర్ 6'లాంటి ఘటనలు పునరావృతం కాకూడదని ఆశిస్తున్నానని ఆల్ ఇండియా మజ్లిస్–ఏ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఏఎస్‌ఐ నివేదిక వచ్చిన తర్వాత బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల కల్పితకథతో రెండో బాబ్రీగా అది పునరావృత్తమయ్యే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్ దారుస్సలాంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 1949 డిసెంబర్ 23న బాబ్రీ మసీదులో ప్రార్థనలు ఆగిపోయాయని, 1992లో మసీదును కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. జ్ఞాన్‌వాపిపై ఏఎస్‌ఐ నివేదిక వచ్చిన తర్వాత మసీదులో ప్రార్థన ఆగిపోతుందా? మసీదు స్వభావం ఉంటుందా? లేదా మారుతుందా? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరియాణాలోని బీజేపీ ప్రభుత్వ తీరుపై ఒవైసీ మండిపడ్డారు. ముస్లిం ఇళ్లపై బుల్‌డోజర్లను నడుపుతున్నారన్నారు.

బుర్రిపాలెంలో సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ

హాజరైన రాజకీయ, సినీ ప్రముఖులు, కృష్ణ కుటుంబ సభ్యులు



కృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి నాగార్జున, ఎమ్మెల్యే శివకుమార్



కృష్ణ విగ్రహావిష్కరణలో కుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శిని, సోదరుడు ఆదిశేషగిరిరావు, దర్శకుడు కృష్ణారెడ్డి

తెనాలిరూరల్: ప్రముఖ సినీహీరో 'సూపర్‌స్టార్' ఘట్టమనేని కృష్ణ కాంస్య విగ్రహాన్ని ఆయన స్వగ్రామం గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెంలో శనివారం ఆవిష్కరించారు. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ కుటుంబ సభ్యులు, సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి మేరుగు నాగార్జున, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, కుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శిని, అల్లుడు సుధీర్‌బాబు, ప్రముఖ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి తదితరులు పాల్గొని సూపర్‌స్టార్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో దర్శకుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ డేరింగ్ అండ్ డాషింగ్ హీరో కృష్ణ అని కొనియాడారు. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ కృష్ణ తమ స్వగ్రామం బుర్రిపాలెంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, వాటిని తాము కొనసాగిస్తామని చెప్పారు. కృష్ణ కుమార్తెలు పద్మావతి, మంజుల మాట్లాడుతూ 'బుర్రిపాలెం బుల్లోడు'గా కోట్లాది మంది ప్రేమను తమ తండ్రి పొందారని, అభిమానులతో కలసి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

22(ఎ) జాబితా నుంచి.. ఆ భూముల్ని తొలగించవచ్చు

▶ మొదటి పేజీ తరువాయి

తమ జిల్లాలో ఉన్న పరిస్థితిని వివరిస్తూ దీనిపై స్పష్టత ఇవ్వాలని సీసీఎల్‌ఏని కోరారు. కర్నూలు జిల్లాలో 5,382.78 ఎకరాల ప్రభుత్వ భూమిని 1954 జూన్ 18 నాటికి 2,755 మంది నిరుపేదలకు వ్యవసాయం చేసుకోవడానికి ఇచ్చారని, ఈ భూములను నిషేధిత ఆస్తుల జాబితా 22 (ఎ) 1 నుంచి తొలగించడంపై పలు ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. ఆ భూముల్ని 22 (ఎ) జాబితా నుంచి తొలగించవచ్చా? లేదా? అనే దానిపై తగు సూచనలు ఇవ్వాలని కోరారు. దీనిపై సీసీఎల్‌ఏ స్పష్టతనిస్తూ 22 (ఎ) కేసులను త్వరితగతిన పరిష్కరించడం కోసం 2022 సెప్టెంబర్ ఒకటో తేదీన జిల్లా కలెక్టర్లకు అన్ని అంశాలపైనా తగిన వివరణలు, సూచనలతో ఒక సర్క్యులర్ ఇచ్చినట్లు తెలిపారు. మరోసారి దీనిపై స్పష్టతనిస్తూ.. 1954 జూన్ 18కి ముందు పేదలకు (డిప్రెస్‌డ్ క్లాసెస్) షరతులతోగానీ, షరతులు లేకుండా గానీ ఇచ్చిన భూములను 22 (ఎ) జాబితా నుంచి తొలగించవచ్చని స్పష్టంచేశారు. ఆ భూములకు సంబంధించిన పట్టాలు అందుబాటులో ఉన్నా, లేకపోయినా రెవెన్యూ రికార్డుల ఆధారంగా సుమోటోగా నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు. అసైన్డ్ భూముల వ్యవహారంపై తరచూ ప్రశ్నలు వస్తుండడంతో ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ ఈ సర్క్యులర్ ఇచ్చింది. స్వాతంత్ర్యానికి ముందు పేదలకిచ్చిన భూములను 22(ఎ) జాబితా నుంచి తీసివేయాలని గతంలోనే ప్రభుత్వం స్పష్టంచేసినా జిల్లా కలెక్టర్లు, జేసీలు రకరకాల కారణాలు, వివాదాల భయంతో వాటి జోలికి వెళ్లడంలేదు. నిబంధనల ప్రకారం చేయాల్సిన వాటిని కూడా చేయకుండా నాన్చుతున్నారు. అందులో భాగంగానే తమ వద్దకు వచ్చే ఇలాంటి పిటిషన్లపై తాము నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నా సీసీఎల్‌ఏకి పంపుతున్నారు. ఈ నేపథ్యంలో.. రెవెన్యూ వ్యవస్థకి సంబంధించి అనేక అంశాలపై జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఉన్నాయని సీసీఎల్‌ఏ తరచూ స్పష్టంచేస్తూనే ఉన్నారు. ఇలాంటి అంశాలపై తామిచ్చిన మార్గదర్శకాల ప్రకారం కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలని చెబుతున్నారు. అందులో భాగంగానే 1954 ముందు పేదలకిచ్చిన భూములను 22 (ఎ) నుంచి నిరభ్యంతరంగా తొలగించవచ్చని తాజా సర్క్యులర్ ఇచ్చారు.

ఎవని గర్వము వానిని తగ్గించును.
వినయ మనస్కుడు ఘనతనొందును.
– క్రైస్తవ ధర్మం

నెత్తుటి పారుదల యాగమా ఇది?

అసూయాద్వేషాలు ఆపాదమస్తకాన్ని దహిస్తుంటే ఆ మనిషి ప్రవర్తన ఎలా ఉంటుంది? నిరాశా నిస్పృహలు నిలువెల్లా పోటెత్తుతుంటే అతడి మానసిక స్థితి ఎలా ఉంటుంది? ఈ వారం రాయలసీమ పర్యటనలో చంద్రబాబు ప్రవర్తనలా ఉంటుంది. ఇంచుమించు ఉన్మాదస్థితిని తలపిస్తుంది. బాధాకరం. రాజకీయాల్లో ఆయనది నెగెటివ్ పాత్రే కావచ్చు. వెన్నుపోటుకు మారుపేరే కావచ్చు. విధానపరంగా పేదల వ్యతిరేకే కావచ్చు. పెత్తందార్ల ప్రతినిధే కావచ్చు. అవకాశవాద రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ కావచ్చు. కానీ పద్నాలుగేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. మరో పద్నాలుగేళ్లు ప్రతిపక్ష నాయకుని హోదా అనుభవించారు. నగరవాసమూ, అరణ్యవాసమూ తర్వాత మిగిలింది అజ్ఞాతవాసమే కదా! అందుకు సిద్ధపడాల్సిన సమయంలో ఈ దుఃస్థితి! తెలుగు వారందరూ విచారించ దగిన పరిణామం.

సాగునీటి ప్రాజెక్టులపై 'యుద్ధభేరి' అనే పేరుతో కర్నూలు జిల్లా బనకచర్ల దగ్గర ఆయన యాత్రను ప్రారంభించారు. పేరు ఏదైనా సరే తన ఉద్దేశం వేరే ఉన్నట్లు తొలిరోజు నుంచే సంకేతాలు పంపిస్తున్నారు. పాల్గొన్న ప్రతి సభలో ముఖ్యమంత్రిపై దూషణలకు తెగబడ్డారు. స్థానిక ఎమ్మెల్యేలపై, మంత్రులపై ఇష్టారీతిన ఆరోపణలు చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిని ఆంబోతుగా సంబోధించారు. చివరకు ముప్ఫయ్యేళ్ల వయసు కూడా లేని యువకుడు సిద్ధార్థరెడ్డిని కూడా వదల్లేదు. నాలుకను నాలుగించులు సాగదీసి మరీ బెదిరించారు. ఉన్నట్టుండి హఠాత్తుగా ఒక సభలో ఆటంబాంబు లాంటి స్టేట్‌మెంట్‌ను జనం మీదకు వదిలారు. ఆ బాంబును తయారుచేసిన ఒపెన్‌హైమర్ సినిమా ఇప్పుడు నడుస్తున్నందువల్ల స్ఫూర్తి పొందాడేమో తెలియదు. 'ఏయ్! నేను సింహంలాంటోణ్ణి' అనగానే సభికులు అవాక్కయ్యారు. వారి పంచేంద్రియాలు ఎవరో మంత్రించినట్టుగా స్తంభించిపోయాయి. నవనాడుల్లో రక్తప్రసరణ ఆగిపోయినట్టయింది.

ఆంధ్రప్రదేశ్‌లో దసరాకు పులివేషాలు సహజమే – ఆ వేషాలు వేసే వాళ్లు లేక ఇప్పుడవీ తగ్గిపోయాయట! కానీ, బాగా పాపులారిటీ ఉన్న వ్యక్తులు తమకు నప్పని, కుదరని వేషాలు వేస్తే జనం అంగీకరించరని అనేకమార్లు రుజువైంది. అందుకే ఎన్టీ రామారావు దేవదాసు వేషాన్నీ, నాగేశ్వరరావు దుర్యోధన వేషాన్నీ వేయడానికి సాహసించలేదు. కిల్‌బిల్ పాండే వేషంలో బ్రహ్మానందం ఎంత సీరియస్‌గా మొహం పెట్టినా అది కామెడీ ట్రాక్‌గానే మిగిలిపోయింది. ఈ కారణం వల్లనే చంద్రబాబు బాంబింగ్‌కు జనం స్పందించలేదు. చప్పట్లు కొట్టలేదు. నప్పని వేషాలు వేస్తేనే అంగీకరించని జనం స్వభావ విరుద్ధమైన పోలికలు తీసుకొస్తే, పొగడ్తలు కురిపిస్తే షాకవ్వడం సహజం. పోనీ, ఎవరో ఒక అభిమానో, లేదా కార్యకర్తో వచ్చి 'అన్న టైగర్', 'అన్న లయన్' అంటే అది వేరు. కానీ స్వయంగా 'నేను లయన్'ను అని ప్రకటించుకోవడం కొంత ఎబ్బెట్టుగా అనిపించింది. కొంతమంది తాము కూర్చునే కుర్చీ వెనుక పెద్దపులి బొమ్మల్ని పటం కట్టించి పెట్టుకుంటారట! ఇలాంటి వారు స్వభావసిద్ధంగా పిరికివాళ్లనీ, దాన్ని కప్పి పుచ్చుకోవడం కోసం ఇటువంటి బొమ్మల్ని పెట్టుకుంటారనీ సైకాలజిస్టులు చెబుతారు. ఇక స్వయంప్రకటిత నర'సింహా'లకూ, నర'శార్దూల'లకూ కూడా ఈ సూత్రం వర్తిస్తుందేమో తెలుసుకోవాలి.

మొదటి సింహ ప్రయోగం రసాభాస కావడంతో రెండోరోజు కొంత కసరత్తు చేసి కార్యకర్తలను ముందుగానే సిద్ధం చేశారు. ఈ సభలో వారు చప్పట్లు కొట్టారు. 'నేను సింహాన్ని, కొదమ సింహాన్ని' అని రెండు మూడు సార్లు ఆయన ప్రకటించుకున్నారు. కొదమసింహం అంటే యువసింహం అని అర్థం. ఆయనే యువసింహం అయితే వాళ్లబ్బాయి బాలసింహం అవుతాడా, శిశుసింహం అవుతాడా అనే తర్కం అనవసరం. ఈ సింహోపాఖ్యానాన్ని వ్యూహం ప్రకారమే ఆయన ప్రారంభించారు. వచ్చే ఎన్నికల్లో మరో ఓటమి తప్పదనే అంచనాలు ఆయనకు తెలియనివి కావు. గత ఎన్నికల్లో టీడీపీ కంటే పదిశాతం ఎక్కువ ఓట్లు వైసీపీకి లభించాయి. ఇప్పుడా తేడా మరింత పెరిగి దాదాపు పద్దెనిమిది శాతానికి చేరుకున్నట్టు వివిధ సర్వేల అంచనాలు తేల్చుతున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన కొన్ని జాతీయ సంస్థలతో ప్రతిపక్షాలు చేయించిన సర్వేలో వైసీపీకి 52 శాతం, తెలుగుదేశం పార్టీకి 34 శాతం ఓటర్ల మద్దతున్నట్టు వెల్లడైందట! గడచిన ఏడాది కాలంగా జరిగిన సర్వేల్లో ఈ బలాబలాల పొందికలో ఒకటి రెండు శాతానికి మించిన ఊగిసలాట కనిపించడం లేదు.

ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ఒక్క దానితో పొత్తు కుదిరినా ప్రయోజనం లేదు. బీజేపీతో సహా మిగిలిన పార్టీలన్నీ తనకు మద్దతుగా నిలబడాలి. అందరూ ఏకమవడం ఎలా కుదురుతుంది? బీజేపి మద్దతు ఉన్న కూటమి వైపే కాంగ్రెస్ వారూ, కమ్యూనిస్టులూ ఎలా నిలబడతారు? ప్రజాస్వామ్య పరిరక్షణ అనే పేరుతో ఏకం చేయవచ్చుననే అంధ విశ్వాసమేదో చంద్రబాబులో ఉన్నదని అంటారు. అప్పుడెప్పుడో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ కూల్చివేసినప్పుడు ఈ ఐక్యత సాధ్యమైందట! తిరిగి అధికారంలోకి రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతగా ఎన్టీరామారావు ఒక పక్క బీజేపీనీ, మరోపక్క కమ్యూనిస్టులనూ కలుపుకొని తదుపరి ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ ఐక్యతకు ప్రజాస్వామ్య పరిరక్షణ అనే పేరు పెట్టినప్పటికీ, కనిపించని 'కామన్ థ్రెడ్' ఏదో వీరిని కలిపేసిందని అప్పట్లోనే కొందరు రాజకీయ పరిశీలకులు అంచనా వేశారు. ఆ 'కామన్ థ్రెడ్' ఇప్పుడు కూడా అక్కరకొస్తుందని చంద్రబాబు ఆశ. కొందరు కమ్యూనిస్టులు, కొందరు కాంగ్రెస్ నాయకులతో కూడా ఈ మేరకు ఆయన చర్చలు జరిపినట్టు సమాచారం.

మరి ప్రజాస్వామ్య పరిరక్షణ వేదికను ఏర్పాటు చేయడానికి ఒక భూమిక కావాలి కదా! ఆ భూమిక కోసం ఇంతకు ముందే, ఒకటి రెండు ప్రయత్నాలు జరిగాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనీ, రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్నారనీ ఎల్లో మీడియా సహకారంతో తెలుగుదేశం పార్టీ పెద్ద క్యాంపెయిన్‌నే నిర్వహించింది. కానీ, ఆ క్యాంపెయిన్ ప్రజలను నమ్మించలేకపోయింది. ఇటీవల గోదావరి జిల్లాల్లో బాబు భాగస్వామి పవన్ కల్యాణ్ రాష్ట్రం నుంచి వేల సంఖ్యలో ఆడపిల్లలను అక్రమంగా తరలిస్తున్నారంటూ చేసిన గాలి ఆరోపణను కూడా ఈ కోణంలోంచి చూడాలి. దానికి కొనసాగింపు చంద్రబాబు రాయసీమ పర్యటన. కర్నూలు జిల్లాలో సింహం మాస్క్‌తో మొదలై చిత్తూరు జిల్లాలో రక్తం చిందే వరకు సాగింది. అంగళ్లలో, పుంగనూరులో జరిగిన అల్లర్లలో చంద్రబాబు పాత్ర వీడియో పుటేజీల సాక్షిగా రుజువైంది.

రెండు రోజుల కింద పులివెందులలోనే ఇటువంటి ప్రయత్నం చేశారు. కానీ పోలీసులుగానీ, వైసీపీ శ్రేణులు గానీ కవ్వింపులకు రెచ్చిపోకుండా నిగ్రహం పాటించడంతో ప్రమాదం తప్పింది. అక్కడి నుంచి గుణపాఠం తీసుకున్న చంద్రబాబు గురి తప్పకుండా పుంగనూరులో అల్లర్లు జరిగేలా ప్లాన్ చేశారు. పర్యటన జరిగినన్ని రోజులూ మూడు నాలుగు జిల్లాల నుంచి సమీకరించిన రౌడీ దండును ఆయన వెంటేసుకుని తిరిగారు. ఈ రౌడీదండు తమ వెంట రాళ్లు, గాజుముక్కలతో పాటు కత్తులు, తుపాకులను కూడా ఉంచుకున్నారు. ఇవన్నీ సందేహాతీతంగా నిరూపణ కాబోతున్నాయి. నిందితుల మీద చర్యలు తీసుకుంటే ప్రత్యర్థులను వేధిస్తున్నారని గగ్గోలు పెట్టాలి. చర్యలు తీసుకోకపోతే మరింత చెలరేగిపోవాలి. ఎవరి వ్యూహాలు ఎలా ఉన్నా, ఎవరి భాష్యాలు ఎలా చెప్పినా చట్టం తన పని తాను చేసుకుపోతుంది.



చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన ఒక తంతుగానే సాగింది. చిత్తం ప్రాజెక్టుల మీద, భక్తి పచ్చినెత్తురు మీద అన్నట్టుగా ముగిసింది. ఆయనకు చిత్తశుద్ధి ఉండి ఉంటే రాయలసీమ సాగునీటికి సంబంధించి వైసీపీ వాళ్లు వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు. రాయలసీమ ప్రజల్లో, మేధావుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నం చేసేవారు. కానీ ఆయన లక్ష్యం అది కాదు. రాయలసీమ ఇరిగేషన్ ప్రధాన ఆధారం కృష్ణా ప్రవాహం. 1983–84లో తెలుగు గంగ ప్రాజెక్టు కోసం శ్రీశైలం జలాలను తరలించడానికి వీలుగా పోతిరెడ్డిపాడు వద్ద అప్పటి ఎన్టీరామారావు ప్రభుత్వం హెడ్ రెగ్యులేటర్‌ను ఏర్పాటుచేసింది. దాని సామర్థ్యం 11 వేల క్యూసెక్కులు. ఈ రెగ్యులేటర్ ద్వారా తరలించిన నీటి పరిమాణం ఎంత అని ఇరవయ్యేళ్ల తర్వాత పరిశీలించినప్పుడు, రిజర్వాయర్లో ఆవిరైన నీటిలో సగానికంటే తక్కువని వెల్లడైంది. ఆ ఇరవై ఏళ్ల కాలంలో శ్రీశైలం డ్యామ్‌లోకి 19,642 టీఎమ్‌సీల నీరు చేరింది. అందులో 349 టీఎమ్‌సీల నీరు ఆవిరైంది. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా సీమకు చేరిన నీరు 160 టీఎమ్‌సీలు మాత్రమే. అంటే ఆవిరైన నీటిలో 0.45 శాతం. రామారావు తర్వాత తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి రెగ్యులేటర్ సామర్థ్యాన్ని ఎందుకు పెంచలేదని రాయలసీమ రైతులు, మేధావులు చంద్రబాబును ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దాని సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు రాజశేఖరరెడ్డి పెంచినప్పుడు తెలుగుదేశం శ్రేణుల చేత కర్నూలు రహదారిపై, ప్రకాశం బ్యారేజీపై ఎందుకు వ్యతిరేక ధర్నాలు చేయించావు చంద్రబాబూ అని వారు గత పద్దెనిమిదేళ్లుగా ప్రశ్నిస్తూనే ఉన్నారు.

పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీటి తరలింపు కార్యక్రమం రిజర్వాయర్లో 881 అడుగుల స్థాయి ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతున్నది. ఈ స్థాయి నీటిమట్టం ఏడాదిలో సగటున 35 రోజులు మాత్రమే ఉంటుంది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 800 నుంచి 826 అడుగుల మట్టం నుంచే నీటిని తీసుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం పాలమూరు–రంగారెడ్డి, డిండి, ఎడమగట్టు కాల్వలను డిజైన్ చేసింది. 796 అడుగుల నుంచి విద్యుత్ కేంద్రం ద్వారా 44 వేల క్యూసెక్కులను తరలించే సామర్థ్యం తెలంగాణకు ఉన్నది. రోజుకు 6.5 టీఎమ్‌సీలను తక్కువ నీటి మట్టం నుంచే తరలించే ప్రయత్నం చేస్తున్నప్పుడు అధికారంలో ఉండి ఏం చేశావన్నది రాయలసీమ ప్రజలు చంద్రబాబుకు వేస్తున్న ప్రశ్న. 'ఓటుకు నోటు కేసు నుంచి బయటపడేందుకు సీమ ప్రయోజనాలు తాకట్టు పెట్టలేదా' అని వారు ఆగ్రహిస్తున్నారు. ఇందుకు విరుగుడుగా 800 అడుగుల మట్టం నుంచే ఎత్తిపోసే రాయలసీమ ఎత్తిపోతలను డిజైన్ చేసి జగన్‌మోహన్‌రెడ్డి ఎలా సీమ ప్రాజెక్టుల ద్రోహి అయ్యాడో వివరించమని వారు నిలదీస్తున్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై 'యుద్ధభేరి' అనే పేరుతో కర్నూలు జిల్లా బనకచర్ల దగ్గర చంద్రబాబు యాత్రను ప్రారంభించారు. పేరు ఏదైనా సరే తన ఉద్దేశం వేరే ఉన్నట్లు తొలిరోజు నుంచే సంకేతాలు పంపిస్తున్నారు. పాల్గొన్న ప్రతి సభలో ముఖ్యమంత్రిపై దూషణలకు తెగబడ్డారు. స్థానిక ఎమ్మెల్యేలపై, మంత్రులపై ఇష్టారీతిన ఆరోపణలు చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిని ఆంబోతుగా సంబోధించారు. చివరకు ముప్ఫయ్యేళ్ల వయసు కూడా లేని యువకుడు సిద్ధార్థరెడ్డిని కూడా వదల్లేదు. నాలుకను నాలుగించులు సాగదీసి మరీ బెదిరించారు. ఉన్నట్టుండి హఠాత్తుగా ఒక సభలో ఆటంబాంబు లాంటి స్టేట్‌మెంట్ ను జనం మీదకు వదిలారు. ఆ బాంబును తయారు చేసిన ఒపెన్‌హైమర్ సినిమా ఇప్పుడు నడుస్తున్నందువల్ల స్ఫూర్తి పొందాడేమో తెలియదు. 'ఏయ్! నేను సింహంలాంటోణ్ణి' అనగానే సభికులు అవాక్కయ్యారు. వారి పంచేంద్రియాలు ఎవరో మంత్రించినట్టుగా స్తంభించిపోయాయి. నవనాడుల్లో రక్తప్రసరణ ఆగిపోయినట్టయింది.
ఆంధ్రప్రదేశ్‌లో దసరాకు పులివేషాలు సహజమే – ఆ వేషాలు వేసే వాళ్లు లేక ఇప్పుడవీ తగ్గిపోయాయట! కానీ, బాగా పాపులారిటీ ఉన్న వ్యక్తులు తమకు నప్పని, కుదరని వేషాలు వేస్తే జనం అంగీకరించరని అనేకమార్లు రుజువైంది. అందుకే ఎన్టీ రామారావు దేవదాసు వేషాన్నీ, నాగేశ్వరరావు దుర్యోధన వేషాన్నీ వేయడానికి సాహసించలేదు. కిల్‌బిల్ పాండే వేషంలో బ్రహ్మానందం ఎంత సీరియస్‌గా మొహం పెట్టినా అది కామెడీ ట్రాక్‌గానే మిగిలిపోయింది. ఈ కారణం వల్లనే చంద్రబాబు బాంబింగ్‌కు జనం స్పందించలేదు.

బనకచర్ల క్రాస్ టు వెలిగోడు లింక్ కెనాల్ సామర్థ్యం 15 వేల క్యూసెక్కులు. లైనింగ్ పనులు పూర్తి కాకపోవడంలో అందులో సగం కూడా వెళ్లలేని పరిస్థితి. బ్రహ్మంసాగర్ నిల్వ సామర్థ్యం 17.85 టీఎమ్‌సీలు. మట్టికట్ట లీకేజీల వల్ల నాలుగు టీఎమ్‌సీలు కూడా నిలబెట్టలేని స్థితి. అధికారంలో ఐదేళ్లు ఉండి పట్టించుకోని మీరా? అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఆ పనులు పూర్తి చేసిన జగన్‌మోహన్ రెడ్డా? ఎవరు ద్రోహి? అని రాయలసీయ ప్రజలు సూటి ప్రశ్నలు సంధిస్తున్నారు. గురు, శుక్రవారాల్లో చంద్రబాబు ఏ ప్రాంతంలోనైతే నెత్తురు పారించాలని ప్రయత్నం చేశాడో, ఆ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని హంద్రీ–నీవా, గాలేరు–నగరిని సంధానిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రిజర్వాయర్లను నిర్మిస్తున్నారు. వాటికి వ్యతిరేకంగా టీడీపీ నేతల చేత చంద్రబాబు ఎన్జీటీలో కేసులు వేయించారు. కడుపు మండిన ఆ ప్రాంత రైతులు రోడ్ల పక్కన నిలబడి చంద్రబాబుకు నిరసన తెలిపారు. రాయలసీమకు నీరందించే ఒక్కో ప్రాజెక్టు కింద ఒక్కో డజన్ ప్రశ్నలు చంద్రబాబు కోసం సిద్ధంగా ఉన్నాయి. వాటికి ఆయన దగ్గర సమాధానాల్లేవు, సమాధానం చెప్పే ఉద్దేశం కూడా లేదు. సీమలో సాగునీరు పారితే ఆయనకు అధికారం రాదు. ఏమో... నెత్తురు పారితే? ఎంతవరకు ఉపయోగమనే ట్రయల్‌రన్ నడుస్తున్నది. ●

ఫీల్‌గుడ్ తుపాకీ పేలుతుందా?

జనతంత్రం
వర్ధెల్లి మురళి

ఆర్థిక అసమానతలు మనుషుల మధ్యనే కాదు. ఎకరాల మధ్య కూడా పెరిగిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోనే పది లక్షలకు ఎకరం లభించే ప్రాంతాలు కూడా ఉన్నాయి. మొన్న సర్కారు వారి పాటలో 'కోకాపేట' కనకం మాత్రం వందకోట్ల కిరీటాన్ని ధరించింది. హైదరాబాద్ నగరానికి పడమటి దిక్కున ఔటర్ రింగ్‌రోడ్డును ఆనుకుని ఈ కోకాపేట వేంచేసి ఉన్నది. ఇప్పుడీ కోకాపేట ఒక దేవకన్యలా మెరిసిపోతున్నది. 'దివినే వదిలి భువికేతెంచిన తేనెల వెన్నెల సోనవో' అని పాడాలనిపిస్తున్నది. ఎందుకంటే ఔటర్ రింగ్‌రోడ్డు పక్కనే ఉన్న ఇతర ప్రాంతాలను, ముఖ్యంగా తూర్పు ప్రాంతాన్ని గమనిస్తే కోకాపేట తేజస్సు తెలిసి వస్తుంది. బొంగుళూరు నుంచి పెద్దఅంబర్‌పేట మీదుగా కీసర, మేడ్చల్ వరకు ఎక్కడా ఎకరా మార్కెట్ ధర పది కోట్లు లేదు. అసలు కొనేవాళ్లు కూడా లేరట! గడిచిన సంవత్సరం జరిగిన రిజిస్ట్రేషన్‌లతో ఈ సంవత్సరం లావాదేవీలను పోల్చి చూసినప్పుడు వెల్లడైన విషయమిది.

హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లో కలిసి సుమారు రెండు లక్షల ఫ్లాట్లు కొనేవారు లేక ఖాళీగా పడివున్నాయని ఒక అంచనా. వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న ట్రిపుల్ ఒన్ జీవో (జీవో 111) సామ్రాజ్యం కూడా కోకాపేట ప్రాంతాన్ని ఆనుకునే ఉంటుంది. ఇప్పుడా జీవోను రద్దు చేసినందువల్ల ఆ 'విముక్త' ప్రాంతమంతా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అందుబాటులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మార్కెట్ సూత్రం ప్రకారం భూముల ధరలు తగ్గాలి. కానీ, ఈ సహజ పరిణామాన్ని సవాల్ చేస్తూ కోకాపేట ఒక సమ్మోహనాస్త్రాన్ని ప్రయోగించింది. ఈ అసహజత్వం అర్థం కావాలంటే రాష్ట్రంలో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులపై కూడా అవగాహన ఉండాలి.



గంటగంటకూ గమ్యాన్ని మార్చుకునే తుపాన్ల సృష్టికి మన బంగాళాఖాతం పెట్టింది పేరు. బెంగాల్, బంగ్లాదేశ్‌లను కలిపి చూసినా వాటి ఉమ్మడి సముద్ర తీరం కంటే ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరం వంద కిలోమీటర్లు ఎక్కువ. అయినా 'బే ఆఫ్ బెంగాల్' అన్నారు గానీ, 'బే ఆఫ్ ఆంధ్రా' అనలేదు ఎందుకో! ఈ ప్రస్తావన ఇక్కడ అప్రస్తుత ప్రసంగం కావచ్చు. బంగాళాఖాతం తుపాన్ల మాదిరిగానే తెలంగాణ రాజకీయ వాతావరణం కూడా గత ఏడాది కాలంగా రకరకాల మార్పులకు లోనైంది. ఇప్పుడిప్పుడే తీరం దాటి గమ్యం చేరినట్టు కనిపిస్తున్నది. ఈ పరిస్థితి రాష్ట్రంలో సర్వే బృందాలు వర్ధిల్లడానికి అవకాశమిచ్చింది. సెఫాలజీ ఒక ఉపాధి అవకాశంగా విస్తరించింది. రాజకీయ పార్టీలు ఒకటో రెండో మూడో బృందాలను నియమించుకున్నాయి. జాతీయ బృందాలతోపాటు ప్రాంతీయ, స్థానిక టీమ్‌లు కూడా పనిచేశాయి. చాలామంది ఎమ్మెల్యేలు కూడా విడివిడిగా తమ బలం మీద అంచనా కోసం సర్వేలు చేసుకున్నారు. గోడ దూకుదామనుకున్న వాళ్లు కూడా సర్వేలు చేసుకున్నారు. ఆ సర్వేల ఆధారంగా పార్టీ మారినవారు మళ్లీ వాతావరణ మార్పులతో ఇప్పుడు లబోదిబోమంటున్నారు.

ఏడాది కాలంగా ఈ సర్వే బృందాలు ఇస్తున్న నివేదికలను స్థూలంగా పరిశీలిస్తే, సీట్ల సంఖ్యలో తేడాలు కనబడుతున్నాయే తప్ప, ట్రెండ్‌లో తేడాల్లేవు. ఈ మేరకు సర్వేలు సరిగ్గానే జరిగినట్టు అనుకోవాలి. మొదట్లో బీజేపీ బాగా పుంజుకున్నట్టు కనబడింది. బీఆర్ఎస్‌తో నువ్వా నేనా అన్నట్టుగా పోటీపడింది. ఇంకేముంది కొద్ది రోజుల్లో మిగిలిన పార్టీల్లోని ముఖ్యనేతలంతా బీజేపీలో చేరిపోతారు, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి ఖాయమని చాలామంది ప్రగాఢంగా నమ్మారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు నెమ్మదిగా కమలం వైపు కదులుతున్న సూచనలు కనిపించాయి. కానీ కేసీఆర్ చాణక్యాన్ని అంచనా వేయడంలో బీజేపీ నాయకత్వం విఫలమైంది. ఆ పార్టీకి అత్యంత కీలక నాయకుడైన బీఎల్ సంతోష్ జుట్టును కేసీఆర్ దొరకబుచ్చుకోవడంతో అది చేష్టలుడిగిపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు ప్రయత్నాల వెనుక బీఎల్ సంతోష్ ప్రమేయాన్ని కేసీఆర్ ప్రభుత్వం నిరూపణ చేయగలిగింది. దాని అడుగులు నెమ్మదించాయి. పులి మీద పుట్రలా కర్ణాటక ఫలితాలు. ఇంతటితో ఈ సంవత్సరపు తొలి అంకం సమాప్తం.

రెండో అంకంలో కాంగ్రెస్ పార్టీ జబ్బలు చరుచుకోవడం మనకు కనిపిస్తుంది. కర్ణాటక ఫలితాలు అందజేసిన ఆక్సిజన్ అందుక్కారణం. బీజేపీతో పోల్చితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విస్తృతి ఎక్కువ. ఎక్కువమందికి ఆమోదయోగ్యమైన పార్టీ కూడా! కేసీఆర్‌ను వ్యతిరేకించే వారిలో చాలామంది బీజేపీతో సౌకర్యంగా ఉండలేరు. కాంగ్రెస్‌తో ఆ ఇబ్బంది లేదు. అంతేకాకుండా ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండాను ఎత్తుకోవడానికి కనీసం పదిమందైనా ఇప్పటికీ మిగిలే ఉన్నారు. మైనారిటీ ఓటర్లకు బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ కూడా ఒక చాయిస్‌గా ఉంటుంది. ఈ కారణాల రీత్యా కాంగ్రెస్ పార్టీలోకి పెద్దఎత్తున వలసలుంటాయన్న అంచనాలు వెలువడ్డాయి. కొన్ని వలసలు జరిగాయి కూడా! ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల్లోనే కాంగ్రెస్ పార్టీ కనీసం 30 సీట్లు గెలుచుకుంటుందన్న అంచనాలు కూడా వచ్చాయి. మిగిలిన ఏడు ఉమ్మడి జిల్లాల్లో ఇంకో 30 గెలిచినా చాలని అనుకున్నారు. 'అనుకున్నామని జరగవు అన్నీ' అంటారు. రాజకీయాల్లో అస్సలు జరగవు. కాంగ్రెస్ పార్టీ బలమైన స్థావరాలుగా భావించే ప్రాంతాల్లో బీఆర్ఎస్ పెద్దపెద్ద వలలు వేసి కూర్చున్నదనే సంగతి అర్థమయ్యే సరికి పుణ్యకాలం దాటిపోయింది.

అంతఃకలహాలు కాంగ్రెస్ పార్టీకి వారసత్వ లక్షణమే కావచ్చు. కానీ ఇప్పుడున్నంత తీవ్రస్థాయి వైరుధ్యాలు మునుపెన్నడూ లేవని కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారు. ఒక వర్గాన్ని మరో వర్గం ఓడించడానికి కూడా వెనకాడనంత తీవ్రస్థాయిలో వైరుధ్యాలున్నాయని వారు అంగీకరిస్తున్నారు. ఎన్నికల తర్వాత ఎవరికి నాయకత్వం అప్పగించినా ఇంకొందరు పార్టీ మారడానికి వెనుకాడని పరిస్థితులున్నాయని చెబుతున్నారు. పార్టీ కీలక నాయకుడే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మరో కీలక నేత కెప్టెన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. 35 నుంచి 40 స్థానాల్లో పార్టీకి బలమైన అభ్యర్థులు లేరంటూ వ్యూహకర్త సునీల్ కనుగోలు నివేదిక ఇవ్వడంలోనూ, ఎంపిక చేసిన మీడియా సంస్థలకు దాని లీకులివ్వడంలోనూ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హస్తం ఉండవచ్చని సీనియర్ నాయకులు కొందరు అనుమానిస్తున్నారు. ఒక వ్యూహం ప్రకారమే ఈ అంశాన్ని ముందుకు తెచ్చారని వారు అభిప్రాయపడుతున్నారు.

గతంలో స్పష్టంగా కనిపించిన ప్రభుత్వ వ్యతిరేకత స్థానంలో నెలరోజులుగా ఫీల్‌గుడ్ వాతావరణం క్రమంగా ఆవరిస్తుండటం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామం. కాంగ్రెస్, బీజేపీల స్వయంకృతాపరాధాలు, వేసుకున్న సెల్ఫ్ గోల్స్ కూడా ఇందుకు కారణం కావచ్చు. బీఆర్ఎస్‌తో కుదిరిన లోపాయకారీ ఒప్పందం మేరకే బీజేపీ కొంత వెనక్కు తగ్గిందనే ప్రచారం కూడా బలంగానే ఉన్నది. ఇందులో నిజానిజాలు ఎట్లా ఉన్నా, కాంగ్రెస్ – బీఆర్ఎస్‌ల మధ్యనే పోటీ ఉండే పరిస్థితి ఏర్పడితే సహజంగానే కాంగ్రెస్ ఓడిపోవాలని బీజేపీ కోరుకుంటుంది. అది దాని రాజకీయ అవసరం.
ఇంకో అతి ముఖ్యమైన విషయం నాయకత్వ సమస్య. కేసీఆర్‌కు ధీటైన నాయకుడు ప్రతిపక్షాల్లో కంచుకాగడా వేసుకొని వెతికినా ఎవరూ కనిపించరు. ఎన్నికలు ఇప్పుడే జరిగితే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైనన్ని సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని తాజాగా జరిగిన అన్ని గ్రూపుల సర్వేల్లోనూ వెల్లడైనట్టు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్ గెలిచే సీట్లలో దాదాపు సగం సీట్లు గెలిచి కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంటుందట! బీజేపీ మూడో స్థానంతో సర్దుకోవచ్చంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలొచ్చేసరికి రెండు మూడు స్థానాలు మారతాయట! రెండో స్థానంలోకి బీజేపీ చేరుతుంది.

ఒకపక్క కాపురమంతా కలహాల సంతగా సాగుతుండగానే ఏలిన్నాటి శని మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్‌ను చంద్రబాబు తగులుకున్నారు. గత ఎన్నికల్లో గెలుపు అంచుల దాకా చేరిందనుకున్న కాంగ్రెస్ పార్టీ అవకాశాలు చివరి రెండు నెలల్లో తలకిందులు కావడానికి ఆ పార్టీకి తెలుగుదేశంతో కుదిరిన పొత్తే కారణమని పరిశీలనలో వెల్లడైంది. ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్‌రెడ్డి ఇప్పటికీ బాబుకు సన్నిహితుడేనని కాంగ్రెస్ వాళ్లే ప్రచారం చేస్తున్నారు. ఇటీవల ప్రారంభమైన 'బిగ్ టీవీ' అనే న్యూస్ ఛానల్ ఆయన ఆధ్వర్యంలోనే నడుస్తున్నదని చెబుతున్నారు. ఈ ఛానల్ తెలంగాణలో రేవంత్‌కూ, ఏపీలో చంద్రబాబుకూ ప్రచారం చేసిపెడుతున్నది. కాంగ్రెస్‌కు బలమైన స్థావరాలుగా పేరున్న ప్రాంతాల్లో, వర్గాల్లో ఇది పెద్ద చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు పార్టీకి అనుబంధంగా వ్యవహరిస్తున్న 'తానా' (అమెరికా) సభల్లో రేవంత్ పాల్గొనడం, అక్కడ చేసిన ఉపన్యాసం కూడా కాంగ్రెస్ వర్గాలతోపాటు తెలంగాణ అంతటా వివాదాస్పదంగా మారింది.

ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి అనాలోచితంగా చేసిన కామెంట్ కూడా కాంగ్రెస్‌కు పెద్ద మైనస్‌గా మారింది. రేవంత్ కామెంట్‌ను తనకు అనుకూలమైన రీతిలో ఎడిట్ చేసి బీఆర్ఎస్ ప్రచారంలో పెట్టింది. ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నదనే మెసేజ్‌ను ఇరవై నాలుగ్గంటలలోపే ప్రతి రైతు చెంతకూ చేరవేసిన బీఆర్ఎస్ తన సంస్థాగత బలాన్ని మరోసారి చాటి చెప్పింది. నష్టనివారణ కోసం కాంగ్రెస్ పార్టీ కొంత ప్రయత్నం చేసింది కానీ, అది ఫలించలేదు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి సబ్‌స్టేషన్లలో హడావిడి చేసి ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం లేదంటూ రికార్డులేవో చూపించబోయారు. కానీ రైతులెవరూ దాన్ని పట్టించుకోలేదు. తనకు సరిపోయే కరెంటు వస్తున్నప్పుడు అది ఇరవై నాలుగ్గంటలా? పన్నెండు గంటలా అనే లెక్కలెవరికి కావాలి? చిట్టచివరి అసెంబ్లీ సమావేశాల్లో సైతం కేటీఆర్ దూకుడు ముందు కాంగ్రెస్ వెలవెలబోయింది. కాంగ్రెస్‌కు సంఖ్యాబలం లేమి ఒక కారణమైతే కావచ్చు గానీ గేమ్‌లో చివరి గోల్‌ను కూడా బీఆర్ఎస్ కొట్టిందనేది ఒక వాస్తవం.

గతంలో స్పష్టంగా కనిపించిన ప్రభుత్వ వ్యతిరేకత స్థానంలో నెలరోజులుగా ఫీల్‌గుడ్ వాతావరణం క్రమంగా ఆవరిస్తుండటం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామం. కాంగ్రెస్, బీజేపీల స్వయంకృతాపరాధాలు, వేసుకున్న సెల్ఫ్ గోల్స్ కూడా ఇందుకు కారణం కావచ్చు. బీఆర్ఎస్‌తో కుదిరిన లోపాయకారీ ఒప్పందం మేరకే బీజేపీ కొంత వెనక్కు తగ్గిందనే ప్రచారం కూడా బలంగానే ఉన్నది. ఇందులో నిజానిజాలు ఎట్లా ఉన్నా, కాంగ్రెస్ – బీఆర్ఎస్‌ల మధ్యనే పోటీ ఉండే పరిస్థితి ఏర్పడితే సహజంగానే కాంగ్రెస్ ఓడిపోవాలని బీజేపీ కోరుకుంటుంది. అది దాని రాజకీయ అవసరం. ఇంకో అతి ముఖ్యమైన విషయం నాయకత్వ సమస్య. కేసీఆర్‌కు ధీటైన నాయకుడు ప్రతిపక్షాల్లో కంచుకాగడా వేసుకొని వెతికినా ఎవరూ కనిపించరు. ఎన్నికలు ఇప్పుడే జరిగితే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైనన్ని సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని తాజాగా జరిగిన అన్ని గ్రూపుల సర్వేల్లోనూ వెల్లడైనట్టు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్ గెలిచే సీట్లలో దాదాపు సగం సీట్లు గెలిచి కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంటుందట! బీజేపీ మూడో స్థానంతో సర్దుకోవచ్చంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలొచ్చేసరికి రెండు మూడు స్థానాలు మారతాయట! రెండో స్థానంలోకి బీజేపీ చేరుతుంది.

ఫీల్‌గుడ్ వాతావరణం మొదలైన తర్వాతనే కేసీఆర్ మరింత దూకుడును పెంచి వరసగా తాయిలాలను ప్రకటించడం మరో ఆసక్తికరమైన పరిణామం. బొటాబొటీగా కాకుండా భారీ విజయాన్ని నమోదు చేస్తే ఆ ప్రభావం లోక్‌సభపై కూడా పడుతుందని ఆయన భావిస్తుండవచ్చు. జాతీయ పార్టీగా ప్రకటించిన తర్వాత డబుల్ డిజిట్‌ను తాకకపోతే బాగుండదనే అభిప్రాయం ఉండవచ్చు. 2018 ఎన్నికల వాగ్దానమైన రైతు రుణమాఫీ కొంతమేరకు చేసిన అనంతరం అటకెక్కింది. ఇప్పుడు మళ్లీ దాన్ని కిందకు దించి పూర్తిచేయబోతున్నట్టు ప్రకటించారు. చేతివృత్తుల వారికి లక్ష సాయం, మైనారిటీలకు లక్ష సాయం, వీఆర్ఏల సర్వీసు క్రమబద్ధీకరణ, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ... ఇలా వరస వరాలను ప్రకటిస్తున్నారు. అన్నిటికంటే ఆశ్చర్యకరమైనది ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం! ఏపీలో జగన్ ప్రభుత్వం ఈ పని చేసినప్పుడు అది సాధ్యం కాదని ఎద్దేవా చేసిన కేసీఆర్ ఇప్పుడు అదే బాట పట్టారు. పనిలో పనిగా కోకాపేట సమ్మోహనాన్ని ప్రయోగించారు. ఈ ప్రయోగం ఎందుకు చేసినట్టు? ఎకరా వందకోట్ల చొప్పున మూడున్నర ఎకరాల బిట్టు కొన్నవాళ్లు ఎన్ని అంతస్థులు కడితే గిట్టుబాటు అవుతుంది? మొత్తం ఎన్ని వేల ఫ్లాట్లు కట్టాలి? చదరపు అడుగుకు ఎంత ధర పెడితే గిట్టుబాటు అవుతుంది. భారీ ధర పెట్టి కొనుగోలు చేయగలిగినవారు వేల సంఖ్యలో వారికి దొరుకుతారా? మూడున్నర ఎకరాల్లో వేల కుటుంబాలుంటే పర్యావరణ సమస్యలు ఏర్పడవా? ఇలాంటివన్నీ మనలాంటి అల్పజీవులకు కలిగే సందేహాలు. ప్రభువుల లెక్క వేరు. బుల్లెట్ దిగిందా లేదా! 'హైదరాబాద్ షైనింగ్' అనే ప్రచారం బాగా పనిచేస్తే బుల్లెట్ దిగినట్టే! ఈ షైనింగ్, ఫీల్‌గుడ్‌లతో ఇంకో ప్రమాదం కూడా ఉన్నది. ఒక్కోసారి ఈ ప్రచారం వికటించవచ్చు. వాజపేయి ప్రభుత్వం కూడా ఫీల్‌గుడ్ తుపాకీ ట్రిగ్గర్ నొక్కి ఎన్నికలకు వెళ్లింది. తుపాకీ పేలలేదు, బుల్లెట్ దిగలేదు. ఈ తుపాకీ పేలుతుందేమో చూడాలి.

vardhelli1959@gmail.com

గ్రహం అనుగ్రహం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, అధిక శ్రావణ మాసం, తిథి: బ.పంచమి ప.1.04 వరకు, తదుపరి, షష్ఠి, నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉ.9.19 వరకు, తదుపరి రేవతి, వర్జ్యం: రా.8.43 నుండి 10.15 వరకు, దుర్ముహూర్తం: సా.4.44, నుండి 5.36 వరకు, అమృతఘడియలు: తె.5.50 నుండి 7.22 వరకు (తెల్లవారితే సోమవారం); రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు, యమగండం: ప.12.00 నుంచి 1.30 వరకు, సూర్యోదయం: 5.43, సూర్యాస్తమయం: 6.28.

మిరప పంటకు 'ఈనాడు తెగులు'

విత్తు నుంచి విక్రయం వరకు మిరప రైతుకు అండగా ప్రభుత్వం • అయినా వాస్తవాలు దాచి ఈనాడు తప్పుడు కథనాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మిరప పంటకు 'ఈనాడు తెగులు' సోకింది. విత్తు నుంచి విక్రయం వరకు మిరప రైతులకు ప్రభుత్వం అండగా నిలవడం ఆ పత్రిక అక్కసుకు కారణమైంది. మిరప పంటపై ఓ అబద్ధాల కథనాన్ని అచ్చేసింది. ఎన్నడూ లేని విధంగా మిరప రైతులకు వైఎస్ జగన్ ప్రభుత్వం మద్దతుగా నిలుస్తోంది. ఆర్బీకేల ద్వారా విత్తనాన్ని అందించడమే కాకుండా, **పెట్టుబడి తగ్గించేందుకు**, నాణ్యత పెంచేందుకు **శిక్షణ** ఇస్తోంది. ఆర్థికంగా, మార్కెట్‌పరంగా రైతుకు తోడ్పాటునందిస్తోంది. ప్రభుత్వ చర్యల ఫలితంగా మిరపకు రికార్డు స్థాయిలో ధరలు పలుకుతున్నాయి. సాగు విస్తీర్ణమూ పెరుగుతోంది. వాస్తవాలు ఇలా ఉంటే మిరప రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈనాడు మరోసారి అవాస్తవాలతో 'ఎర్ర బంగారానికి.. **అప్పులే** దిగుబడి' అంటూ అబద్ధాలను అచ్చేసింది.


ఎర్ర బంగారానికి.. అప్పులే దిగుబడి!



ఏటా పెరుగుతున్న సాగు

గుంటూరు, కృష్ణా, ప్రకాశం, ఎన్టీఆర్, బాపట్ల, నరసరావుపేట జిల్లాల్లో మిరప అత్యధికంగా సాగవుతుంది. కోల్డ్ స్టోరేజి యూనిట్లతో పాటు గుంటూరు మిర్చి యార్డు, ఐటీసీ వంటి బహుళ జాతి సంస్థలూ మిర్చి కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రైతులకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తోంది. వీటి ఫలితంగా మిరప క్వింటా రూ. 20 వేలకు పైగా ధర పలుకుతోంది. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో మిరప పంటకు గడిచిన ఏడాదికన్నా అధికంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఖరారు చేసి అన్ని బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నారు. ఇలా ప్రభుత్వ మద్దతు, మంచి ధర కారణంగా ఏటా సాగు విస్తీర్ణం పెరుగుతోంది. ఇటీవల రాయలసీమ జిల్లాల్లో కూడా మిరప విస్తీర్ణం పెరుగుతోంది. అనంతపురం జిల్లాలో బాడిగ రకాలను ఎక్కువగా సాగు చేస్తున్నారు.

ఆర్బీకేల ద్వారా శిక్షణ

మిరప పంటలో సమగ్ర సస్యరక్షణ కార్యక్రమాలను ఆర్బీకేల ద్వారా నిర్వహిస్తున్నారు. వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం, గుంటూరు లాంలోని మిరప పరిశోధన స్థానం, ఐఐహెచ్‌ఆర్, బెంగళూరు శాస్త్రవేత్తల సహకారంతో మిరపలో నల్లి నివారణకు చర్యలు చేపట్టారు. రైతులకు శిక్షణ ఇస్తున్నారు. ఐటీసీ వంటి సంస్థల సహకారంతో నారు నుంచి కాయ కోసి ఎండబెట్టే వరకు నాణ్యమైన మిరప దిగుబడి కోసం మొబైల్ యాప్ ద్వారా 3 లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. విచక్షణ రహితంగా పురుగు మందుల వినియోగాన్ని నిరోధించేందుకు ఆర్బీకేల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. మిరప పంటకు సోకే త్రిప్స్ నివారణపై అవగాహన కల్పిస్తున్నారు. నల్లతామర, జెమిని వైరస్ తెగుళ్ల నివారణపై ప్రతి 15 రోజులకోసారి అవగాహన కల్పిస్తున్నారు. మిరపలో అభ్యుదయ రైతుల అనుభవాలు, సూచనలను రైతు భరోసా చానల్‌లో ప్రత్యక్ష ప్రసారాల ద్వారా మిగతావారికి తెలియజేస్తున్నారు. నాణ్యమైన నారు కోసం నర్సరీల రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేస్తూ నర్సరీ చట్టం పగడ్బందీగా అమలు చేస్తున్నారు. షేడ్‌నెట్‌లలో మిరప నారు పెంపకం కోసం రైతులకు ఉద్యాన మిషన్ ద్వారా రాయితీలు అందిస్తున్నారు.

ఉచిత పంటల బీమా.. పెట్టుబడి రాయితీ

మిరప పంటను ఈ–క్రాపింగ్ చేసి, ఉచిత పంటల బీమా వర్తింపజేశారు. విపత్తుల్లో నష్టపోయిన మిరప రైతులకు అదే సీజన్‌లో పెట్టుబడి రాయితీ చెల్లిస్తున్నారు. మిరప పంటను వాతావరణ, దిగుబడి ఆధారిత పథకాల ద్వారా 2016 నుంచి వేర్వేరు జిల్లాల్లో నోటిఫై చేస్తున్నారు. అదే విధానాన్ని నేటికీ కొనసాగిస్తున్నారే తప్ప ఎలాంటి మార్పులు చేయలేదు. పంట కోత ప్రయోగాల ఆధారంగా వాస్తవ దిగుబడులను లెక్కించి హామీ దిగుబడికన్నా తగ్గితే బీమా పరిహారం మళ్లీ సీజన్ ప్రారంభానికి ముందే చెల్లిస్తున్నారు. 2019–20 నుంచి ఇప్పటి వరకు 1,49,180మంది రైతులకు రూ.566.05 కోట్ల బీమా పరిహారం చెల్లించారు. 2022 ఖరీఫ్‌లో ఎన్టీఆర్, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో దిగుబడి ఆధారిత పథకం కింద, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో వాతావరణ ఆధారంగా నోటిఫై చేశారు. పంట కోత ప్రయోగాల ఫలితాల ఆధారంగా పరిహారం చెల్లించారు.

మిరప రైతులకు అందించిన బీమా పరిహారం

సంవత్సరం	రైతులు	పరిహారం (రూ.కోట్లలో)
2019–20	58,968	90.24
2020–21	19,983	36.02
2021–22	70,229	439.79


2023-24 సీజన్‌లో ఒకే రీతిలో పరిహారం లెక్కించేలా చర్యలు

2023–24 సీజన్‌లో కూడా మిరప పంటకు పంటల బీమా కవరేజ్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వాతావరణ, దిగుబడి ఆధారిత పథకాల ద్వారా ప్రస్తుతం అమలవుతున్న మిరప పంటను ఒకే విధంగా బీమా పథకంలో చేర్చేలా కొన్ని ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి టెక్నికల్ కమిటీలో పరిశీలించారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇలా ప్రభుత్వం మిరప రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుంటే వాస్తవాలు తెలుసుకోకుండా ఈనాడు ప్రభుత్వంపై బురద జల్లేలా కథనాన్ని అల్లింది.

8 లేన్ల రోడ్డును కూడా నేనే కనిపెట్టా..

- కంప్యూటర్లు కూడా నేను తెచ్చినవే
- నా వల్లే విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు
- ఆడబిడ్డలు నన్ను మరిచిపోతున్నారు
- నా బాధంతా ఒక్కటే.. మళ్లీ జగన్ మాయలో పడతారేమో..
- శ్రీకాళహస్తి పర్యటనలో చంద్రబాబు

సాక్షి, తిరుపతి: నాడు నేషనల్ హైవే రోడ్లను తానే తీసుకొచ్చానని, ఇప్పుడు 8 లేన్ల రోడ్లు కూడా తాను తెచ్చినవేనని ప్రతిపక్ష నేత చంద్రబాబు తెలిపారు. కంప్యూటర్లను కూడా తానే తెచ్చానన్నారు. 'మీ ఇంటి పక్కనవారో, మీ ఊరివారో విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారంటే అందుకు కారణం నేనే' అని చెప్పారు. ప్రపంచంలో అన్ని అవకాశాలను తెచ్చి 'వర్క్ ఫ్రం హోం' ద్వారా యువతకు ఇంటి నుంచే ఉద్యోగం చేసుకునే వెసులుబాటును కల్పిస్తానన్నారు. 'మీ కోసం తాను ఇంతలా పోరాడుతుంటే.. మీరు మాత్రం టీవీలు చూస్తూ, కాఫీలు తాగుతూ కూర్చుంటారా?' అని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరుతో చంద్రబాబు శనివారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో పర్యటించారు.



ఇందులో భాగంగా ముందు రేణిగుంటలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం బాలాజీ రిజర్వాయర్‌ను పరిశీలించి, శ్రీకాళహస్తిలో రోడ్‌షో నిర్వహించారు. ఆ తర్వాత బహిరంగ సభలో ప్రసంగించారు. ఎవడివిరా నువ్వు.. నన్ను ఆపేందుకు అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై విరుచుకుపడ్డారు. 'నువ్వు కర్ర తీసుకొస్తే.. నేనూ కర్ర తీసుకొస్తా.. నువ్వు ఒక్కదెబ్బ కొడితే నేనూ ఒక్కదెబ్బ కొడతా' అంటూ ధ్వజమెత్తారు. ఇంకా చంద్రబాబు ఏమన్నారంటే..

నాపై దాడి చేస్తే మీకు బాధగా లేదా?

నా నుంచి మీకు అన్నీ కావాలంటూ మీరు మాత్రం పడుకుంటారా..? నాపై దాడి చేస్తే మీకు బాధగా లేదా..? రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేద్దామనుకుంటే.. ముద్దుల మాయలో పడి జగన్‌కు అవకాశం ఇచ్చారు. ఈసారి మీరు నన్ను కాపాడాలి. గోదావరి నీళ్లను తీసుకొచ్చి సీమలో సిరులు పండించాలన్నదే నా లక్ష్యం. అప్పుడప్పుడూ ఆడబిడ్డలు నన్ను మరిచిపోతున్నారు. నాకు మీరు సహకరించలేదు. నా బాధంతా ఒక్కటే.. మళ్లీ మీరు జగన్ మాయలో పడతారేమోనని. చెల్లికే వెన్నుపోటు పొడిచినోడు మీకు కూడా పొడుస్తాడు. పోలవరం ప్రాజెక్టును నేను 72 శాతం పూర్తి చేస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 28 శాతం పనులు కూడా పూర్తిచేయలేకపోయింది. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ పోలవరం నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుందని చెప్పడం వల్లే నిర్మాణ బాధ్యతలను చేపట్టాం. కొత్త ప్రాజెక్టుల పేరుతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.600 కోట్లు తిన్నారు. గండికోటకు సారంగం పేరుతో రూ.3,556 కోట్లు కొట్టేయాలనుకున్నారు. చిత్తూరు జిల్లాలో 4,300 చెరువులు ఉంటే, 75 చెరువులను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆక్రమించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆవులపల్లి, ముదివేడు, నేతిగుంట ప్రాజెక్టులను పీఎల్‌ఆర్ కంపెనీ ప్రారంభించింది. ఆ కంపెనీకి రూ.3వేల కోట్ల విలువైన పనులను సీఎం ఇచ్చారు. రూ.40 వేల కోట్లు పెద్దిరెడ్డి దోచుకున్నారు.. ఆ డబ్బంతా కక్కిస్తా. పుంగనూరులో నేనేమీ రూట్ మార్చలేదు. అంగళ్లు దగ్గర నాకు నల్లజెండాలతో నిరసన తెలపాలని వైఎస్సార్‌సీపీ వాళ్లు వస్తే పోలీసులు మా వాళ్లపై లాఠీచార్జ్ చేశారు. అక్కడి డీఎస్పీకి నా హయాంలో పదోన్నతి దక్కలేదని వైఎస్సార్‌సీపీపై వీరభక్తి చూపించాడు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడంతోనే మా వాళ్లు రెచ్చిపోయారు.

చేతకాని చంద్రబాబు

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆగ్రహం



సాక్షి ప్రతినిధి, విజయనగరం: గత టీడీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో చంద్రబాబు ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్మించలేదని, ఇప్పుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి శనివారం పరిశీలించారు. తర్వాత సర్వజన ఆస్పత్రిని సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆరోగ్యశ్రీని చంద్రబాబు నిర్వీర్యం చేశారని మంత్రి రజిని విమర్శించారు. టీడీపీ పాలనా కాలంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయండని ఓ టీడీపీ ఎమ్మెల్యే అడిగితే.. రూ.500 కోట్లు అవుతుందని, అంత భారం మోయలేమని చంద్రబాబు తప్పుకున్నారని మంత్రి రజిని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలలు, ఆస్పత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది కలిపి దాదాపు 50 వేల మందిని నియమించినట్లు వెల్లడించారు.

త్వరలోనే వైద్య కళాశాలల్లో తరగతులు..

విజయనగరం, రాజమండ్రి, మచిలీపట్నం, ఏలూరు, నంద్యాల మెడికల్ కాలేజీల్లో సెప్టెంబర్ నెల నుంచి ఎంబీబీఎస్ మొదటి విద్యాసంవత్సరంలో తరగతులు ప్రారంభమవుతాయని మంత్రి రజిని వెల్లడించారు.

త్వరలోనే ప్రారంభం..

విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాలను త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని, సాలూరు నియోజకవర్గంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. వైద్య కళాశాల ప్రారంభమైతే ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.

చంద్రబాబు... నువ్వేమైనా పుడింగువా?



సమాజంలో ఎవరు ఎక్కడికైనా వెళ్లొచ్చు. కానీ, చట్ట ప్రకారం నడుచుకోవాలి. పులివెందుల, కడపలో చంద్రబాబు తిరిగారు. మేం అడ్డుకున్నామా? పుంగనూరులో దుర్మార్గంగా వ్యవహరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించారు. ఇది చంద్రబాబు జీవితంలో మాయని మచ్చగా మిగిలిపోతుంది. ప్రతిపక్షంలో ఉన్నాం కదాని ఏదైనా చేస్తామన్నా, ఏమైనా మాట్లాడతామన్నా ఊరుకునేదిలేదు. ప్రతిపక్ష నేతల్లో నువ్వో నాయకుడివి మాత్రమే అని గుర్తుంచుకుంటే మంచిది. చంద్రబాబూ.. నీవేమైనా పుడింగిని అనుకుంటున్నావా? అధికార దాహంతో చంద్రబాబు సహనం కోల్పోతున్నారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.

– విజయనగరంలో మంత్రి బొత్స సత్యనారాయణ

హింసను ప్రోత్సహించింది బాబే



పుంగనూరులో జరిగిన అల్లర్లకు, హింసాకాండకు చంద్రబాబే కారణం. మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గంలో ఘర్షణ వాతావరణం సృష్టించేందుకు, కుట్రపూరిత చర్యలతోనే పోలీసుల అనుమతిలేని మార్గంలో చంద్రబాబు పర్యటన కొనసాగించి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో అల్లర్లకు కారకుడయ్యారు. అనంతపురం నుంచి వచ్చిన రౌడీమూకలు పోలీసులపై దాడులు చేసి వాహనాలను తగలబెట్టాయి. కానిస్టేబుల్ కొడుకుని అని చెప్పుకుంటున్న దత్తపుత్రుడు.. పోలీసులకు గాయాలైతే స్పందించకపోగా చంద్రబాబుకు వంతపాడటం దారుణం.

– సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబు

అలజడులు సృష్టించడమే చంద్రబాబు లక్ష్యం



రాష్ట్రంలో అలజడులు సృష్టించాలనే లక్ష్యంతో చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. పుంగనూరులో శుక్రవారం టీడీపీ శ్రేణుల రాళ్లదాడిలో పలువురు పోలీసులకు తీవ్రగాయాలు కావడం బాధాకరం. ఆ దాడికి చంద్రబాబే ఉసిగొల్పి రక్తపాతం సృష్టించారన్నారు. పోలీసులపైనే ఇటువంటి దాడులకు పాల్పడేలా చంద్రబాబు వ్యవహరించడం సిగ్గుచేటు. చంద్రబాబు నిబంధనలను అతిక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరైన విధానం కాదు. ఇక నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం. పార్లమెంటు సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడి ప్రజల్లో నవ్వుల పాలయ్యారు.

– రాజమహేంద్రవరంలో ఎంపీ మార్గాని భరత్

ప్రభుత్వంపై బురద జల్లడానికి బాబు యత్నం



ప్రజాస్వామ్యంలో పౌరుల రక్షణ అనేది ప్రభుత్వం బాధ్యత. ప్రజల ప్రశాంత జీవనాన్ని ప్రతిపక్షం భగ్నం చేస్తోంది. దీనికి పుంగనూరులో జరిగిన ఘటనే నిదర్శనం. చంద్రబాబు బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మెలగడంలేదు. పుంగనూరులో పోలీసుల మీద దాడికి ఉసిగొలుపుతూ అతను చేసిన వ్యాఖ్యలు దారుణం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజాభిమానం పెరుగుతుండడాన్ని చూసి ఓర్వలేకే చంద్రబాబు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు.

– రాజమహేంద్రవరంలో మంత్రి చెల్లుబోయిన వేణు

ఓటమి భయంతోనే చంద్రబాబు కుట్రలు



కుప్పంలో చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకున్నందుకే కుట్రలు చేస్తున్నారు. హంద్రీ–నీవా నుంచి కుప్పానికి రెండు నెలల్లో మంచినీళ్లిస్తున్నామని.. అది తట్టుకోలేక కడుపు మంటతో చంద్రబాబు దాడులు చేయిస్తున్నారు. హత్యా రాజకీయాల చరిత్ర చంద్రబాబుదే. పిచ్చితో చంద్రబాబు మదమెక్కి ప్రవర్తిస్తున్నారు. సీఎం జగన్ గొప్ప మనసువల్లే చంద్రబాబు మనుగడ సాగుతోంది. అంతేకాక.. వైఎస్ జగన్ పాలన వల్లే రాయలసీమలో వలసలు ఆగాయి.

– న్యూఢిల్లీలో ఎంపీ రెడ్డప్ప

ఫ్రస్ట్రేషన్‌తోనే బాబు చిల్లర రాజకీయాలు



వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకు చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. పుంగనూరు ఘటన బాధాకరం. సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు కొత్తగా ఒక్క ప్రాజెక్టూ చేపట్టకపోగా.. నిర్మాణ దశలో ఉన్న వాటిలోనూ ఒక్కటీ పూర్తిచేయలేదు. అదే వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నీటి ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబు చేపట్టిన పర్యటనకు ప్రజల నుంచి స్పందనలేదు. దీంతో ఆయన తీవ్ర ఫ్రస్ట్రేషన్‌కు గురై చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.

– అనంతపురంలో మంత్రి ఉషశ్రీ చరణ్

చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలి



పుంగనూరులో పోలీసులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై జరిగిన దాడులకు చంద్రబాబే బాధ్యుడు. ఆయన సహా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు దిగజారి ప్రవర్తించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన పరాజయమే రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ తప్పదన్న విషయం జీర్ణించుకోలేక టీడీపీ కార్యకర్తలను దాడులకు పురిగొల్పుతున్నారు.

– విజయనగరంలో ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

– సాక్షి నెట్‌వర్క్

చంద్రబాబుపై క్రిమినల్ కేసులు పెట్టాలి

- గాయపడ్డ వారికి రూ.10 లక్షల చొప్పున బాబే పరిహారమివ్వాలి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నవాజ్ బాషా డిమాండ్

కురబలకోట: అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్లు, పుంగనూరులో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, అల్లర్లకు కారకులైన టీడీపీ అధినేత చంద్రబాబు మొదటి నిందితుడిగా క్రిమినల్ కేసులు పెట్టాలని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నవాజ్ బాషా డిమాండ్ చేశారు. ఈ అల్లర్లలో గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు చొప్పున చంద్రబాబే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం వారు అంగళ్లలో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని, హింసకు పాల్పడుతున్నారని చెప్పారు. అసలు ప్రాజెక్టులకు ఎవరు రూపకల్పన చేశారు..ఎవరు పూర్తి చేశారన్న వాటిపై అడిగితే సమాధానం లేదన్నారు. పోతిరెడ్డిపాడు వద్దని, హంద్రీ–నీవా ప్రాజెక్టును కుదించిన బాబుకు రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. పడమటి ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి సీఎం వైఎస్ జగన్ ఆశీస్సులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ద్వారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నవాజ్‌బాషా యుద్ధప్రాతిపదికన గాలేరి–నగరి అనుసంధానం చేస్తుంటే చంద్రబాబు ద్వేషం పెంచుకున్నారన్నారు. ఆవులపల్లె, నేతిగుంటపల్లె, ముదివేడు రిజర్వాయర్లపై ఎవరి ప్రోత్సాహంతో ఎన్జీటీ స్టేలు తెచ్చారని ప్రశ్నించారు. చంద్రబాబు సృష్టించిన అల్లర్లలో గాయపడ్డ పోలీసులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. చంద్రబాబు కావాలనే రూట్ మ్యాప్ కాదని పుంగనూరులోకి ప్రవేశించి రౌడీ మూకలతో అల్లర్లకు పాల్పడ్డారని ద్వారకనాథరెడ్డి చెప్పారు. చంద్రబాబుకు ప్రజాభిమానం ఉంటే 175 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయాలని చింతల రామచంద్రారెడ్డి సవాల్ చేశారు. పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు అల్లర్లు సృష్టిస్తున్నారని నవాజ్ బాషా చెప్పారు.

విధ్వంసకాండకు బాబే బాధ్యుడు

- ప్రాజెక్టుల యాత్ర పేరుతో రాష్ట్రంలో చంద్రబాబు విధ్వంసం
- పక్కా ప్లాన్ ప్రకారమే పుంగనూరులో రగడ
- కుప్పం కోట కూలిపోతోందనే పెద్దిరెడ్డిపై బాబుకు అక్కసు
- అందుకే దాడులకు ఉసిగొల్పారు
- మంత్రి కారుమూరి డిమాండ్

సాక్షి, అమరావతి : ప్రాజెక్టుల యాత్ర పేరుతో బయల్దేరిన చంద్రబాబు దురుద్దేశంతోనే రూటు మార్చుకుని శుక్రవారం పుంగనూరు బైపాస్ రోడ్డు వద్ద జరిగిన విధ్వంసానికి కారకుడయ్యారని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు.



పక్కాప్లాన్ ప్రకారమే వివిధ జిల్లాల నుంచి టీడీపీ గూండాలను రప్పించి బాబు ఆ విధ్వంసం సృష్టించారన్నారు. పోలీసులను తరమండి అని చంద్రబాబు ప్రోత్సహించడం, వారిపై రాళ్లు రువ్వడం, వ్యాన్లను తగులబెట్టడం ఇలా దగ్గరుండి మరీ పుంగనూరులో విధ్వంసకాండను సృష్టించాడని ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు పార్టీ శ్రేణులను పోలీసులపైకి ఉసిగొల్పడం ఎంతవరకు సబబు? ఆయనకు ఆ హక్కు ఎవరిచ్చారు? రాష్ట్రంలో ఎవరైనా నిరసన చెయ్యొచ్చు కానీ విధ్వంసం చేసే హక్కు ఎవరికీ లేదన్న విషయం ఆయనకు తెలీదా? అందుకే ఆ ఘటనకు బాబే బాధ్యత వహించాలి. కుప్పం కోట కూలిపోతోందనే పెద్దిరెడ్డిపై బాబుకు అక్కసు. అందుకే, దాడులకు ఉసిగొల్పారు.. పోలీసుల్ని కర్రలతో కొట్టారు.. రాళ్లురువ్వి, వాహనాల్ని తగులబెట్టారు.

జనశ్రేణుల్ని పవన్ రెచ్చగొడుతున్నారు..


మరోవైపు.. వారాహి వాహనం ఎక్కి పవన్‌కళ్యాణ్ బూతు పురాణంతో జనసేన కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. ఆయన తన దత్తతండ్రి బాబు కోసమే పనిచేస్తున్నారు. మా నాన్న పోలీసు కానిస్టేబుల్ అంటూ పవన్ గొప్పగా చెప్పుకుంటారు. మరి, పుంగనూరులో పోలీసులకు దెబ్బలు తగిలితే ఆయనెందుకు స్పందించలేదు? ఇక కేసులు ఉంటేనే పదవులిస్తామని లోకేశ్ పిలుపునిస్తున్నారు.. అందుకే టీడీపీ శ్రేణులు రెచ్చిపోతున్నారు. ప్రాణత్యాగానికి సిద్ధం కావాలని పవన్ పిలుపునివ్వటం చూస్తున్నాం. వీరి కుళ్లు రాజకీయాల్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారు. చంద్రబాబు కుటిల బుద్ధిని ప్రజలు గమనించారు. 2024లో టీడీపీ ఆఫీస్‌కు తాళమే.

విధ్వంసంపై విచారణ జరగాల్సిందే..

పుంగనూరు ఘటనపై కచ్చితంగా విచారణ జరగాల్సిందే. కార్యకర్తలు, యువతను రెచ్చగొడుతున్న చంద్రబాబు, పవన్, లోకేశ్ రాష్ట్రాన్ని ఏం చేయదలుచుకున్నారు? రాజకీయాల్లో బాబు అంత నీతిమాలినోడు ఎవడూ ఉండరు. మేనిఫెస్టో పేరుతో 650 హామీలిచ్చి, ఏవీ అమలుచేయకుండా, చివరకు పార్టీ వెబ్‌సైట్ నుంచి ఆ మేనిఫెస్టోనే తొలగించిన చరిత్ర చంద్రబాబుది. అదే సీఎం జగన్ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నారు. అదే బాబు, జగన్‌కి ఉన్న తేడా. ఇక సౌమ్యుడిగా పేరున్న, ఎప్పుడూ దీక్షలో ఉండే మంత్రి పెద్దిరెడ్డిపై చంద్రబాబు వ్యాఖ్యలు అత్యంత హేయం. ఆయన రోజురోజుకీ గతి తప్పి వ్యవహరిస్తున్నారు. అదే బాటలో ఆయన పుత్రుడు, దత్తపుత్రుడు నడుస్తున్నారు. అందుకే ప్రజలే ఆ ముగ్గుర్నీ 2024 ఎన్నికల్లో తరిమికొడతారు.

క్లుప్తంగా...

శ్రీశైలంలోకి కొనసాగుతున్న ప్రవాహం



సాక్షి, అమరావతి/శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం ప్రాజెక్టులోకి ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. శనివారం సాయంత్రం 6 గంటలకు 36,925 క్యూసెక్కులు చేరుతుండడంతో ప్రాజెక్టులో నీటి నిల్వ 860.2 అడుగుల్లో 106.41 టీఎంసీలకు చేరుకుంది. పశ్చిమ కనుమల్లో వర్షపాత విరామం కొనసాగుతుండడంతో కృష్ణా ప్రధాన పాయలో ఎగువన వరద ప్రవాహం తగ్గింది. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టుల గేట్లను శనివారం మూసివేసి.. విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణా ప్రధాన ఉపనది తుంగభద్రలోనూ వరద తగ్గింది. తుంగభద్ర డ్యామ్‌లోకి 11,777 క్యూసెక్కులు చేరుతుండడంతో నీటి నిల్వ 85.32 టీఎంసీలకు చేరుకుంది.

నేడు ఏలూరులో గవర్నర్ పర్యటన


ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 508 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. దీనిలో భాగంగా ఏలూరు రైల్వేస్టేషన్‌లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ రైల్వే అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఆనందరావు పాటిల్, ఏలూరు రైల్వే స్టేషన్ మేనేజర్ ఎన్వీ రమేష్ పాల్గొన్నారు.

రేపు టీటీడీ పాలకమండలి సమావేశం

తిరుమల: టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నేతృత్వంలో సోమవారం ధర్మకర్తల మండలి సమావేశం జరగనుంది. తిరుమల అన్నమయ్య భవన్లో నిర్వహించే ఈ సమావేశం ప్రస్తుత పాలకమండలి చివరి సమావేశం.

వేడుకగా జాతీయ చేనేత దినోత్సవం

- రేపటి నుంచి వారం రోజులపాటు విజయవాడలో ప్రత్యేక ఎగ్జిబిషన్

సాక్షి, అమరావతి: జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం నుంచి వారం రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్, ఆప్కో మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) ఎంఎం నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ వివరాలను శనివారం ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. చేనేత, జౌళి శాఖ, ఆప్కో సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7న జాతీయ చేనేత వారోత్సవాలను ఘనంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో 7 నుంచి 12వ తేదీ వరకు హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేరెన్నికగన్న 50కి పైగా చేనేత ఉత్పత్తి సంఘాలు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని వెల్లడించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా వారం రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మార్కెట్లో ఆప్కో బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు అవసరమైన నూతన డిజైన్ల తయారీకి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, నేషనల్ డిజైన్ సంస్థల సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.50కోట్ల వ్యాపారం లక్ష్యంగా ఆప్కో ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందన్నారు.

పవన్‌ది నారాహి యాత్ర

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్



తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ చేపట్టినది వారాహియాత్ర కాదని, నారాహి యాత్ర అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విమర్శించారు. చంద్రబాబుకు ప్రయోజనం చేకూర్చేందుకే పవన్ యాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖలోని ప్రజాశాంతి పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేసిన మోదీతో పొత్తు అవసరమా అని పవన్‌ను ప్రశ్నించారు. ప్రజారాజ్యంలో యువజన విభాగం అధ్యక్షుడిగా పనిచేసి.. ఆ తర్వాత కాంగ్రెస్‌లో విలీనం చేసి.. ఆపై జనసేన పార్టీ పెట్టి టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎంలతో పొత్తులు పెట్టుకొని రాజకీయాల్లో దశావతారాలు చూపించడం పవన్‌కే సాధ్యమైందన్నారు. ప్యాకేజీ స్టార్‌గా మారి అభిమానులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తాను విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్నట్లు కేఏ పాల్ తెలిపారు.

క్లుప్తంగా...

దాడి కేసులో బీజేపీ ఎంపీకి రెండేళ్ల జైలు

లోక్‌సభ సభ్యత్వం రద్దయ్యే అవకాశం



న్యూఢిల్లీ: ప్రైవేట్ విద్యుత్ సంస్థ 'టొరెంట్ పవర్' కార్యాలయంపై దాడి, ఉద్యోగులపై చేయి చేసుకున్న కేసులో బీజేపీకి చెందిన లోక్‌సభ ఎంపీ రాంశంకర్ కతేరియాకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. 2011లో జరిగిన ఘటనకు సంబంధించి ఆగ్రాలోని ఎంపీ/ఎమ్మెల్యేలపై కేసులను విచారించే ప్రత్యేక న్యాయస్థానం ఆయనకు రూ.50 వేల జరిమానా కూడా విధిస్తూ శనివారం తీర్పునిచ్చింది. జైలు శిక్ష కారణంగా కతేరియా లోక్‌సభ సభ్యత్వం రద్దయ్యే అవకాశముంది. కాగా, కోర్టు తీర్పుపై న్యాయపరంగా ఉన్న అవకాశాల మేరకు ముందుకెళతానని కతేరియా తెలిపారు. యూపీలోని ఇటావా నుంచి ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. దాడి ఘటనకు సంబంధించి ఆయనపై ఐపీసీ 147, 323 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. రాంశంకర్ కతేరియా గతంలో ఎస్సీ–ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా, కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు.

నవంబర్ నుంచి కంప్యూటర్లపై ఆంక్షలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ట్యాబ్లెట్ పీసీల దిగుమతులపై విధించిన ఆంక్షల అమలును మూడు నెలలు వాయిదా వేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దిగుమతులపై విధించిన ఆంక్షలు నవంబర్ 1 నుంచి అమలులోకి రానున్నాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) వెల్లడించింది. ఎలక్ట్రానిక్స్ కంపెనీలు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ట్యాబ్లెట్ పీసీలను భారత్‌కు దిగుమతి చేసుకోవాలంటే నవంబర్ 1 నుంచి ప్రభుత్వ లైసెన్స్ తప్పనిసరి. కాగా, లైసెన్స్ కలిగిన కంపెనీలు మాత్రమే ఈ పరికరాలను దిగుమతి చేసుకోవాల్సి ఉంటుందని, ఉత్తర్వులు వెంటనే అమలులోకి తీసుకువస్తున్నట్టు ఆగస్టు 3న కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు వెలువరించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ నిర్ణయంతో పరిశ్రమ ఒక్కసారిగా షాక్‌కు గురైంది. కంప్యూటర్లలో అంతర్గత భద్రత లొసుగులతో కార్పొరేట్ కంపెనీలు, వ్యక్తుల డేటాకు ముప్పు ఏర్పడే ప్రమాదం పొంచి ఉందన్న కారణంతో తప్పనిసరి లైసెన్స్ విధానానికి కేంద్ర ప్రభుత్వం తెరతీసింది.

జ్ఞానవాపి మసీదులో రెండోరోజూ సర్వే

వారణాసి: వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో పురావస్తు శాఖ(ఏఎస్‌ఐ) అధికారుల సర్వే రెండో రోజూ కొనసాగింది. హిందూ ఆలయ నిర్మాణంపైనే 17వ శతాబ్దంలో ఈ మసీదును నిర్మించారనే పిటిషన్‌పై వారణాసి కోర్టు శాస్త్రీయ సర్వేకు ఆదేశించిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్వే పనులు సాగాయి. ఏఎస్‌ఐ అధికారులతోపాటు ప్రభుత్వ న్యాయవాది రాజేశ్ మిశ్రా, ఐఐటీ కాన్పూర్ నిపుణులు, అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ సభ్యులు అక్కడున్నారు. ఆదివారం కూడా సర్వే కొనసాగుతుందని అధికారులు తెలిపారు. సర్వేకు పూర్తిగా సహకరిస్తున్నట్లు మసీదు కమిటీ తెలిపింది. మసీదులో శాస్త్రీయ సర్వే జరపాలంటూ వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను అలహాబాద్ హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టు సమర్థించడం తెలిసిందే. సెప్టెంబర్ 4 లోగా సర్వే పూర్తి చేయాలని శుక్రవారం వారణాసి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ఇమ్రాన్ క్లీన్‌బౌల్డ్

తోషఖానా కేసులో మూడేళ్ల జైలు శిక్ష, వెంటనే అరెస్ట్

ఎన్నికల్లో పోటీ చేయకుండా ఐదేళ్లు అనర్హత వేటు



లాహోర్‌లోని ఇమ్రాన్‌ఖాన్ నివాసం వద్ద పోలీసు బందోబస్తు

ఇస్లామాబాద్: పాకిస్తాన్ ఎన్నికలకి సన్నాహాలు జరుగుతున్న వేళ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తోషఖానా అవినీతి కేసులో ఇస్లామాబాద్ జిల్లా కోర్టు ఆయనను దోషిగా తేలుస్తూ మూడేళ్ల జైలు శిక్ష విధించింది. వచ్చే అయిదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేకుండా ఇమ్రాన్‌పై అనర్హత వేటు వేసింది. ఇస్లామాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు అదనపు న్యాయమూర్తి హుమాయూన్ దిలావర్ శనివారం ఇమ్రాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పిన కాసేపటికే పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. 2018 నుంచి 2022 మధ్య కాలంలో ప్రధానిగా ఉన్న ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వానికి వచ్చిన కానుకల్ని అక్రమ మార్గాల్లో కారు చౌకగా తానే కొనుగోలు చేశారని తోషఖానా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో మూడేళ్ల జైలు శిక్షతో పాటుగా న్యాయమూర్తి లక్ష రూపాయల జరిమానా కూడా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు జైల్లో ఉండాల్సి ఉంటుందని తీర్పులో స్పష్టం చేశారు. ''ఇమ్రాన్‌ఖాన్ ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వానికి వచ్చిన కానుకల్ని తీసుకున్నారు. ఆ కానుకల ద్వారా తాను పొందిన ఆర్థిక లబ్ధిని దాచి ఉంచడానికి ప్రయత్నించారు. తోషఖానా కానుకలకు సంబంధించిన సమాచారం అందించడంలో ఇమ్రాన్‌ఖాన్ మోసం చేశారనడానికి తగిన ఆధారాలున్నాయి. ఇమ్రాన్‌ఖాన్ నిస్సందేహంగా అవినీతిపరుడని రుజువైంది'' అని న్యాయమూర్తి హుమయూన్ ఆ తీర్పులో పేర్కొన్నారు. ఎప్పుడైతే మూడేళ్ల జైలు శిక్ష పడిందో రాజ్యాంగంలోకి ఆర్టికల్ 63(1)(హెచ్) ప్రకారం అయిదేళ్లపాటు ఇమ్రాన్‌పై అనర్హత వేటు పడింది. ఇమ్రాన్‌ఖాన్ పదవిలో ఉన్న మూడున్నరేళ్ల కాలంలో ప్రపంచ దేశాల అధినేతల నుంచి రూ.14 కోట్ల విలువైన 58 కానుకలు పొందారు. ఆగస్టు 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేసి మూడు నెలల్లోగా ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లనున్న నేపథ్యంలో ఇమ్రాన్‌కు శిక్ష పడడం చర్చనీయాంశంగా మారింది. న్యాయమూర్తి తీర్పు వెలువరించిన కొద్దిసేపటికే లాహోర్‌లోని జమన్ పార్క్‌లో ఇమ్రాన్‌ఖాన్ నివాసం నుంచి ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. లాహోర్ నుంచి ఇమ్రాన్‌ను హెలికాప్టర్‌లో ఇస్లామాబాద్‌కు తరలించారు.

శాంతియుతంగా నిరసనలు చేయండి: ఇమ్రాన్‌ఖాన్


అరెస్టును ముందే ఊహించిన ఇమ్రాన్.. కార్యకర్తలనుద్దేశిస్తూ చేసిన ప్రసంగాన్ని రికార్డు చేసి ఉంచారు. ఇమ్రాన్ అరెస్ట్ అయిన కొద్ది గంటల్లోనే ఆయన సందేశాన్ని సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'సందేశం మీరు వినే సమయానికి నేను జైల్లో ఉంటాను. పార్టీ సభ్యులందరూ ఇళ్లలో కూర్చోకుండా బయటకు వచ్చి శాంతియుతంగా నిరసనలు చేయండి. నేను చేస్తున్న పోరాటం నా కోసం కాదు. మీ కోసం. మీ పిల్లల భవిష్యత్ కోసం. మీరు మీ హక్కుల కోసం పోరాడకపోతే బానిసలుగా బతకాల్సి వస్తుంది. బానిసలకు ఎప్పుడూ బతుకు ఉండదు. బానిసలంటే నేల మీద పాకే చీమలతో సమానం. వారు పైకి ఎగరలేరు. ఎదగలేరు. మీ హక్కుల్ని మీరు కాపాడుకునే వరకు శాంతియుత నిరసనలు చేయండి. భవిష్యత్‌లో మీరు ఎన్నుకునే ప్రభుత్వం ఉండాలి కానీ కబ్జా మాఫియా కాదు'' అని ఇమ్రాన్ తన సందేశంలో పేర్కొన్నారు. తనను అరెస్ట్ చేయడానికి ఒక్క రోజు ముందు ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అఖండ విజయం సాధిస్తుందన్న భయం ప్రభుత్వానికి ఉందని విమర్శించారు. గణనీయంగా ఓటు బ్యాంకు పెరుగుతున్న తమ పార్టీని ఎలా నిర్వీర్యం చేస్తారని ఇమ్రాన్ ప్రశ్నించారు.

భుట్టో నుంచి ఇమ్రాన్ వరకు

పాకిస్తాన్ ప్రధానులు, మాజీ ప్రధానులు జైలు పాలవడం సర్వసాధారణంగా మారింది. ఒక్కసారి చరిత్రలోకి తొంగి చూస్తే ఎందరో తమ చరమాంకంలో జైలు జీవితాన్నే గడిపారు. మిలటరీయే శక్తిమంతంగా ఉండే దేశంలో జనరల్ అయూబ్‌ఖాన్, యాహ్యాఖాన్, జియా ఉల్ హక్, పర్వేజ్ ముషార్రఫ్ వంటి వారు నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వాల్ని కూలదోసి పగ్గాలు చేపట్టారు.

- పాకిస్తాన్ అయిదో ప్రధానిగా సేవలందించిన షాహీద్ సుహ్రావార్దీ జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై 1962లో జైలు పాలయ్యారు. అప్పటి మిలటరీ పాలకుడు జనరల్ అయూబ్ ఖాన్‌కు మద్దతు ఇవ్వడానికి నిరాకరించడంతోనే ఆయనపై కేసులు పెట్టారు.
- దేశ తొమ్మిదో ప్రధాని జుల్ఫికర్ ఆలీ భుట్టో తన రాజకీయ ప్రత్యర్థి హత్యకు కుట్ర పన్నారన్న అభియోగాలపై 1974లో అరెస్ట్ చేశారు. 1979, ఏప్రిల్ 4న ఆయనని ఉరి తీశారు.
- దేశానికి ఏకైక మహిళా ప్రధాని అయిన బెనజీర్ భుట్టో పలుమార్లు అరెస్టయ్యారు. 1985లో తొలిసారిగా ఆమెను హౌస్ అరెస్ట్ చేశారు. తిరిగి 1999లో అవినీతి కేసులో ఆమెకు అయిదేళ్ల జైలు శిక్ష పడింది. శిక్షను తప్పించుకోవడానికి ఆమె ప్రవాసం వెళ్లిపోయారు. తిరిగి దేశానికి వచ్చాక 2007లో రావల్పిండిలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నాక బెనజీర్ దారుణ హత్యకు గురయ్యారు.
- 1999లో జనరల్ పర్వేజ్ ముషార్రఫ్ పదవీ పగ్గాలను తీసుకున్నాక అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్‌ను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయన పదేళ్ల పాటు ప్రవాసంలో ఉన్నారు. 2018 జూలైలో నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె అవినీతి కేసులో పదేళ్ల జైలు శిక్ష పడింది. 2019లో చికిత్స కోసం లండన్ వెళ్లిన ఆయన ఇప్పటికీ తిరిగి రాలేదు.

- పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ జైలుపాలయ్యే పరిస్థితి వస్తుందని ముందే ఊహించినట్టున్నారు. గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో ఆఖరి బంతి వరకు పోరాటం చేస్తూనే ఉంటానని చెప్పారు. తనని జైలు పాలు చేసినా, అనర్హత వేటు వేసినా రాబోయే ఎన్నికల్లో తమ పార్టీయే విజయం సాధిస్తుందని పలు సందర్భాల్లో ధీమాగా చెప్పారు. మరి ఆయన విశ్వాసానికి తగ్గట్టుగా భవిష్యత్ ఉండబోతోందా ? ఇమ్రాన్‌కు జైలు శిక్ష పడిన కేసు ఏమిటి ? ముందుండి నడిపించాల్సిన నాయకుడు కటకటాల పాలైతే పార్టీ పరిస్థితి ఏంటి?



ఏమిటీ తోషఖానా కేసు..?

- తోషఖానా.. అంటే ప్రభుత్వానికి దేశ విదేశీ ప్రతినిధుల నుంచి వచ్చే కానుకల ఖజానా. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు తమకు ఎవరు ఏ కానుక ఇచ్చినా తోషఖానాకు తప్పనిసరిగా అప్పగించాలి. ఇమ్రాన్ ప్రధానిగా ఉన్న మూడేళ్లలో 58 కానుకలు వచ్చాయి. అలా వచ్చిన కానుకల్ని ప్రధాని తీసుకోవాలంటే దాని ధరలో సగం చెల్లించాలని నిబంధనలు చెబుతున్నాయి. కానీ ఇమ్రాన్ ప్రభుత్వం నిబంధనల్ని సవరించి అసలు ధరలో 20 శాతం మాత్రమే చెల్లించి కానుకలు తన సొంతం చేసుకున్నారు. 2018, సెప్టెంబర్ 24 నాటికి అలా వచ్చిన కానుకల్లో 15.4 కోట్ల విలువైన కానుకల్ని కేవలం 3 కోట్లకే ఆయన సొంతం చేసుకున్నట్టుగా ప్రభుత్వ నివేదికలు వెల్లడించాయి. పాకిస్తాన్ ముస్లిం లీగ్–నవాజ్ (పీఎంఎల్–ఎన్) నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2022 ఆగస్టులో తోషఖానా వివాదంపై కేసు నమోదైంది.

కొన్ని కానుకలు.. ఒక మాజీ ప్రధాని

కానుక	ఖరీదు (పాక్ రూపాయల్లో)	ఇమ్రాన్ చెల్లించిన ధర
గ్రాఫ్ వాచీ	38 లక్షలు	5 లక్షలు
డైమండ్ రిస్ట్ వాచీ	8.5 కోట్లు	2 కోట్లు
రోలెక్స్ గడియారం	15 లక్షలు	2.9 లక్షలు

ఇంకా 87.5 లక్షల ఉంగరం, 56 లక్షల విలువైన కఫ్ లింక్స్ పెయిర్, 15 లక్షలు చేసే కలం, పెర్‌ఫ్యూమ్స్, ఐ ఫోన్లతోపాటు మసీదు, అత్తరుసీసాల నమూనా కళాకృతులు వంటివి అత్యంత చౌకగా ఇమ్రాన్ దక్కించుకున్నారు.

పీటీఐపై నీలినీడలు?

- పాకిస్తాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ)ఇమ్రాన్‌ఖాన్ ప్రజలపై వేసిన ప్రభావం గత అయిదు దశాబ్దాల్లో మరే నాయకుడు వెయ్యలేకపోయాడు. ప్రజల్లో ఆయనకున్న ఫాలోయింగ్ తిరుగులేనిది. గత మేలో అవినీతి ఆరోపణలపై ఇమ్రాన్‌ను అరెస్ట్ చేసినప్పుడు పీటీఐ కార్యకర్తలు దేశంలో ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. వారిని నియంత్రించడం ప్రభుత్వానికి అతి పెద్ద సవాల్‌గా మారింది. గతంలో పాకిస్తాన్ మాజీ ప్రధానులు బెనజీర్ భుట్టో, నవాజ్ షరీఫ్, షాహిద్‌ఖాన్ అబ్బాసి వంటి వారు అవినీతి కేసుల్లో అరెస్ట్ అయినప్పటికీ పట్టించుకోని ప్రజలు ఇమ్రాన్ ఖాన్ విషయంలో మిలటరీకే ఎదురు తిరిగారు. ప్రభుత్వ ఆస్తుల్ని ధ్వంసం చేశారు. ఇమ్రాన్‌ఖాన్ అభిమానుల్లో అప్పట్లో కనిపించిన ఆగ్రహావేశాలు చూస్తే పార్టీ పునాదులు ఎవరూ కదపలేరన్న భావన కలుగుతుంది. ఇమ్రాన్‌ఖాన్ ఒక్కడే నిజాయితీపరుడని, ఆర్థికంగా కుదేలైన దేశాన్ని ఆయన మాత్రమే గాడిలో పెట్టగలరన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. కానీ పవర్ పాలిటిక్స్ వేరుగా ఉంటాయి. ఇమ్రాన్‌ఖాన్‌కు బాగా మొండివాడన్న పేరుంది. రాజకీయాల్లో ఆయనకి స్నేహితుల కంటే శత్రువులే ఎక్కువ మంది ఉన్నారు. ఇమ్రాన్ ప్రధాని కావడానికి కారకుడైన అప్పటి ఆర్మీ చీఫ్ ఖమర్ జావేద్ బజ్వాతో ఆయన ఎక్కువ కాలం సత్సంబంధాలు నడపలేకపోవడమే దీనికి నిలువెత్తు నిదర్శనం. ఇమ్రాన్ పార్టీని నామరూపాలు లేకుండా చేయడానికి ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్, పాకిస్తాన్ తెహ్రీకే ఇన్సాఫ్ సంకీర్ణ సర్కార్ శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. ఇమ్రాన్‌ను కేసుల ఉచ్చులో బిగించాయి. గత రెండు నెలల్లో పార్టీకి చెందిన సీనియర్ నాయకులు 80 మందికి పైగా పార్టీని వీడారు. వారిని బెదిరించి పార్టీని వీడేలా చేశారని ఇమ్రాన్ ఆరోపించినప్పటికీ వరసపెట్టి కీలకమైన నాయకులు వెళ్లిపోవడం పార్టీ భవిష్యత్‌పై ప్రభావం చూపిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇమ్రాన్ గతంలో అరెస్ట్ అయినప్పుడు ప్రభుత్వ ఆస్తుల్ని ధ్వంసం చేసిన వేలాది మంది పార్టీ కార్యకర్తలు మిలటరీ జైళ్లలో ఉన్నారు. పాకిస్తాన్‌లో ఈ నెల 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేయనున్న నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్ జైలు పాలవడం ఆయన పార్టీకి శరాఘాతంలా తగిలింది. పార్లమెంటు రద్దయిన 3 నెలల్లో ఎన్నికలు జరుగుతాయి. ఇమ్రాన్‌పై ఐదేళ్ల అనర్హత వేటు పడడంతో ఆయన ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేకుండా అయింది. పార్టీని ముందుండి నడిపించాల్సిన నాయకుడు కటకటాల మధ్య ఉంటే పార్టీ ఎంతవరకు మనుగడ సాగించగలదన్న ప్రశ్నలైతే వినిపిస్తున్నాయి. అయితే ఇమ్రాన్ ఆశలన్నీ ఇప్పుడు పై కోర్టులోనే ఉన్నాయి. కోర్టు ఇచ్చిన తీర్పుని పీటీఐ లాహోర్ హైకోర్టులో సవాల్ చేసింది. ఇమ్రాన్‌ను అరెస్ట్ చేయలేదని, ఆయనపై తుపాకీ గురిపెట్టి అపహరించుకొని వెళ్లిపోయారని పీటీఐ తన పిటిషన్‌లో విమర్శించింది. వచ్చే ఎన్నికల్ని దృష్టిలో ఉంచుకొని ఇమ్రాన్ కూడా శాంతి మార్గాన్నే అనుసరిస్తున్నారు. అరెస్టుకు ముందే చేసి ఉంచిన రికార్డు మెసేజ్‌లో ఆయన కార్యకర్తలకి శాంతియుతంగా ఉండాలని పిలుపునిచ్చారు. అయితే తోషఖానాతో సహా 150 కేసుల్ని ఎదుర్కొంటున్న ఇమ్రాన్ ఆ ఉచ్చులోంచి ఎలా బయటకి రాగలరన్న సందేహాలైతే ఉన్నాయి.

- సాక్షి, నేషనల్ డెస్క్

హరియాణాలో ఆగని బుల్డోజర్ డ్రైవ్

నూహ్ అల్లర్ల నిందితుల దుకాణాలు నేలమట్టం

గురుగ్రామ్: హరియాణాలోని నూహ్ జిల్లాలో విశ్వహిందూ పరిషత్ ఊరేగింపును అడ్డుకునేందుకు మరో వర్గం వ్యక్తులు చేసిన రాళ్లదాడి తదనంతర ఘటనల్లో పాల్గొన్న వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్‌లతో సమాధానం చెబుతోంది. నూహ్ అల్లర్ల సంబంధ సీసీటీవీ వీడియోలో పోలీసులు గుర్తించిన నిందితులకు చెందిన దుకాణాలను అధికారులు బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. మూడో రోజైన శనివారం సైతం ఈ బుల్డోజర్ డ్రైవ్ కొనసాగింది. అయితే, నల్హార్ వైద్య కళాశాలకు చెందిన 2.6 ఎకరాల భూమిలో కట్టిన అక్రమ నిర్మాణాలనే తాము కూల్చేశామని అధికారులు చెప్పడం గమనార్హం. నూహ్ అల్లర్ల నిందితులను లక్ష్యంగా చేసుకునే ఈ కూల్చివేత ప్రక్రియ మొదలుపెట్టారన్న ఆరోపణలను అధికారులు కొట్టిపారేశారు. అయితే నూహ్ జిల్లాలో పరిస్థితి కాస్తంత అదుపులోకి వచ్చిన నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటలదాకా కర్ఫ్యూను ఎత్తేస్తున్నట్లు జిల్లా మేజిస్ట్రేట్ ధీరేంద్ర చెప్పారు. భయంతో తరలిపోతున్న వలసకార్మికుల్లో భరోసా కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రయత్నించింది. డెప్యూటీ కమిషనర్ నిశాంత్ కుమార్ సెక్టార్ 58, 70 సమీపంలోని పలు మురికివాడల్లో పర్యటించి వలసకార్మికులతో మాట్లాడారు. ఎలాంటి భయం లేకుండా పనులకు వెళ్లొచ్చని హామీ ఇచ్చారు.



యూనియన్ స్క్వేర్ వద్దకు చేరిన యువత. (ఇన్‌సెట్‌లో) కారుపై దాడి దృశ్యం

యూట్యూబర్ ఫ్రీ గిఫ్టుల ప్రకటన.. రణరంగంగా న్యూయార్క్ వీధులు

న్యూయార్క్: అభిమానులను నేరుగా కలుసుకుని, గిఫ్టులిస్తానంటూ ఆన్‌లైన్ ఇన్‌ఫ్లుయెన్సర్ చేసిన ప్రకటన..న్యూయార్క్ వీధుల్లో రణరంగానికి కారణమైంది. కాయ్ సెనట్(21)కు ట్విట్చ్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర సామాజిక మాధ్యమాల్లో లక్షల్లో ఫాలోవర్లున్నారు. శుక్రవారం లోయర్ మన్‌హట్టన్‌లో లైవ్ స్ట్రీమ్ ఈవెంట్ చేస్తానని, అభిమానులను నేరుగా కలుసుకుని ప్లేస్టేషన్–5 సహా పలు బహుమతులిస్తానంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. దీంతో, యువత యూనియన్ స్క్వేర్, పరిసర వీధుల్లో రెండు వేల మందికి పైగా పోగయ్యారు. వీధుల్లో జనం పోటెత్తడంతో అక్కడే నిర్మాణ ప్రాంతం నుంచి కొందరు నినాదాలు చేస్తూ రాళ్లు, బాటిళ్లు వంటివి వారిపై విసిరారు. కొందరు వాహనాలను రోడ్డుపై అడ్డంగా ఉంచారు. కార్లను ధ్వంసం చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు వెయ్యి మందికి పైగా పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఘర్షణల్లో చాలా మంది గాయపడ్డారని పోలీసులు చెప్పారు. ఘటనకు కారణమైన సెనట్‌ను పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

రాహుల్ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలి

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని ఆ పార్టీ నేత అధిర్ రంజన్ చౌధురి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పరువు నష్టం కేసులో కోర్టు తీర్పుతో రాహుల్‌ను లోక్‌సభకు అనర్హుడిగా ప్రకటించినంత వేగంగానే సభ్యత్వాన్ని కూడా తిరిగి పునరుద్ధరించాలని స్పీకర్ ఓం బిర్లాను కోరామన్నారు. ఇందుకు అవసరమైన పత్రాలను సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే శుక్రవారం రాత్రి అందజేశామని, శనివారం ఉదయం కూడా మరికొన్నిటిని ఆయనకు పంపించామని వివరించారు. సోమవారం లోక్‌సభ సమావేశం ప్రారంభమయ్యేటప్పటికి రాహుల్ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తారని ఆశిస్తున్నామన్నారు. పరువు నష్టం కేసులో రాహుల్‌కు సూరత్ సెషన్స్ కోర్టు శిక్ష విధించిన 26 గంటల్లోనే ఆయన్ను ఎంపీగా అనర్హుడిగా ప్రకటిస్తూ లోక్‌సభ నోటిఫికేషన్ ఇచ్చిందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ గుర్తు చేశారు. ఆ శిక్ష అన్యాయమంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పునకు కూడా 26 గంటలు గడిచాయన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చలో రాహుల్ పాల్గొంటారని ప్రభుత్వం భయపడుతోందా అని జైరాం రమేశ్ ప్రశ్నించారు.

నేపాల్ ప్రధానితో మోదీ చర్చలు

న్యూఢిల్లీ: ఇరు దేశాల మధ్య పరస్పర సహకారంపై నేపాల్ ప్రధాన మంత్రి పుష్ప కమల్ దహాల్ (ప్రచండ)తో భారత ప్రధాని మోదీ శనివారం చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య మైత్రి బంధాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టిసారించామని ఆ తర్వాత ప్రధాని మోదీ చెప్పారు. ఈ మేరకు శనివారం ఇద్దరు నేతలు కొంతసేపు ఫోన్‌లో సంభాషించుకున్నారు. 'మే 31 నుంచి జూన్ మూడో తేదీ వరకు భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని ప్రచండతో మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు' అని ఆ తర్వాత ఢిల్లీలోని ప్రధాని కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదలచేసింది. పొరుగు దేశం నేపాల్‌ను భారత్ చిరకాలంగా మిత్రదేశంగా పరిగణిస్తోంది.

లూనార్ ఆర్బిట్‌లోకి చంద్రయాన్-3

- చంద్రయాన్ ప్రయోగంలో విజయవంతంగా రెండో ఘట్టం పూర్తి
- ల్యాండర్ మాడ్యూల్‌ను చంద్రుడిపై దించడమే ఆఖరిఘట్టం



సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో) గత నెల 14న ప్రయోగించిన చంద్రయాన్–3 మిషన్‌ను శనివారం సాయంత్రం 7 గంటలకు లూనార్ ఆర్బిట్ (చంద్రుడి కక్ష్య) లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. చంద్రయాన్–3 ప్రయోగాన్ని మూడు ఘట్టాలుగా విభజించారు. ప్రయోగం మొదటిది కాగా, ఉపగ్రహాన్ని చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టడం రెండోది. ల్యాండర్ మాడ్యూల్‌ను చంద్రుడిపై దించడమే ఆఖరి ఘట్టం. ఈ నెల 1న ట్రాన్స్ ఇంజెక్షన్ అనే ఆపరేషన్ ద్వారా అయిదురోజుల పాటు భూ మధ్యంత కక్ష్య నుంచి ప్రయాణించి లూనార్ ఆర్బిట్‌లోకి విజయవంతంగా చేరువైంది. భూ మధ్యంతర కక్ష్యలో భూమి దగ్గరగా (పెరిజీ) భూమికి దూరంగా (అపోజీ) మధ్యన దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరిగే సమయంలో అయిదుసార్లు కక్ష్య దూరాన్ని పెంచిన విషయం తెలిసిందే. చంద్రుని కక్ష్యలో కూడా అయిదుసార్లు దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమిస్తూనే ఈ నెల 17 నాటికి చంద్రుడికి 100 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యలోకి దిగుతుంది. 23న ప్రొపల్షన్ మాడ్యూల్ చంద్రుడికి 30 కిలోమీటర్ల దగ్గరగా దిగి ల్యాండర్, రోవర్ మాడ్యూల్‌ను విడిచి పెడుతుంది. ఈ ఆపరేషన్‌తో ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు.

మళ్లీ మణిపూర్‌లో హింస

ముగ్గురిని హతమార్చిన మిలిటెంట్లు



ఇంఫాల్: జాతుల మధ్య వైరంతో రావణకాష్టంగా మారుతున్న మణిపూర్ రాష్ట్రంలో మళ్లీ ఘర్షణలు చెలరేగాయి. శుక్రవారం అర్ధరాత్రిదాటాకా బిష్ణుపూర్ జిల్లాలో ఓ వర్గం వారిపై జరిగిన దాడిలో తండ్రీకుమారుడు, మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. క్వాక్టా ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. రాత్రి గాఢ నిద్రలో ఉండగా ఆందోళనకారులు వీరిపై కాల్పులు జరిపి తర్వాత కత్తులతో నరికారు. చురాచాంద్‌పూర్ ప్రాంతం నుంచి వచ్చిన వారే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని పోలీసులు శనివారం తెలిపారు. తమ వారి మరణంతో ఆగ్రహించిన స్థానికులు ప్రతీకారం తీర్చుకునేందుకు చురాచాంద్‌పూర్‌కు బయల్దేరబోయారు. వీరిని భద్రతాబలగాలు అడ్డుకున్నాయి. అయితే దాడికి ప్రతీకారంగా ఉఖా తంపాక్ పట్టణంలో పలువురి ఇళ్లను నిరసనకారులు తగలబెట్టారు. శనివారం ఉదయం మిలిటెంట్లకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఒక పోలీసుసహా ముగ్గురికి బుల్లెట్ గాయాలయ్యాయి. మళ్లీ హింసాత్మక ఘటనలు పెరగడంతో కర్ఫ్యూ సడలింపు సమయాన్ని పాలనా యంత్రాంగం కుదించింది.

బంద్ ప్రశాంతం

మరోవైపు ఉద్రిక్త పరిస్థితులు, హింసాత్మక ఘటనలను నిరసిస్తూ శాంతి నెలకొనాలంటూ 27 శాసనసభ స్థానాల సమన్వయ కమిటీ ఇచ్చిన 24 గంటల సాధారణ బంద్ ఇంఫాల్ లోయలో జనజీవనాన్ని స్తంభింపజేసింది. శనివారం దాదాపు అన్ని ప్రాంతాల్లో వ్యాపారాలు, స్కూళలు మూతబడ్డాయి. అల్లర్లతో అవస్థలు పడుతున్న జనాన్ని మరింత ఇబ్బందిపెట్టడం మా ఉద్దేశం కాదు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ బంద్ అని సమన్వయ కమిటీ ఎల్.వినోద్ స్పష్టంచేశారు. కుకీ మిలిటెంట్ సంస్థలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య చాన్నాళ్ల తర్వాత చర్చలు పునరుద్ధరించబడిన తరుణంలో అల్లర్లు మొదలవడం గమనార్హం. మరోవైపు శాంతిస్థాపనకు చర్యలు చేపట్టాలని స్థానిక తెగల నేతల ఫోరం(ఐటీఎల్ఎఫ్) విజ్ఞప్తిచేసింది.

గ్రామాల బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానికి రూ.1 లక్ష కోట్లు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 6.4 లక్షల గ్రామాలను బ్రాడ్‌బ్యాండ్ ద్వారా అనుసంధానించే భారత్‌నెట్ ప్రాజెక్టు పనులు వేగం పుంజుకోనున్నాయి. ఇప్పటికే 1.94 లక్షల గ్రామాల్లో ఈ ఆప్టికల్ ఫైబర్ నెట్ అనుసంధానం పూర్తవ్వగా మొత్తంగా అన్ని గ్రామాలకు నెట్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన రూ.1.39 లక్షల కోట్ల నిధుల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మొదట నాలుగు జిల్లాల్లోని గ్రామాల అనుసంధానానికి ఉద్దేశించిన పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఈ ఫైబర్–టు–హోమ్ మోడల్‌ను తర్వాత వేర్వేరు రాష్ట్రాల్లోని 60వేల గ్రామాలకు విస్తరించారు. ప్రాజెక్టు ద్వారా 2.5 లక్షల ఉద్యోగాల సృష్టి సాధ్యమని ప్రభుత్వం భావిస్తోంది.

ఎట్టకేలకు గొన్సాల్వేజ్, ఫెరీరా విడుదల



ముంబై: ఎల్గార్ పరిషత్–మావోయిస్టులతో సంబంధాల కేసులో అరెస్టయి విచారణ ఖైదీగా సంవత్సరాల తరబడి జైలు జీవితం గడిపిన సామాజిక కార్యకర్తలు వెర్నాన్ గొన్సాల్వేజ్, అరుణ్ ఫెరీరాలు ఎట్టకేలకు జైలు నుంచి బెయిలుపై బయటికొచ్చారు. గత వారం వారికి బెయిల్ ఇస్తూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పునివ్వడం తెల్సిందే. శనివారం ప్రత్యేక కోర్టు సంబంధిత విడుదల పత్రాలను నవీ ముంబైలోని తలోజ కారాగారం అధికారులకు పంపడంతో వారం తర్వాత ఎట్టకేలకు వారు బయటికొచ్చారు. జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) దర్యాప్తు చేస్తూ ప్రత్యేక కోర్టు పరిశీలనలో ఉన్న ఈ కేసుకు సంబంధించి ఇప్పటిదాకా 16 మంది అరెస్టయ్యారు. గొన్సాల్వేజ్, అరుణ్‌తో కలిపి ఇప్పటిదాకా ఐదుగురు బెయిల్‌పై బయటికొచ్చారు. ఒక్కో నిందితుడు ఒక మొబైల్ వాడుకోవచ్చని, వారు ఉండే అడ్రస్ ఎన్ఐఏకు ఇవ్వాలని, సంబంధిత నిబంధనలు ఉల్లంఘిస్తే బెయిల్ రద్దు అవుతుందని ధర్మాసనం స్పష్టంచేసింది. విద్యావేత్త, కార్యకర్త ఆనంద్ తేల్‌తుంబ్డే, న్యాయవాది సుధా భరద్వాజ్‌లకు గతంలో సాధారణ బెయిల్ రాగా, అనారోగ్య కారణాలతో విప్లవ కవి వరవరరావు బెయిల్ సాధించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో జైలు నుంచి బయటికొచ్చిన కార్యకర్త గౌతమ్ నవ్‌లఖా ప్రస్తుతం గృహనిర్బంధంలో ఉన్నారు.

గృహ నిర్బంధంలో మెహబూబా

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దుకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఆందోళనలు జరగొచ్చన్న అనుమానాల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్తగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలను అదుపులోకి తీసుకుంది. పీడీపీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీని గృహ నిర్బంధంలో ఉంచింది. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులున్నాయంటూ సుప్రీంకోర్టుకు చెబుతున్న కేంద్రం.. ఇక్కడ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని మెహబూబా ట్వీట్ చేశారు. ఆర్టికల్ 370 రద్దుకు నాలుగేళ్లయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఉత్సవాలు జరుపుకోవాలని ప్రజలను కోరుతూ భారీ హోర్డింగులు ఏర్పాటు చేసిన ప్రభుత్వం..మరో వైపు ప్రజల నిజమైన ఆకాంక్షలను అణగదొక్కుతోందన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై విచారణ సమయంలో ఇలాంటి పరిణామాలను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టును ఆమె కోరారు. తాము శాంతియుతంగా నిర్వహించ తలపెట్టిన ర్యాలీకి పోలీసులు అనుమతివ్వలేదని పీడీపీ తెలిపింది. రాజ్‌భాగ్‌లో కొందరు పీడీపీ కార్యకర్తలు 'ఆగస్టు 5 బ్లాక్ డే'అనే ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. కాగా, శ్రీనగర్‌లోని పీడీపీ, నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫీస్‌లను పోలీసులు మూసివేశారు.

ఏజెంట్లుగా వ్యవహరించొద్దు

– హైకోర్టు సీజే విజయకుమార్ వ్యాఖ్య



సాక్షి, చెన్నై: ఏజెంట్లలా కాకుండా, పిటిషనర్లకు నమ్మకస్తులుగా న్యాయవాదులు వ్యవహరించాలని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విజయకుమార్ గంగాపూర్వాల పిలుపునిచ్చారు. సేలంలో కంబైన్డ్ కోర్టు ఆవరణలో రూ.59 కోట్లతో కొత్త భవనాల నిర్మాణ పనులకు శనివారం సీజే గంగాపూర్వాల శంకుస్థాపన చేశారు. సీజే మాట్లాడుతూ న్యాయం జరగడంలో జాప్యం నెలకుంటే, న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని వ్యాఖ్యలు చేశారు. కేసులను త్వరితగతిన ముగించడంలో న్యాయవాదులు చొరవ చూపించాలని హితవు పలికారు. ఏజెంట్లలా కాకుండా, పిటిషనర్లకు నమ్మకస్తులుగా న్యాయవాదులు మెలగాలని సూచించారు.

న్యూస్‌రీల్

ఫీజు వసూలు చేయొద్దు

• వైద్యవిద్యా డైరెక్టరేట్

సాక్షి, చెన్నై: ప్రభుత్వ 7.5 శాతం ప్రత్యేక కోటా పరిధిలో ఎంబీబీఎస్ సీట్లు దక్కించుకున్న విద్యార్థుల వద్ద ఎలాంటి ఫీజు వసూళ్లు చేయొద్దని కళాశాలలకు వైద్య విద్యా డైరెక్టరేట్ ఆదేశించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు శనివారం జారీ అయ్యాయి. రాష్ట్రంలో 36 ప్రభుత్వ వైద్య కళాశాలలు, రెండు దంత వైద్య, ఒక ఈఎస్ఐ కళాశాలలో 5,400 ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లు ఉన్న విషయం తెలిసిందే. ఈ సీట్ల కోసం నీట్ మార్కుల ఆధారంగా 40,193 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు అర్హత సాధించారు. తొలి విడత కౌన్సెలింగ్ ముగింపు దశలో ఉంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల కోసం స్థానిక కోటాగా ఉన్న 7.5 శాతం రిజర్వేషన్ సీట్ల కోసం ఈ ఏడాది 3,042 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అర్హత సాధించిన వారు 450 మంది వరకు ఉన్నారు. వీరికి ప్రస్తుతం ఆయా కళాశాలల్లో సీట్ల కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన అనుమతుల మంజూరు జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఆయా కళాశాలలకు వెళ్లే ఈ విద్యార్థుల వద్ద ఎలాంటి ఫీజు వసూలు చేయకూడదన్న ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రత్యేక కోటా పరిధిలో సీట్లు దక్కించుకున్న వారికి ఫీజుల బాధ్యత ప్రభుత్వం వద్ద ఉన్న దృష్ట్యా, విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదన్న ఆదేశాలను ముందే జారీ చేశారు. అలాగే, ప్రత్యేక కోటా పరిధిలో సీట్లు దక్కించుకున్న వారిలో పుదుమై పెన్ పథకం మేరకు నెలకు రూ.1000 నగదు సాయంకు అర్హులైన వారిని ఎంపిక చేసి జాబితాను పంపించాలని కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు

సంఖ్య తగ్గడంపై ఆరా!

• నివేదికకు కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు
• త్వరలో మార్పులకు అవకాశం



కేఎస్ అళగిరి

సాక్షి, చెన్నై: రాష్ట్రంలో కాంగ్రెస్ వాదుల సంఖ్య తగ్గుముఖంపై ఆ పార్టీ ఢిల్లీ పెద్దలు దృష్టిపెట్టారు. సమగ్ర నివేదికకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఆదేశించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలతో ఢిల్లీ వేదికగా శనివారం పార్టీ అధిష్టానం పెద్దల సమావేశం జరిగింది. ఇందులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ నేత రాహుల్‌గాంధీతో పాటు పలువురు రాష్ట్రంలోని పార్టీ పరిస్థితిపై సమీక్షించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కేఎస్ అళగిరి సమగ్ర వివరాలను పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. అయితే, రాష్ట్రంలో క్రమంగా కాంగ్రెస్ కేడర్ సంఖ్య తగ్గడం, ఓటు బ్యాంక్ సైతం తగ్గడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్ర నేతలను ఢిల్లీ పెద్దలు ప్రశ్నించినట్టు తెలిసింది. ఈ వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆదేశించడం గమనార్హం. రానున్న ఎన్నికల్లో పుదుచ్చేరితో పాటు తమిళనాడులో 40 స్థానాల కైవసం దిశగా కూటమి పార్టీలతో కలిసి ముందుకెళ్లాలని సూచించారు. తమిళనాడులోని ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చిస్తూ డీఎంకేతో మరింత సన్నిహితంగా మెలగాలని నేతలకు ఉపదేశించడం గమనార్హం. మూడున్నర గంటల పాటు జరిగిన సమావేశానంతరం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కేఎస్ అళగిరి మీడియాతో మాట్లాడుతూ తమ నేతలు పలు అంశాలపై చర్చించారన్నారు. కొత్త వ్యూహాల అమలుపై సూచనలు చేశారన్నారు. రాష్ట్రంలో పార్టీ పునర్ వ్యవస్థీకరణ దిశగా కార్యవర్గాలలో మార్పులు, కొత్త వారికి అవకాశాలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు విస్తృతం చేయాలని సూచించారని తెలిపారు.

చెట్టును ఢీకొని బస్సు బోల్తా

• 30 మందికి తీవ్రగాయాలు



బోల్తా పడిన బస్సు

వేలూరు: చెట్టును బస్సు ఢీకొని బోల్తాపడిన ఘటనలో 30 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన తిరువణ్ణామలై సమీపంలో చోటుచేసుకుంది. సేలం నుంచి ప్రయాణికులతో తిరువణ్ణామలై మీదుగా కాంచపురానికి శనివారం వేకువజామున నాలుగు గంటల సమయంలో ప్రభుత్వ బస్సు బయలుదేరింది. అత్తియాందల్ సమీపంలో వెళుతుండగా బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చింతచెట్టును ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురేష్, కండక్టర్ జనార్దన్ సహా 30 మందికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను తిరువణ్ణామలై ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. తిరువణ్ణామలై తాలుకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెప్పకాడులో రాష్ట్రపతి

• ఏనుగులకు ఆహారం పంపిణీ
• మావటిలు బొమ్మన్, బిల్లి దంపతులతో భేటీ
• నేడు చెన్నై వర్సిటీ స్నాతకోత్సవానికి హాజరు



రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న స్టాలిన్



ఏనుగుల సంరక్షణ కేంద్రంలో రాష్ట్రపతి ముర్ము

సాక్షి, చెన్నై: ముదుమలై అభయారణ్యంలోని తెప్పకాడును శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించారు. గంటపాటు ఈ అభయారణ్యంలో గడిపారు. సంరక్షణ కేంద్రంలోని ఏనుగులను ఆప్యాయంగా పలకరిస్తూ, తొండాలను చేతితో నిమురుతూ, ఆహారంగా చెరకును అందించారు. ది ఎలిఫెంట్ విస్పరర్స్ డాక్యుమెంటరీ ప్రపంచ గుర్తింపుగా ఆస్కార్ అవార్డును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ లఘు చిత్రం కోయంబత్తూరు జిల్లా ముదుమలై అభయారణ్యంలోని తెప్పకాడు ఏనుగుల సంరక్షణ కేంద్రంలో చిత్రీకరించారు. ఇక్కడి మావటీలు బొమ్మన్, బెల్లి దంపతులు గున్నఏనుగు సంరక్షకులుగా ఆ లఘు చిత్రంలో నటించారు. అటవీ ఏనుగులను మచ్చిక చేసుకునే విధం, మావటీల పనితీరును మెచ్చిన ప్రధాని నరేంద్రమోదీ ఏప్రిల్‌లో తెప్పకాడును సందర్శించారు. గంటన్నర పాటు అక్కడ ఆయన గడిపారు. ఈ పరిస్థితులలో గత నెల బొమ్మన్, బెల్లి దంపతులను రాష్ట్రపతి భవన్‌కు పిలిపించి రాష్ట్రపతి ముర్ము అభినందించారు. తెప్పకాడును సందర్శించాలని ఈసందర్భంగా ముర్మును బొమ్మన్, బెల్లి దంపతులు ఆహ్వానించారు.

తెప్పకాడు సందర్శన..

ఢిల్లీ నుంచి కర్ణాటక రాష్ట్రం మైసూర్ మీదుగా తెప్పకాడుకు రాష్ట్రపతి పర్యటనకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ముదుమలై అభయారణ్యం సమీపంలోని మసన కుడి వరకు మైసూర్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రాష్ట్రపతి పర్యటించారు. నాలుగు గంటల సమయంలో అక్కడకు చేరుకున్న ఆమెకు రాష్ట్ర మంత్రులు రామచంద్రన్, మదివేందన్‌తో పాటు అధికారులు ఆహ్వానం పలికారు. గిరిజన సంప్రదాయ పద్ధతులతో ఆమెకు అటవీ గ్రామాల ప్రజలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి గట్టి భద్రత నడుమ రోడ్డు మార్గంలో తెప్పకాడుకు రాష్ట్రపతి వెళ్లారు. గంటపాటు అక్కడే ఉన్నారు. తెప్పకాడులో 15 పెంపుడు ఏనుగులను రాష్ట్రపతి రాక కోసం సిద్ధం చేసి ఉంచారు. ఇందులో కృష్ణ, భామ, కామాక్షి, బొమ్మి సంతోష్ అనే ఏనుగులకు తన చేతులతో చెరకును రాష్ట్రపతి ఆహారంగా అందజేశారు. అనంతరం 28 మంది మావటీలతో సమావేశమయ్యారు. ఏనుగుల సంరక్షణ గురించి తెలుసుకున్నారు. అలాగే, మసన కుడిలో పట్టుబడ్డ పులి గురించి మావటి సురేష్ వద్ద అడిగి తెలుసుకున్నారు. మావటీలు అందరికి ఆమె కానుకలను అందజేశారు. అలాగే బొమ్మన్, బెల్లి దంపతులను పరామర్శించారు.

పిల్లలకు చాక్లెట్లు ..

తెప్పకాడు పర్యటన ముగించుకుని తిరుగు పయనంలో రాష్ట్రపతి తన కాన్వాయ్‌ను నిలుపుదల చేయించారు. మార్గమధ్యలో ఓ గ్రామంలో ప్రజలు తన కోసం వేచి ఉండడాన్ని చూసి కిందకు దిగి వచ్చి వారికి అభివాదం తెలిపారు. పిల్లలకు చాకెట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా 11 ఏళ్ల బాలిక తాను రూపొందించిన బుక్ ఆఫ్ మసన కుడి పుస్తకాన్ని రాష్ట్రపతికి అందజేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాకతో మసనకుడి నుంచి ముదుమలై, తెప్పకాడు వరకు పటిష్ట నిఘాతో పోలీసులు వ్యవహరించారు. ఆ పరిసరాల్లోని హోటళ్లను సైతం మూసివేశారు.




మావటిలతో మాట్లాడుతున్న ముర్ము

నేడు చెన్నైలో పర్యటన..

మసనకుడి నుంచి మైసూర్‌కు రాష్ట్రపతి వెళ్లారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రాత్రి ఏడు గంటల సమయంలో చెన్నైకు వచ్చారు. విమానాశ్రయంలో ఆమెకు గవర్నర్ ఆర్‌ఎన్ రవి, సీఎం ఎంకే స్టాలిన్, మంత్రులు దురైమురుగన్, ఉదయనిధి స్టాలిన్, స్పీకర్ అప్పావు స్వాగతం పలికారు. రాత్రి గిండి రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి బస చేశారు. ఆదివారం ఉదయం చెన్నై వర్సిటీలో జరిగే స్నాతకోత్సవంలో ఆమె పాల్గొంటారు. సాయంత్రం రాజ్‌భవన్‌లో జరిగే కార్యక్రమానికి హాజరుకానున్నారు. సోమవారం, మంగళవారాల్లో పుదుచ్చేరిలో పర్యటిస్తారు. రాష్ట్రపతి రాకతో చెన్నైలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

మనలో ఐక్యత ఏదీ?



జిల్లాల నేతలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్

• సమన్వయంతో పనిచేయండి
• జిల్లా కార్యదర్శులు, మంత్రులకు సీఎం హెచ్చరిక
• ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశం
• కలైంజ్ఞర్ శతజయంతి ఉత్సవాలు విస్తృతం
• బీజేపీ తీరుపై ఫైర్

సాక్షి,చెన్నై: మనలో ఐక్యత ఏదీ...వేదికలెక్కి ఆ గొడవలు ఏమిటి అని పార్టీ జిల్లాల కార్యదర్శులను, మంత్రులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ వేదికగా డీఎంకే అధ్యక్షుడు, సీఎం ఎంకే స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరూ సమష్టిగా, సమన్వయంతో పనిచేయాలని, ప్రజల్లోకి వెళ్లే విధంగా కలైంజ్ఞర్ శత జయంతి స్మారక కార్యక్రమాలు విస్తృతం చేయాలని ఆదేశించారు. డీఎంకే అధ్యక్షుడు, సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ వేదికగా శనివారం జిల్లాల కార్యదర్శులు, సీనియర్ నేతల సమావేశం జరిగింది. తేనాంపేటలోని అన్నా అరివాలయం నుంచి స్టాలిన్ సమావేశమయ్యారు. డీఎంకే పార్టీ పరంగా ఉన్న 72 జిల్లాల కార్యాలయాల నుంచి ఆయా జిల్లాల కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శి దురైమురుగన్, సీనియర్ నేతలు నెహ్రూ, టీఆర్ బాలు తమ తమ కార్యాలయాల నుంచి సమావేశంలో అధ్యక్షుడితో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు, చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు, దివంగత నేత కరుణానిధి శత జయంతి ఉత్సవాల నిర్వహణ, ఈనెల 7న ఐదో వర్ధంతి కార్యక్రమం అంశాలను సమావేశంలో చర్చించారు. ప్రధానంగా పార్టీ బలోపేతంపై వ్యాఖ్యలు చేసే సమయంలో సీఎం స్టాలిన్ కొందరు నేతలపై అసహనం వ్యక్తం చేయడం గమనార్హం.

ఐక్యత అవశ్యం..

పార్టీ జిల్లాల కార్యదర్శులు పలువురిని ఉద్దేశించి స్టాలిన్ తీవ్ర అసహనంతో వ్యాఖ్యలు చేసినట్టు తెలిసింది. ఆ మేరకు పార్టీ అంటే కేడర్ మొదలు పైస్థాయిలో ఉన్న అందరికీ సమానం అని, అయితే, కొన్నిచోట్ల ఆ సమానత్వం కనిపించడం లేదన్న ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల వేదికలపై ఆ గొడవలు ఏమిటని ప్రశ్నిస్తూ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం దిశగా అందరూ సమష్టిగా, సమన్వయంతో ముందుకెళ్లాలని, నేతల్లో ఐక్యమత్యం కీలకం అని హెచ్చరించారు. దక్షిణ తమిళనాడులో జరగనున్న బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌ల శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలను ప్రస్తావిస్తూ అన్ని కార్యక్రమాలు సమన్వయంగా జరగాలని, ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లే కార్యక్రమాలు విస్తృతం చేయాలని నేతలకు సూచించారు.

వారికి చావో రేవో..

రానున్న లోక్‌సభ ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ బీజేపీపై సీఎం విరుచుకు పడుతూ వ్యాఖ్యలు చేశారు. ఆ మేరకు 'ఈ ఎన్నికలు వాళ్లకు చావో రేవో' సమస్య. ఎంతకైనా దిగ జారుతారు. ఏ మాత్రం తగ్గరు...బెదిరింపులు, దాడులకు భయపడవద్దు' అని ఉపదేశం చేశారు. వాళ్లు మళ్లీ అధికారంలోకి వస్తే తమిళనాడును టార్గెట్ చేస్తారని, ఈ రాష్ట్రం అన్నది లేకుండా చేస్తారని హెచ్చరించారు. అధికారంలోకి ఎవరు రావాలో అన్నది ముఖ్యం కాదని, ఎవరు రాకూడదో అన్నదే కీలకం అని వ్యాఖ్యలు చేశారు. ఈ దృష్ట్యా, రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నేతలు తమ మధ్య ఉన్న వివాదాలు, విభేధాలను పక్కన పెట్టి, పార్టీ బలోపేతం దిశగా నిర్మాణాత్మక కార్యక్రమాలు విస్తృతం చేయాలని, కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు విస్తృతం కావాలని, అర్హులైన వారికి పథకాలు దరి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఎన్నికల కదన రంగంలో తమిళనాడుతో పాటు పుదుచ్చేరిలో క్లీన్ స్వీప్ దిశగా ప్రతి కేడర్ దూసుకెళ్లాలని ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సమావేశం అనంతరం సీఎం స్టాలిన్ ఓ ట్వీట్ చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను ఉద్దేశించి ఇందులో వ్యాఖ్యలు చేశారు. హిందీ, హిందీ అంటూ బలవంతంగా రుద్దే విధంగా ప్రయత్నాలు చేస్తే, తమిళనాడులో మరో భాషోద్యమానికి పరిస్థితులు తప్పవని హెచ్చరించారు.

జిల్లాల వారీగా విజయ్ న్యాయ సలహా కేంద్రాలు



విజయ్

తమిళసినిమా: నటుడు విజయ్ రాజకీయ రంగప్రవేశంపై ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అందుకు కారణం ఆయన ఆలోచనలు, చేస్తున్న వ్యాఖ్యలు, నిర్వహిస్తున్న కార్యక్రమాలే. విజయ్ తన అభిమాన సంఘం ద్వారా చాలాకాలంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల రాష్ట్రంలోని జిల్లాకు ముగ్గురు చొప్పున 10వ తరగతి, ప్లస్‌టూలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు, విజయ్ తన పనైయూర్‌లోని కార్యాలయానికి పిలిపించి ధ్రువపత్రాలను ప్రోత్సాహంగా అవార్డులను అందించారు. అదే విధంగా విజయ్ తన అభిమాన సంఘాల ద్వారా నిరక్షరాస్యతను తొలగించే విధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాయంకాలం విద్యా తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పలువురు విద్యను నేర్చుకోవాలన్న ఆసక్తితో తరగతులకు హాజరవుతున్నారని సంఘం కార్యదర్శి బుస్సీ పేర్కొన్నారు. కాగా శనివారం ఉదయం విజయ్ మక్కళ్ సంఘంకు చెందిన న్యాయవాద విభాగంతో సమావేశం అయ్యారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 350 మందికి పైగా న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు ముఖ్యంగా రాష్ట్రంలోని జిల్లాకు ఒకటి చొప్పున ఉచిత న్యాయ సలహాల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత ప్రతి నియోజకవర్గంలోనూ ఈ న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సంఘం కార్యదర్శి బుస్సీ మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న విజయ్ చెన్నైకి తిరిగి రాగానే వచ్చే వారం మద్రాసు హైకోర్టు సమీపంలో విజయ్ సంఘ ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

సెంథిల్‌కు చెందిన 60 ఆస్తులు సీజ్

• రూ.22 లక్షలు లభ్యం
• 16 లక్షలు విలువగల వస్తువులు కూడా

సాక్షి, చెన్నై: మంత్రి సెంథిల్ బాలాజీకి సంబంధించిన ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో లభించిన 60 దస్తావేజుల ఆస్తులను సీజ్ చేశారు. లెక్కలోకి రాని నగదు, నగలను సీజ్ చేశారు. మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన పుళల్‌జైల్లో ఉన్నారు. అయితే, ఆయన్ను టార్గెట్ చేసి నెల రోజులుగా ఈడీ తరచూ కరూర్, కోయంబత్తూరు, నామక్కల్, ఈరోడ్‌లలో సోదాలు జరుపుతూ వచ్చిన విషయం తెలిసిందే. సెంథిల్ సన్నిహితులు, బంధువులు, స్నేహితుల నివాసాలు, కార్యాలయాలలో శుక్రవారం వరకు సోదాలు జరిగాయి. తమకు లభించిన ఆధారాలు, వివరాల మేరకు ఈ సోదాలను ఈడీ కొనసాగిస్తోంది. ఈ పరిస్థితులలో ఇప్పటివరకు జరిగిన సోదాల్లో లభించిన ఆస్తుల వివరాలను ఈడీ తన ట్వీట్‌లో ప్రకటించింది. ఆమేరకు 60 ఆస్తులను గుర్తించినట్టు, ఇందుకు సంబంధించిన దస్తావేజులు సీజ్ చేసినట్టు ప్రకటించారు. అలాగే లెక్కలోకిరాని రూ. 22 లక్షల నగదు, రూ.16.6లక్షలు విలువగల వస్తువులు బయటపడ్డట్టు వివరించారు. వీటి ఆధారంగా సెంథిల్‌ను టార్గెట్ చేయబోతున్నారు. పుళల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన్ను ఎలాగైనా తమ కస్టడీకి తీసుకుని విచారించేందుకు వ్యూహాలకు ఈడీ పదును పెట్టి ఉండడం గమనార్హం.

కేంద్రం చేతిలో రాష్ట్ర హోదా!

• నేనైతే సంతకం పెట్టాను
• ఎల్జీ తమిళిసై వ్యాఖ్య



తమిళిసై సౌందరరాజన్

సాక్షి, చెన్నై : కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కేంద్రం చేతిలో ఉందని లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. తన వద్దకు నివేదిక రాగానే, పరిశీలించిన సంతకం పెట్టినట్టు వివరించారు. పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించాలన్న డిమాండ్ మార్మోగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల అసెంబ్లీలో బీజేపీ మిత్రపక్షం ఎన్ఆర్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర హోదాకోసం తీర్మానం చేసింది. దీనిని రాజ్‌నివాస్‌కు పంపించారు. అయితే, దీనిని ఎల్జీ తమిళిసై సౌందరరాజన్ తుంగలో తొక్కేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఇందుకు సమాధానం ఇస్తూ ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించాలని కోరుతూ మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం తీర్మానం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ తీర్మాన నివేదిక తనకు జూలై 22న అందినట్టు పేర్కొన్నారు. మరుసటిరోజే తాను పరిశీలించి సంతకం కూడా చేశానని, అదే రోజున కేంద్రం అనుమతి కోరుతూ ఢిల్లీకి పంపించినట్టు వివరించారు. నిబంధనల పరంగా ఇందులోని అంశాలను కేంద్ర ప్రభుత్వం, హోంశాఖ పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. తన వరకు రాష్ట్ర హోదా ఫైల్‌లో సంతకం పెట్టానని, అమల్లోకి రావాలంటే కేంద్ర హోంశాఖ నుంచి ఆదేశాలు వెలువడాల్సి ఉంటుందన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని సూచించారు.

ఎస్ఐ బైక్ ఢీకొని కానిస్టేబుల్ మృతి

అన్నానగర్: తంజావూరులో ఎస్ఐ బైక్ ఢీకొని కానిస్టేబుల్ మృతిచెందాడు. తిరువారూరు జిల్లా వడువూరుకు చెందిన పళనివేల్ (39) తంజావూరు జిల్లా మేలటూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదార మంగళంలో వాహన తనిఖీలు చేస్తున్నారు. ఈక్రమంలో తంజావూరులో ప్రొహిబిషన్ ఎస్ఐగా పనిచేస్తున్న రామనాథ బైక్‌పై వస్తూ హఠాత్తుగా కానిస్టేబుల్‌ను ఢీకొన్నాడు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. మేలటూరు పోలీసులు పళనివేల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తంజావూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య సత్య (32), కుమారులు సాయిప్రసాద్(9), బద్రీనాథ్ (7) ఉన్నారు.

బస్సు ఢీకొని దంపతులు దుర్మరణం

అన్నానగర్: బైక్‌ను బస్సు ఢీకొన్న ఘటనలో దంపతులు దుర్మరణం పాలయ్యారు. విల్లుపురం జిల్లా వలవనూరు ప్రాంతానికి చెందిన సుబ్రమణి (55). ఇతని భార్య సుందరి (50). మరక్కాణం సమీపంలోని ఆలత్తూర్ గ్రామంలోని కులదైవం ఆలయానికి పూజలు చేసేందుకు శుక్రవారం బైకులో బయలుదేరారు. అక్కడ దర్శనం చేసుకుని రాత్రి బైకులో ఇంటికి తిరిగి వెళుతున్నారు. మరక్కాణం ఈస్ట్ బీచ్‌రోడ్డు సమీపంలోని ఓ ప్రైవేట్ పెట్రోల్ బంకు సమీపంలో వెళుతుండగా పుదువై నుంచి చెన్నై వెళ్తున్న తమిళనాడు ప్రభుత్వ బస్సు బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరు మృతిచెందారు.

ఆదిత్య నల్లూరులో పురావస్తు మ్యూజియం

• పనులకు నిర్మలా సీతారామన్ శంకుస్థాపన
• రాజకీయాలు మాట్లాడతా



శంకుస్థాపన చేస్తున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీ కనిమొళి



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నిర్మలా సీతారామన్, కనిమొళి

సాక్షి, చెన్నై: తూత్తుకుడి జిల్లా ఆదిత్య నల్లూరులో అంతర్జాతీయ ప్రమాణాలతో పురావస్తు మ్యూజియం ఏర్పాటు కానుంది. ఈ పనులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం శంకుస్థాపన చేశారు. తూత్తుకుడి జిల్లా ఆదిత్య నల్లూరు పరిసరాలలో జరుగుతున్న పురావస్తు పరిశోధనల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక్కడ జరుగుతున్న తవ్వకాలలో వందకు పైగా వివిధ పురాతన వస్తువులు బయటపడ్డాయి. వీటిని ప్రస్తుతం భద్రపరిచారు. వీటన్నింటిని భావితరాల దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో ఆదిత్యనల్లూరు – శ్రీవైంకుతం ప్రధాన మార్గంలో ఐదెకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో బ్రహ్మాండ మ్యూజియం నిర్మాణానికి చర్యలు చేపట్టారు.

రాజకీయాలు మాట్లాడతా..

ఆదిత్య నల్లూరులోని పరంబు పరిధిలో జరిగిన కార్యక్రమంలో మ్యూజియం నిర్మాణ పనులకు నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. అక్కడి పురాతన వస్తువులను ఆమె వీక్షించారు. ఈసందర్భంగా డీఎంకే ఎంపీ కనిమొళితో కలిసి అన్ని రకాల వస్తువుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ తవ్వకాల్లో బయటపడ్డ వస్తువుల వివరాలతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. మత్స్యశాఖమంత్రి అనిత ఆర్ రాధాకృష్ణన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విదేశాలలోని పురాతన వస్తువులను ఇక్కడకు తీసుకొచ్చి ఈ మ్యూజియంలో కొలువుదీర్చేందుకు చర్యలు తీసుకుంటామని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు చేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ తాను ఇక్కడ రాజకీయాలు మాట్లాడకూడదనుకున్నానని, అయితే, పార్లమెంట్ వేదికగా రాజకీయాలు చేస్తున్నప్పుడు తాను కూడా రాజకీయాలు మాట్లాడతానని వ్యాఖ్యానించారు. యూపీఏ హయాంలో మణిపూర్‌లో తాజాగా జరుగుతున్న పరిణామాలు వెలుగులోకి వస్తే, పట్టించుకోని అప్పటి పాలకులు, ఇప్పుడేమో రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మూడు రోజులు సంఘటన జరిగిన ప్రాంతాల్లో పర్యటించి వచ్చారని, శిబిరాలలో ఉన్న వారితో మాట్లాడారని పేర్కొన్నారు. అక్కడ జరిగిన పరిణామాలను పార్లమెంట్‌లో చెప్పేందుకు అమిత్‌షా సిద్ధంగా ఉన్నారని, అయితే, ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడం శోచనీయమని విమర్శించారు.

గంగై కొండ చోళవరంలో..

అరియలూరు జిల్లా గంగై కొండ చోళవరంలో మరో మ్యూజియం ఏర్పాటు కానుంది. ఈ పనులకు స్థల సేకరణను శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు, రవాణాశాఖా మంత్రి శివశంకర్ పరిశీలించారు. రాజేంద్ర చోళుడి వైభవాన్ని చాటే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఇక్కడ మ్యూజియం ఏర్పాటు చేస్తామని తంగం తెన్నరసు తెలిపారు. రెండు స్థలాలను పరిశీలించామని ఇందులో ఒకటి ఎంపిక చేస్తామని, త్వరలో పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు.

12 నుంచి ఈశా అవుట్ రీచ్ క్రీడోత్సవాలు

తిరువొత్తియూరు: ఈశా అవుట్ రీచ్ సంస్థ పేరుతో గ్రామీణ క్రీడోత్సవాలు జరగనున్నాయి. ఇందులో పాల్గొనే వారు 10వ తేదీలోపు దరఖాస్తుచేయాలి. ఈశా అవుట్ రీచ్ సంస్థ గ్రామోత్సవం అనే గ్రామీణ ఉత్సవాలు ఈనెల 12న ప్రారంభంకానున్నాయి. కోఆర్డినేటర్ స్వామి నగుజా విలేకర్లతో మాట్లాడుతూ క్రీడా పోటీల ద్వారా గ్రామీణ ప్రజల దైనందిన జీవితంలో ఉత్సాహం, తాజాదనాన్ని పెంపొందించడమే ఈశా గ్రామోత్సవ్ ప్రాథమిక లక్ష్యమని తెలిపారు. ఇందులో వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, పోటీలు వంటి నాలుగు విభాగాలు ఉంటాయి. 25 వేలకు పైగా గ్రామాల నుంచి 60 వేల మందికి పైగా క్రీడాకారులు మైదానంలో వీక్షించనున్నారు. ఫైనల్స్ విజేతలకు రూ.5 లక్షలు, రూ.2 లక్షలు ప్రైజ్ మనీ అందజేయనున్నారు. పోటీలు తమిళనాడులో ఈనెల 12 నుంచి జరగనున్నాయని, సెప్టెంబర్ 23 ఫైనల్ మ్యాచ్తో ముగుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలు కోయంబత్తూరులోని ప్రసిద్ధ ఆదియోగి విగ్రహం ముందు జరుగుతాయని ఆయన చెప్పారు. క్రీడా బృందాలు 10వ తేదీలోపు నమోదు చేసుకోవచ్చని, మరిన్ని వివరాల కోసం 8300030999 నంబర్‌ను సంప్రదించగలరని ఆయన ఈసందర్భంగా వెల్లడించారు.

క్లుప్తంగా

వైద్య పరిశోధనల విస్తరణకు ప్రణాళిక

సాక్షి,చెన్నై: చెన్నైలో పురాతన పరిశోధన కేంద్రంగా ఉన్న హ్యామైన్ డయాగ్నోస్టిక్స్‌ను గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా విస్తరణ ప్రణాళికను సిద్ధం చేసింది. శనివారం స్థానికంగా ఈ వివరాలను ఆ డయాగ్నోస్టిక్స్ డైరెక్టర్ ఐరావతం రమేష్ , హ్యామైన్ హెల్త్ టెక్ డైరెక్టర్ అరుజన్ మీడియాకు వివరించారు. గత 50 ఏళ్లుగా స్వతంత్ర హోదాతో తమ సేవలు చెన్నైతో పాటు పలు నగరాల్లో జరుగుతున్నట్టు వివరించారు. ల్యాబ్, పరిశోధనలను మరింత విస్తృతం చేయడంలో భాగంగా టైర్ 2, 3 జిల్లాలోనూ సేవలను అందించబోతున్నామన్నారు. ఇందులో భాగంగా 75 ఫ్రాంచైజ్ కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాడానికి చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. గోల్డెన్ జూబ్లీలో భాగంగా వినియోగ దారులకు ప్రత్యేక ప్యాకేజీలతో ఆరోగ్య పరిశోధనలపై దృష్టి పెట్టామన్నారు.

వేదారణ్యంలో జోరుగా ఉప్పు ఉత్పత్తి

తిరువొత్తియూరు: నాగై జిల్లా వేదారణ్యంలో ఉప్పు ఉత్పత్తిని వేగవంతం చేశారు. అగస్తియన్ పల్లి, కరినల్ వయల్, కొడియక్కాడు ప్రాంతాల్లో 9 వేల ఎకరాల్లో ఉప్పును ఉత్పత్తి చేస్తున్నారు. వేదారణ్యంలో సంవత్సరానికి 6 లక్షల మెట్రిక్ టన్నుల ఉప్పు ఉత్పత్తి జరుగుతోంది. రెండు నెలలుగా వర్షాల కారణంగా అడ్డంకులు ఏర్పడ్డాయి. వారం నుచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉప్పు ఉత్పత్తిని పూర్తిస్థాయిలో చేస్తున్నారు. పగలు రాత్రి కార్మికులు శ్రమిస్తున్నారు. ఇక్కడ ఉత్పత్తి చేసే ఉప్పును రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటారు.

మహిళా పోలీస్‌కు లైంగిక వేధింపులు

తిరువొత్తియూరు: మహిళా పోలీస్‌ను లైంగికంగా వేధించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. చెన్నై వలసరవాక్కం సమీపంలో రామాపురం–తిరువళ్లువర్ రోడ్డుకు చెందిన కన్నన్ (48) కార్ మెకానిక్. శుక్రవారం రాత్రి ఆ ప్రాంతంలో ఉన్న అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అగ్నిగుండ మహోత్సవం జరిగింది. రామాపురం పోలీస్‌స్టేషన్ నుంచి మహిళా పోలీసులు భద్రత కోసం వచ్చారు. ఆలయంలో భద్రతా విధులు నిర్వహిస్తున్న మహిళా ఇన్‌స్పెక్టర్‌కు కన్నన్ లైంగిక వేధింపులు ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై రాయల్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి శనివారం ఉదయం కన్నన్‌ను అరెస్టు చేశారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

• వీఐటీ చాన్స్‌లర్ విశ్వనాథన్



విద్యార్థులకు వీఐటీ అనుమతి పత్రాన్ని అందజేస్తున్న విశ్వనాథన్

వేలూరు: విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని వీఐటీ చాన్స్‌లర్ విశ్వనాథన్ తెలిపారు. వేలూరు వీఐటీ యూనివర్సిటీ ఆవరణలోని చెన్నారెడ్డి ఆడిటోరియంలో వీఐటీ స్టార్స్ దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో చాన్సలర్ మాట్లాడుతూ వీఐటీలో గత ఆరేళ్లుగా స్టార్స్ దినోత్సవం జరుపుతున్నామన్నారు. ఈ పథకం ఇప్పటివరకు ఏడు వేల మంది విద్యార్థులకు మొత్తం రూ.8.50 కోట్ల వ్యయం ఖర్చు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే రానున్న రోజుల్లో జీవితం బాగుండదని పలువురు అనుకుంటారని అయితే వీటిని వీఐటీలోని స్టార్స్ విద్యార్థులు మార్చు చేశారన్నారు. ఇందుకు కారణం వీఐటీలో స్టార్స్ పథకం కింద చదివిన విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు సంస్థల్లో పనిచేస్తున్నారన్నారు. విద్యకు, ఆరోగ్యానికి ప్రభుత్వం అధికంగా ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వీఐటీలోని స్టార్స్ పథకం తమిళనాడుతో పాటు ఆంధ్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లోను అమలు చేస్తున్నామన్నారు. తమిళనాడు పాఠశాల విద్యా డైరెక్టర్ హరిఒలి మాట్లాడుతూ గత ఐదేళ్లలో 32 వేల మంది టీచర్లను ఎంపిక చేశామన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలంటే పాఠ్యాంశాలు సరిపోదని పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. డీసీఎస్ సంస్థ హెచ్ఆర్ కేఎం సుశీంద్రన్, వైస్ చాన్స్‌లర్ రాంబాబు కోడాలి, స్టార్స్ పథకం ఆర్గనైజర్ మీనాక్షి, రిజిస్టార్ జయభారతి పాల్గొన్నారు.

మైమరిపిస్తున్న మండల ఆర్ట్ ప్రదర్శన


ప్రారంభోత్సవంలో నిర్వాహకులు

కొరుక్కుపేట: వరాజ్ ఆర్ట్ ఆధ్వర్యంలో 'సర్వం' పేరిట 3వ ఎడిషన్ మండల ఆర్ట్ ప్రదర్శన చెన్నై నుంగంబాక్కం స్టెర్లింగ్ రోడ్డులోని ఆర్ట్ హౌస్ వేదికగా ఏర్పాటు చేశారు. వరాజ్ ఆర్ట్ నిర్వాహకులు, ఆర్ట్ థెరపిస్ట్ వరలక్ష్మితో పాటు చిత్రకారిణి హరిణి కార్తికేయన్ నేతృత్వంలో శనివారం నుంచి ఏర్పాటు అయిన ఈ ప్రదర్శనలో పలు రకాల వైవిధ్యభరితమైన మండల ఆర్ట్‌లను కొలువుదీర్చారు. ప్రత్యేకించి ఆర్ట్ థెరపిస్ట్ వరలక్ష్ శిష్యులు మణిమాలరావు, జయశ్రీ సురేష్‌ల కుంచెల నుంచి జాలువారిన కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రఖ్యాత చిత్రకారులు కేశవ్, గాయకులు టీఆర్ మహాలింగం మనమరాలు డాక్టర్ ప్రభా గురుమూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అజంతా గ్రూప్ అధినేత అజంతా డాక్టర్ కే.శంకర రావు, విజయలక్ష్మి, టామ్స్ వ్యవస్థాపకులు గొల్లపల్లి ఇజ్రాయేల్ పాల్గొన్నారు. మాస్టర్ అనిరుధ్ రామ్‌కుమార్ పాటలను అలపించి ఆకట్టుకున్నాడు. ఈ నెల 7వ తేదీ వరకు ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు


తిరుత్తణిలో స్వీట్లు పంచుతున్న కాంగ్రెస్ శ్రేణులు

తిరుత్తణి: రాహుల్‌గాంధీపై పరువునష్టం కేసుకు సంబంధించి రెండేళ్ల జైలు శిక్షను నిలుపుదల చేస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. తిరుత్తణి కమల థియేటర్ కూడలి వద్ద తిరువళ్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా కార్యదర్శి త్యాగరాజన్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, ప్రయాణికులకు స్వీట్లు పంచిపెట్టారు. సంబరాల్లో పార్టీ శ్రేణులు మురుగన్, పార్తిబన్, మల్లయ్యన్, అన్బు, రాశి రాజేంద్రన్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గాయత్రి పాల్గొన్నారు. అదేవిధంగా అమ్మయార్‌కుప్పం బస్టాండులో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పళ్లిపట్టు గాంధీ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టి సందడి చేశారు.

రెండేళ్లలో రూ.500 కోట్ల సాయం

కొరుక్కుపేట: ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే రెండేళ్ల పాలనలో భవన నిర్మాణ కార్మికులకు రూ.500 కోట్ల సాయం అందించామని రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ పొన్‌కుమార్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. నమోదైన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల సాయం ఆలస్యం చేయకుండా అందజేయాలని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశించారని తెలిపారు. న్అందుకనుగుణంగా నమోదైన భవన నిర్మాణ కార్మికుల ఫిర్యాదులను విని పరిష్కారానికి ప్రతి జిల్లాలో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడారంగంలో జాతీయ స్థాయి సాధించిన భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు రూ.25 వేలు, అంతర్జాతీయ స్థాయిలో సాధించిన భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు రూ.50 వేలు అందజేస్తారన్నారు. సొంత ఇళ్లు లేని భవన నిర్మాణ కార్మికులకు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.4 లక్షలు అందించే కొత్త పథకానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపి ప్రస్తుతం అమలు చేస్తున్నారని తెలిపారు. క్యాన్సర్, పక్షవాతం, కిడ్నీ సమస్యలు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న కార్మికులకు నెలకు రూ.1000 ప్రత్యేక పథకం అమలు చేశారని చెప్పారు. రెండేళ్ల పాలనలో 40 లక్షల మంది కార్మికులు కొత్తగా బోర్డులో నమోదు చేశారని తెలిపారు.

మురుగునీరు తొలగించాలని రాస్తారోకో


రోడ్డుపై మురుగునీరు

కొరుక్కుపేట: వీధుల్లో మురుగునీరు తొలగించాలని ప్రజలు రాస్తారోకో చేశారు. చెన్నై కార్పొరేషన్ పరిధిలోని 76వ వార్డులోని కేఎం గార్డెన్ జంక్షన్, పెరంబూర్ బ్యారక్స్ రోడ్డు, పులియంతోప్పు సమీపంలో కాలువ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గత రాత్రి పనులు జరుగుతుండగా ఆ ప్రాంతంలో మురుగునీటి పైపు పగిలిపోవడంతో పంపింగ్ స్టేషన్‌కు వెళ్లే మురుగునీరు రోడ్డుపైనే నిలిచిపోయింది. ఈ పరిస్థితిలో కేఎం గార్డెన్ 1వ వీధి నుంచి ఐదు వీధుల్లో మురుగునీరు బయటకు రావడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఆగ్రహించిన స్థానికులు శనివారం ఉదయం 7 గంటలకు పెరంబూర్ బ్యారక్స్ రోడ్‌లో మురుగునీరు తొలగించాలని రాస్తారోకో చేశారు. సమాచారం అందుకున్న పులియంతోపు పోలీసులు వాహనాలను దారిమళ్లించి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

టాస్మాక్ దుకాణాలు కంప్యూటరైజేషన్‌కు నిర్ణయం

తిరువొత్తియూరు: టాస్మాక్ దుకాణాల్లో జరిగే అవినీతిని అరికట్టడానికి 4829 టాస్మాక్ దుకాణాలను కంప్యూటరైజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంస్థకు టెండర్ జారీ చేశారు. రాష్ట్రంలోని పలు టాస్మాక్ దుకాణాల్లో అవినీతి జరుగుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అధిక ధరకు విక్రయించడం, విదేశీ సరుకు, నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మద్యం రవాణా, విక్రయాలు మొత్తం బార్‌కోట్ విధానంలో చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు మద్యం బాటిల్‌పై బార్‌కోడ్ ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల ఏయే దుకాణాల్లో ఎంత మోతుదాలో విక్రయాలు జరిగాయే తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఎంత నగదు వసూలైందనే విషయం తెలయనుంది. ఈ విధానం అమలు చేయడానికి ప్రభుత్వ రైల్ డెల్ సంస్థకు అప్పగించినట్లు తెలిసింది. రూ.294 కోట్లతో ఈ పనులు చేపట్టేందుకు కొత్త సాఫ్ట్‌వేర్ తయారు చేస్తున్నారు.

తూత్తుకుడి కేథడ్రల్ చర్చి ఫెస్టివల్

తూత్తుకుడి పనిమయ మాత ఆలయం రథోత్సవం కోలాహలంగా జరిగింది. శనివారం ఉదయం జరిగిన రథోత్సవంలో లక్షమందికి పైగా భక్తులు పాల్గొని మేరీమాతను ప్రార్థించారు. తూత్తుకుడి పనిమయ మాత ఆలయంలో గత నెల 27న వేడుకలను ప్రారంభించారు. 10 రోజులు పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చివరి రోజు శనివారం ధ్వజావరోహణం, ప్రార్థనలతో ఊరేగింపు, రథోత్సవం జరిగింది. అడుగడుగునా క్రీస్తు పాటలను ఆలపిస్తూ ముందుకు సాగారు. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు పాల్గొని అన్నదానాలు చేశారు. భద్రత కోసం 2 వేల మంది పోలీసులను మోహరించారు. -కొరుక్కుపేట



చిత్ర నిర్మాణ రంగంలోకి ఎస్‌కేఎం సినిమాస్


ఎస్‌కేఎం సినిమాస్ ప్రారంభోత్సవంలో సినీ ప్రముఖులు

తమిళసినిమా: ఎస్‌కేఎం సినిమాస్ చిత్ర నిర్మాణ రంగంలోకి ప్రవేశించింది. దీనికి సంబంధించిన పూజాకార్యక్రమాలను శుక్రవారం స్థానిక సాలిగ్రామంలోని ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నిర్మాత కలైపులి ఎస్ థాను నవ నిర్మాతకు శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ఈ చిత్ర నిర్మాణంలో ఖర్చులు తగ్గించడానికి తాను తగిన సలహాలు ఇస్తానని పేర్కొన్నారు. కాగా నూతన దర్శకులకు అవకాశం కల్పించాలన్న సదుద్దేశంతో ప్రారంభించిన తమ సంస్థలో మంచి కథాబలం ఉన్న వైవిధ్య భరిత చిత్రాలకు విలువనిస్తామని ఎస్‌కేఎం సినిమాస్ సంస్థ అధినేత పేర్కొన్నారు. అందులోభాగంగా మొదటి ప్రయత్నంగా విజయ్ ఆనందం పరిచయం చేస్తూ చిత్రాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. ఈయన నాళైయ ఇయక్క ఉనర్‌గళ్ పోటీల్లో పాల్గొని ప్రశంసలు పొందిన దర్శకుడని పలు షార్ట్ ఫిలిమ్స్ రూపొందించారని చెప్పారు. అయితే ఏ దర్శకుడి వద్ద పనిచేయని విజయ్ ఆనందన్ సినిమాపై ఆసక్తితో సినిమా గురించి నేర్చుకున్నారని చెప్పారు. ఆయన్ని తమ సంస్థ ద్వారా దర్శకుడిగా కోలీవుడ్‌కు పరిచయం చేస్తున్నట్లు చెప్పారు. ఇది ఉత్తర చెన్నై నేపథ్యంలో సాగే గ్యాంగ్స్ కథాచిత్రంగా ఉంటుందన్నారు దీనికి ఇరండామ్ ఉలగప్పోరిన్ కడైసీ గుండు, పోతునూర్ తపాల్ నిలయం, నక్షత్రం నగర్గిరదు చిత్రాలకు పనిచేసిన తెంబా సంగీతాన్ని, ఆరీ ఛాయా గ్రహణం అందిస్తున్నట్లు తెలిపారు. ఐదుగురు యువకులు ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఇందులో ఒక ప్రముఖ నటి నాయకిగా నటించనున్నారని చెప్పారు.

కోలీవుడ్ టాక్స్

తలైవా @170


రజనీకాంత్

తమిళసినిమా: రజనీకాంత్ ఈ పేరే క్రేజ్‌కు బ్రాండ్ అంబాసిడర్. వయసు పెరుగుతున్నా ఏ మాత్రం తగ్గని క్రేజ్, స్టైల్ ఈయన సొంతం. ప్రస్తుతం 169 నాటౌట్ గా నిలిచిన రజనీకాంత్ 170వ చిత్రానికి సిద్ధమవుతున్నారు. రజనీకాంత్ నటించిన తాజా చిత్రం జైలర్ నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని భారీ అంచనాల మధ్య ఈనెల 10న ప్రపంచవ్యాప్తంగా తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. అదేవిధంగా తన కూతురు ఐశ్వర్య దర్శకత్వంలో అతిథి పాత్రలో నటించిన లాల్ సలామ్ చిత్ర షూటింగు పూర్తయింది. దీంతో తన 170వ చిత్రానికి రజనీకాంత్ సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి జైభీమ్ చిత్రం ఫేమ్ జ్ఞానవేల్ దర్శకత్వం వహించనున్నట్లు, దీన్ని లైకా ప్రొడక్షన్ సంస్థ నిర్మించనున్నట్లు ఇంతకుముందే అధికారికంగా ప్రకటన విడుదలైన విషయం తెలిసిందే. కాగా తాజాగా క్రేజీ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఇందులో రజనీకాంత్‌తో పాటు బాలీవుడ్ అమితాబచ్చన్ ముఖ్యపాత్ర పోషించనున్నట్లు సమాచారం. అదేవిధంగా మలయాళ నటుడు ఫాహత్ ఫాజిల్, తెలుగు నటుడు నాని ముఖ్యపాత్రలు పోషించనున్నట్లు ఇక మలయాళ బ్యూటీ మంజువారియర్ ఇందులో రజనీకాంత్ సరసన నటించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరో విషయం ఏంటంటే రజనీకాంత్‌ను పోలీసు పాత్రలు వెంటాడుతున్నాయని చెప్పాలి. ఇంతకుముందు దర్బార్ చిత్రంలో పోలీస్ అధికారిగా నటించిన రజనీకాంత్ తాజాగా చిత్రంలోని ఆ తరహా పవర్‌ఫుల్ పాత్రను పోషించారు. లేకపోతే ఆయన 170 చిత్రంలోను పోలీస్ అధికారిగా నటించనున్నట్లు సమాచారం. ఇది యథార్థ సంఘటన ఆధారంగా రూపొందుతున్న కథాచిత్రం. ఇకపోతే అనిరుధ్ సంగీతాన్ని అందించనున్న దీనికి వేట్టియాన్ అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు తాజా సమాచారం. అయితే ఈ టైటిల్ డైరెక్టర్ విన్సెంట్ సెల్వ వద్ద ఉందని, రజనీకాంత్ కోసం ఆయన ఇదైతే వదులుకుంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.


మంజువారియర్

విక్రమ్ సరసన రష్మిక


రష్మిక

తమిళసినిమా: కన్నడ భామ రష్మికమందన్న మళ్లీ దక్షిణాదిలో అవకాశాలతో పుంజుకుంటోంది. తెలుగులో క్రేజీ నటిగా రాణించిన ఈమె ఆ తర్వాత బాలీవుడ్‌కు చెక్కేసింది. అక్కడ వరుసగా అవకాశాలను దక్కించుకుని నటిస్తోంది. అయితే హిందీలో ఈమె నటించిన రెండు చిత్రాలు బోల్తా కొట్టాయి. తాజాగా నటిస్తున్న యానిమల్ చిత్రంపై రష్మిక చాలా ఆశలు పెట్టుకుంది. ఇకపోతే ప్రస్తుతం తెలుగులో పుష్ప–2, చిత్రంతో పాటు రెయిన్‌బో చిత్రంలో నటిస్తోంది. ఇక తమిళంలో సుల్తాన్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చి ఇక్కడ సరైన విజయాన్ని అందుకోలేదు. ఆ తర్వాత విజయ్‌కు జంటగా వారీసు చిత్రంలో నటించింది. ఆ చిత్రం సక్సెస్ అయినా, రష్మిక అందాలారబోత మినహా చేసిందేమీ లేదని విమర్శలను మూటకట్టుకుంది. అలాంటిది ఈ అమ్మడికి ఇప్పుడు మళ్లీ పాన్ ఇండియా చిత్రాలు నటించే అవకాశాలు వరిస్తున్నాయి. ఇప్పటికే ధనుష్ కథానాయకుడుగా నటించే ద్విభాషా (తమిళం, తెలుగు)చిత్రంలో రష్మిక నాయకిగా నటించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాజాగా నటుడు విక్రమ్ హీరోగా నటించే పాన్ఇండియా చిత్రంలో నటించే అవకాశం ఈ అమ్మడిని వరించినట్లు తాజా సమాచారం. ఇటీవల 2018 అనే సంచలన విజయాన్ని సాధించిన మలయాళ చిత్రం దర్శకుడు జూడ్ ఆంథోనీ జోసెఫ్ తర్వాత పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇందులో నటుడు విక్రమ్ కథానాయకుడిగా నటించనున్నట్లు ఆయనకు జంటగా రష్మికమందన్నను ఎంపిక చేసినట్లు సమాచారం. ఇందులో నటుడు విజయ్‌సేతుపతి ప్రతినాయకుడిగా నటించనున్నట్లు, ఈ భారీ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.


విక్రమ్

శ్రీరామ్, చేరన్‌లకు అవార్డులు



నన్బన్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ప్రారంభం

తమిళసినిమా: అమెరికాకు చెందిన నన్బన్ గ్రూప్ నిర్వాహకులు మణివన్నన్, జీకే, నరేన్ రామసామి తమ కార్యక్రమాలను విదేశాల్లో నిర్వహిస్తున్నారు. అందులో వైద్య, విద్య, వ్యవసాయ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా తమ సేవా కార్యక్రమాలను తమిళనాడులోనూ విస్తరింప చేయడానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగా నన్బన్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థను ప్రారంభించారు. స్థానిక నందంపాక్కం లోని ట్రేడ్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేదికపై ప్రముఖ డ్రమ్స్ వాయిద్య కళాకారుడు శివమణి, వీణా విద్వాంసుడు రాజేష్ వైద్య, పియానో కళాకారుడు విడియస్ ముగ్గురు కలిసి సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేదికపై ఛాయాగ్రహకుడు పీసీ.శ్రీరామ్, దర్శకుడు చేరన్, నటుడు నాజర్, కళా దర్శకుడు టి.ముత్తురాజ్ నన్బన్ క్రాఫ్ట్ మాస్టర్స్, నన్బన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్, నన్బన్ టాలెంట్ గేట్ వే అవార్డులతో సత్కరించారు. అనంతరం నన్బన్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ లోగోను నాజర్ ఆవిష్కరించారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ సినీరంగంలో అవకాశాలు లేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న ప్రతిభావంతులైన కళాకారులను ప్రోత్సహించడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ముందుగా మహతి అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు తమిళ్ తాయ్ గీతంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అదేవిధంగా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా పలు నృత్య రూపకాలను నిర్వహించారు. వీటిలో పాల్గొన్న కళాకారులందరినీ నన్బన్ గ్రూప్ నిర్వాహకులు సత్కరించారు. ఈ వేదికపై నటి తమన్న డ్యాన్స్ హైలెట్‌గా మారింది.

తమిళియన్ చెప్పుకోవడమే సంతోషం


తమిళన్ అవార్డుల లోగోను ఆవిష్కరిస్తున్న చేరన్

తమిళసినిమా: తమిళియన్ అని చెప్పుకోవడమే సంతోషం అని దర్శకుడు, నటుడు చేరన్ పేర్కొన్నారు. పుదియ తలైమురై చానల్ తమిళన్ పేరుతో కళలు, సాహిత్యం, క్రీడ, వాణిజ్యం, సామాజిక, సైన్స్ సాంకేతిక రంగాల్లో నిష్ణాతులకు గత 9 ఏళ్లుగా అవార్డులను ప్రదానం చేస్తోంది. అదేవిధంగా ఆయా రంగాల్లో సాధించడానికి చూపించే వారిని ప్రోత్సహించే విధంగా నంబిక్కై నక్షత్రం పేరుతో అవార్డులను అందిస్తోంది. కాగా 10వ అవార్డుల ప్రదానోత్సవం ఈనెల 11వ తేదీ స్థానిక నందనంలోని ట్రేడ్ సెంటర్లో ఘనంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించడానికి నిర్వాహకులు శుక్రవారం చెన్నైలోని ఒక నక్షత్ర హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చేరన్ పాల్గొని లోగోను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తమిళన్ అవార్డులను ప్రకటించే కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ని అవార్డులు పొందినా, మన మాతృభాషకు చెందిన తమిళన్ పేరుతో అవార్డును అందుకోవడం నా భాగ్యం అన్నారు. అలాంటి సంతోషాన్ని యువతరానికి, సాధించిన వారికి కలిగించడం మంచి మార్గదర్శిగా భావిస్తున్నానన్నా రు. సాధించిన వారిని సత్కరించడం గొప్ప విషయం కాదని, సాధించే వారికి అవార్డులు ప్రదానం చేయనుండడాన్నే తాను ప్రత్యేకంగా భావిస్తున్నానని తెలిపారు. మంచి చేయి లేదా మంచి చేసే వాళ్ల పక్కన ఉండు అదికాకపోతే మంచి చేసే వారిని అభినందించు. అంతేకానీ మంచి చేసే వారిని తప్పుగా మాట్లాడవద్దన్నది నీతి అని, ఆ విధంగా మంచి చేస్తున్న మీతో చేతులు కలపడానికే ఇక్కడకు వచ్చానని చేరన్ పేర్కొన్నారు.

క్లుప్తంగా

శ్రీవారి దర్శనానికి 18 గంటలు



తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 29 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 69,270 మంది స్వామివారిని దర్శించుకోగా.. 28,755 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.74 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 18 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

విద్యార్థిని ఆత్మహత్య

తిరువొత్తియూరు: రాజపాలెం సమీపంలో తల్లికి భారం కాకూడదని ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. విరుదునగర్ జిల్లా రాజపాలెం సమీపంలోని సుందరరాజపురానికి చెందిన ఆలగుముత్తు. ఇతని భార్య రామలక్ష్మి. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె ముత్తులక్ష్మి అదే గ్రామంలో ఉన్న ఆది ద్రావిడ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. చిన్న కుమార్తె మరొక పాఠశాలలో చదువుతోంది. కొన్నేళ్ల క్రితం క్రితం ఆలగుముత్తు మృతిచెందాడు. దీంతో రామలక్ష్మి కష్టపడి పనిచేస్తూ పిల్లలను చదివిస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం రామలక్ష్మి పనులకు వెళ్లింది. రెండో కుమార్తె పాఠశాలకు వెళ్లింది. కానీ ముత్తులక్ష్మి పాఠశాలకు వెళ్లలేదు. మధ్యాహ్నం పక్కింటికి చెందిన వ్యక్తి వచ్చి చూడగా మత్తులక్ష్మి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉంది. విషయం తెలిసి సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లికి భారంగా ఉండడానికి ఇష్టంలేక ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణ తేలింది.

కొలనులో మునిగి బాలుడు మృతి

అన్నానగర్: పెన్నాడం సమీపంలో కొలనులో మునిగి ఓ బాలుడు మృతిచెందాడు. తిరుచ్చి జిల్లా తంగమాంబట్టికి చెందిన శక్తివేల్ కుమారుడు శివ (17). అరియలూరు జిల్లా పల్లివిడై గ్రామానికి చెందిన సెల్వరాజ్ కుమారుడు ధనరాజ్ (16), రూబన్ (16). వీరు ముగ్గురు కడలూరు జిల్లా పెన్నాడం సమీపంలోని అగరం గ్రామంలో ఉంటూ మేకల కాపలాదారులుగా జీవనం సాగిస్తున్నారు. ఈస్థితిలో శుక్రవారం ఈ ముగ్గురు అరియరావి గ్రామంలో మేకల మేతకు వెళ్లారు. అక్కడ ఉన్న కొలనులో ముగ్గురు స్నానానికి దిగారు. శివ హఠాత్తుగా నీటిలో మునిగిపోయాడు. దీంతో షాక్‌కు గురైన స్నేహితులు ఇద్దరు గ్రామానికి చేరుకుని జరిగిన విషయాన్ని గ్రామస్తులకు తెలిపారు. గ్రామస్తులు కొలను వద్దకు చేరుకుని మూడు గంటల పాటు శ్రమించి శివ మృతదేహాన్ని వెలికి తీశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుకు రైతు మృతి

అన్నానగర్: పాము కాటుకు ఓ రైతు మృతిచెందాడు. ధర్మపురి జిల్లా ఇండూరు సమీపంలోని ఈచనల్లి గ్రామానికి చెందిన చిన్నబయ్యన్ (61) రైతు. ఇతను శుక్రవారం పండఅల్లి గ్రామంలోని ఓ కోళ్ల ఫారాన్ని సందర్శించేందుకు వెళ్లాడు. అలా నడుచుకుంటూ వెళుతుండగా పాము కాటుకు గురయ్యాడు. వెంటనే అతన్ని ధర్మపురి ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నబయ్యన్ మృతిచెందాడు.

కోళ్లఫారంలో భారీ అగ్నిప్రమాదం

అన్నానగర్: కృష్ణగిరి జిల్లా పార్యూర్ సమీపంలోని చందాలపల్లికి చెందిన సుబ్రమణి అనే వ్యక్తికి చెందిన కోళ్లఫారం చిన్న సీమనూరులో ఉంది. ఈ కోళ్ల ఫారంలో శనివారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది చూసి షాక్‌కు గురైన సుబ్రమణి వెంటనే పార్యూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాడు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కందికుప్పం పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక బలవన్మరణం

అన్నానగర్: వాణియంపాడి సమీపంలో ఎన్నో ఏళ్లుగా తండ్రి తనను చూడడానికి రాలేదని ఓ బాలిక ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి సమీపం పాపనేరి ప్రాంతానికి చెందిన సెంథమిళ్‌చెల్వన్. ఇతని భార్య శరణ్య భవన నిర్మాణ కార్మికురాలు. విడివిడిగా జీవిస్తున్నారు. వీరి కుమార్తె తనుశ్రీ (15) నిమ్మిపట్ల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఈ స్థితిలో శనివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి శరణ్య పనులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి కూతురి శవంగా వేలాడుతూ ఉండడంతో షాక్‌కు గురైంది. ఇరుగుపొరుగు వారు వచ్చి వాణియంబాడి తాలూకా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తనుశ్రీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాణియంబాడి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వాణియంబాడి తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రంకెలేసిన కోడెద్దులు



రంకెలేస్తూ పరుగులు తీస్తున్న కోడెద్దు



జల్లికట్టు చూసేందుకు వచ్చిన జనం ప్రజలు

• వేడుకగా ముత్యాలమ్మ జాతర

యాదమరి: మండలంలోని తమిళనాడు సరిహద్దు గ్రామం కొటాల గ్రామంలో ముత్యాలమ్మ జాతర సందర్భంగా శనివారం కోడెద్దులు రంకెలేస్తూ పరుగులు తీశాయి. జాతరలో ఉదయం గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి మహిళలు అంబలిపోసి, పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన జల్లికట్టులో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కోడెద్దులు వీధుల్లో రంకెలేస్తూ పరుగులు తీశాయి. ముందుగా పరుగులు తీసిన కోడెద్దుల యజమానులకు బహుమతులు ప్రధానం చేశారు. జల్లికట్టులో కోడెద్దులను నిలువరించేందుకు వెళ్లిన పలువురికి గాయాలయ్యాయి.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

తిరుపతి క్రైం: తిరుపతిలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను శనివారం టీవీఎస్ షోరూం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అరెస్ట్ చేసినట్లు తిరుపతి డీఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. తమిళనాడు, సేలం జిల్లాకు చెందిన గోవింద పళనిస్వామి గత కొంతకా బుద్ధితో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో బైక్ చోరీలకు పాల్పడేవాడు. ఇలా పలుమార్లు దొంగతనాలకు పాల్పడి జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఇదే క్రమంలో ఈ ఏడాది జూన్‌లో తిరుపతికి చెందిన ప్రవీణ్‌కుమార్ వాహనాలను చోరీ చేసినట్లు ఫిర్యాదు అందింది. దీనిపై దర్యాప్తు చేయగా పై విషయాలు బయట పడ్డాయి. ముద్దాయి నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడిన వాహనాల విలువ సుమారు రూ.7 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేసును ఛేదించడంలో ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి కృషి చేశారన్నారు.

70 ద్విచక్ర వాహనాలు దగ్ధం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

అన్నానగర్: పెరంబలూర్ జిల్లా సాయుధ పోలీసుల సమ్మేళనం, నివాసం, మైదానం తిరుచ్చి–చెన్నై జాతీయ రహదారిపై వాటర్‌పంథాల్ వద్ద ఉన్నాయి. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు సాయుధ బలగాలు నివసించే ఇళ్ల వెనుక, సమీపంలో పార్కింగ్ చేస్తున్నారు. ఈ స్థితిలో శుక్రవారం మధ్యాహ్నం 12.45 గంటల సమయంలో సాయుధ బలగాల పోలీస్ క్వార్టర్స్‌లోని యువి బ్లాక్‌ల వెనుక పార్క్ చేసిన ద్విచక్రవాహనాలు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకున్నాయి. మంటలు వ్యాపించి 70 ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. ఇది చూసిన అపార్ట్‌మెంట్ వాసులు వెంటనే పెరంబలూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపకసిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. పెరంబలూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై లైంగిక దాడి.. వృద్ధుడికి 23 ఏళ్ల జైలు

అన్నానగర్: బాలికపై లైంగిక దాడి చేసిన వృద్ధుడికి 23 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ దిండుక్కల్ పోక్సో ప్రత్యేక కోర్టు శనివారం సంచలన తీర్పునిచ్చింది. దిండుక్కల్ జిల్లా పళని సమీపంలోని పులియమరతు చెట్సన్నంగోవిల్పారై ప్రాంతానికి చెందిన కుమార్ (66) కార్మికుడు. ఇతను 2022లో పాఠశాలకు వెళ్లిన బాలిక (14)పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనిపై పళని మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమార్‌ను పోక్సో చట్టం కింద అరెస్టు చేసి జైలుకు పంపారు. దిండుక్కల్ పోక్సో ప్రత్యేక కోర్టులో కేసు విచారణ జరిగింది. నేరం రుజువు కావడంతో నిందితుడికి 23 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2,500 జరిమానా విధిస్తూ జస్టిస్ కరుణానిధి శనివారం తీర్పు వెలువరించారు.

క్షణికావేశానికి రెండు ప్రాణాలు బలి

• తల్లితో గొడవ పడి పిల్లలతో కలిసి బావిలో దూకిన మహిళ
• పిల్లలు మృతి.. తల్లిని రక్షించిన స్థానికులు

అన్నానగర్: ఆవేశంతో తీసుకున్న నిర్ణయం ఇద్దరు ముక్కుపచ్చలారని పిల్లలను బలి తీసుకుంది. తల్లి ఏదో అనిందని మనస్తాపం చెందిన ఓ ఇల్లాలు ఇద్దరు పిల్లలతో కలిసి బావిలో దూకింది. తల్లిని రక్షించినా పిల్లలు విగతజీవిలుగా మారారు. వివరాలు.. తిరుక్కలుకున్రంలోని అయర్ పాడి ప్రాంతానికి చెందిన రేవతి (28)కి అదే ప్రాంతానికి చెందిన మేఘనాథన్‌తో 2018లో వివాహం జరిగింది. మేఘనాథన్ చెన్నై పారిమునైలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. వీరిద్దరూ చెన్నైలో స్థిరపడ్డారు. వీరికి కావ్య(5) అనే కూతురు ఉంది. ఈ క్రమంలో రేవతి రెండో సారి గర్భం దాల్చింది. రెండు నెలల క్రితం పుట్టింట్లో ఆడపిల్లకు జన్మనిచ్చింది. హేమప్రియా అని పేరు పెట్టారు. శుక్రవారం రాత్రి రేవతి, ఆమె తల్లి కవిత మధ్య గొడవ జరిగింది. మనస్తాపంతో తన ఇద్దరు కూతుళ్లను తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్న రేవతి ఇద్దరు పిల్లలను వ్యవసాయ బావిలో పడేసి ఆమె కూడా దూకింది. శబ్దం విన్న వ్యవసాయ కూలీలు, రైతులు పరుగున వచ్చి బావిలోకి దూకి రేవతిని రక్షించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను చెంగల్‌పట్టు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇద్దరు పిల్లలను రక్షించేందుకు ఎంత ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. సమాచారం అందుకున్న తిరుక్కలుక్కున్రం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. చాలా సేపటి తర్వాత పిల్లల మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం చెంగల్‌పట్టు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తన కోపానికి తాను బతికి పిల్లలు బలైన విషయం తెలిస్తే ఆ తల్లి మనస్సు ఎంతటి క్షోభ అనుభవిస్తుందో. ఏవైనా సమస్యలు ఉంటే ఉన్న అవకాశాలను వినియోగించుకుని పరిష్కరించుకోవాలి.. క్షణికావేశంతో తీసుకునే నిర్ణయాలు ఎంత భయంకరంగా ఉంటాయే ఇలాంటి ఘటనలే ఉదాహరణలుగా మిగులుతాయి.

ఏనుగు క్రీడ..!

తిరువొత్తియూరు: రోడ్డుపై పడిన ఖాళీ టమాట పెట్టెలను ఏనుగు తన్నుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈరోడ్ జిల్లా సత్యమంగళం టైగర్ రిజర్వ్ ఫారెస్టులో పెద్ద సంఖ్యలో ఏనుగులు ఉన్నాయి. అటవీ ప్రాంతం మీదుగా తమిళనాడు–కర్ణాటక రాష్ట్రాలను కలిపే సత్యమంగళం–మైసూర్ జాతీయ రహదారి ఉంది. చెరకు, టమాట, క్యాబేజీతోపాటు వివిధ రకాల కూరగాయలు, పండ్ల వాహనాలు ఈ రహదారి మీదుగా వెళుతుంటాయి. శనివారం ఆసనూరు వద్ద ఓ వాహనం నుంచి ఖాళీగా ఉన్న 2 టామాట బాక్సులు కిందపడ్డాయి. అటుగా వచ్చిన అడవి ఏనుగు టమాట బాక్సును చూసి అందులో ఏమైనా ఆహారం ఉందా అని చూసింది. ఖాళీగా ఉండడంతో తొండం, వెనుక కాళ్లతో తన్నుతూ ఫుట్‌బాల్ క్రీడను తలపించింది. అటుగా వెళ్తున్న వాహనదారులు ఈ దృశ్యాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమంలో పోస్టు చేయడంతో వైరల్ అవుతోంది.

• మొక్కల పెంపకం



సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్), ఎక్స్‌నోరా నేషనల్ సర్వీస్ స్కీమ్, గ్రీన్ క్లబ్ ఆఫ్ సవీత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్‌ల నేతృత్వంలో పచ్చదనం పేరిట శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో 1,500 మంది విద్యార్థులు మూడు వేల మొక్కలను నాటారు. ఇందులో సీఐఎస్ఎఫ్ ఐజీ ఎస్ఆర్ శరవణన్, డీఐజీ శ్రీరామ్, ఎక్స్‌నోరా అధ్యక్షుడు సెంథూర పారి, సవీత చాన్స్‌లర్ ఎన్ఎం వీరయ్యన్ పాల్గొని మొక్కల పెంపకాన్ని ప్రారంభించారు. - సాక్షి, చెన్నై

చేపల వలలో చిక్కుకున్న విగ్రహాలు



లభ్యమైన విగ్రహాలు

అన్నానగర్: కావేరీపట్నం సమీపంలో శుక్రవారం తెన్పెన్నై నదిలో యువకులు విసిరిన చేపల వలలో ఐదు స్వామి విగ్రహాలు చిక్కుకున్నాయి. కృష్ణగిరి జిల్లా కావేరిపట్నం సమీపంలోని అగరం మరుదేరి గ్రామ సమీపంలో తెన్పెన్నై నది ప్రవహిస్తోంది. ఈ క్రమంలో అగరం ప్రాంతానికి చెందిన యువకులు శుక్రవారం నదిలోని బ్యారేజీ దగ్గర చేపల వేటకు వలలు వేశారు. వలను తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా అది బరువు ఉండడంతో తీయలేకపోయారు. ఆ తర్వాత ఓ యువకుడు నదిలోకి దిగి వల తీయగా అందులో ఐదు స్వామి విగ్రహాలు చిక్కుకున్నట్లు గుర్తించారు. అనంతరం నది నుంచి స్వామి విగ్రహాలను ఒడ్డుకు తీసుకొచ్చిన యువకులు నాగరసంపట్టి పోలీసులకు, దేవదాయ శాఖకు సమాచారం అందించారు. దీంతో బోచంపల్లి తహసీల్దార్ అనిత ఆధ్వర్యంలో అధికారులు అక్కడికి చేరుకుని స్వామి విగ్రహాలను వెలికితీసి తహసీల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చారు. అనంతరం జరిపిన విచారణలో పెరుమాళ్, ఆంజనేయర్, మురుగన్, కరుప్పసామి, వీరభద్ర సామి విగ్రహాలు అడుగు పొడవు, ఐదు కిలోల బరువున్నట్లు తేలింది. తెన్పెన్నా నదిలో స్వామి విగ్రహాలు లభ్యమైనట్లు కృష్ణగిరి పురావస్తు శాఖ అధికారికి సమాచారం అందించామని తహసీల్దార్ అనిత తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో విగ్రహాలకు కార్యాలయ సిబ్బంది పూజలు చేశారు.

వైభవంగా ధ్వజారోహణం పూజలు



పురవీధుల్లో ఊరేగుతున్న శ్రీవళ్లీ దేవసేన సమేత కుమారస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్రాయ స్వామి సన్నిధి వద్ద శనివారం ధ్వజారోహణం పూజలను వైభవంగా నిర్వహించారు. స్వామివారికి విశేష అభిషేక, హోమపూజలు జరిపించారు. చెంగల్రాయ స్వామి వద్ద స్వామివారి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి ఆలయ ప్రధానార్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, హోమ పూజలను నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ పూజలను చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

భక్తి శోభితంతో మహాలక్ష్మి యాగం



పూజలు చేస్తున్న వేద పండితులు, భక్తులు

తిరుపతి కల్చరల్: డీబీఆర్ రోడ్డులోని శ్రీకన్వెన్షన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో శనివారం వేద పండితుల వేద మంత్రోచ్చరణతో చేపట్టిన శ్రీమహాలక్ష్మి మహాయాగ యజ్ఞం ఆద్యాంతం భక్తిశోభితంతో పులకించింది. లోకకల్యాణం, ప్రజల సుభిక్షత కోసం ఝులారియా పీఠాధిపతి ఘన్‌షాయా మాచార్యజీ మహరాజ్ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీమహాలక్ష్మి మహాయాగం శనివారంతో మూడవ రోజుకు చేరుకుంది. యాగశాలలో ఏర్పాటు చేసిన 225 కుండాల యజ్ఞాలలో వేద పండితులు శాస్త్రోక్తంగా యజ్ఞధారణలు, వేదపారాయణం, సహస్ర నామ పారాయణం చేపట్టారు. 225 దంపతులచే శ్రీమహాలక్ష్మి, విష్ణు సహస్ర నామ పారాయణం చేయించారు.

సీఎం అల్పాహార కార్యక్రమం

• అధికారుల విధులు, బాధ్యతల నిర్ధారణ

కొరుక్కుపేట: ముఖ్యమంత్రి అల్పాహార కార్యక్రమంలో అధికారులకు పనులు, బాధ్యతలు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2023–24 సంవత్సరానికి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని వర్తింపజేస్తూ సాంఘిక సంక్షేమ, మహిళా హక్కుల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం, జిల్లా అభివృద్ధి అధికారి (స్థానిక పంచాయతీ), జిల్లా కలెక్టర్ ఇంటర్వ్యూ అసిస్టెంట్ (సాతునావు ప్రాజెక్ట్) పనులు, బాధ్యతలు కేటాయించారు, అయితే ఈ బాధ్యతలు డిప్యూటీ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (పౌష్టికాహారం ప్రాజెక్ట్)కు మాత్రమే తెలియజేయబడ్డాయని, ముఖ్యమంత్రి అల్పాహార కార్యక్రమాన్ని రోజూ పర్యవేక్షించేందుకు ప్రస్తుతం ఉన్న జిల్లా హెడ్ ఇంటర్వ్యూ అసిస్టెంట్ (పోషకాహార కార్యక్రమం), జిల్లా అభివృద్ధి అధికారి (స్థానిక పంచాయతీ) బాధ్యతలకు అదనంగా ముఖ్యమంత్రి అల్పాహార కార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్యతను జోడించారు. ఆ విధంగా రోజువారీ అల్పాహార కార్యక్రమం విద్యార్థులందరికీ సరిగ్గా అందిస్తారని వివరించారు. విద్యార్థులకు ఉదయం 8.15 నుండి 8.50 గంటల మధ్య ఆహారం అందేలా చూసుకోవడం, ఆహార తయారీకి అవసరమైన పదార్థాల నిల్వలను పర్యవేక్షించడం, ఆడిటింగ్, ఉద్యోగుల మధ్య సరైన సమన్వయం, మానిటరింగ్ కమిటీ సమావేశాలు మొదలైనవాటిని పర్యవేక్షించడం ద్వారా ప్రాజెక్ట్ సక్రమంగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

మద్యం తాగడానికి నగదు అపహరణ

• ముగ్గురు బాలురు అరెస్ట్

తిరువొత్తియూరు: మద్యం తాగడానికి నగదు అపహరించిన ముగ్గురు బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చెన్నై కొడుంగయూరు శర్మానగర్‌కు చెందిన మురుగన్ (35) మేస్త్రి. గురువారం రాత్రి 11 గంటల సమయంలో పని ముగించుకుని ఇంటికి బైకుపై వస్తున్నాడు. ఆ సమయంలో ఫోన్ కాల్ రావడంతో బైక్ ఆపి ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ముగ్గురు బాలురు మురుగన్‌ను చుట్టుముట్టి మద్యం తాగడానికి నగదు ఇవ్వమని కోరారు. తన వద్ద నగదు లేదని చెప్పడంతో మురుగన్ వద్ద ఉన్న హెల్మెట్‌ను లాక్కొని అతనిపై దాడి చేసి రూ. 12 వేల విలువైన సెల్‌ఫోన్, రూ. 500 లాక్కొని పారిపోయారు. దీంతో మురుగన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వ్యాసర్పాడి పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని మురుగన్‌ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీని గురించి ఇన్‌స్పెక్టర్ వానమామలై విచారణ చేస్తున్నారు. వ్యాసార్పాడి కళ్యాణపురం ప్రాంతానికి చెందిన బాలుడిని (16) పట్టుకొని విచారణ చేశారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు అదే ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల ఇద్దరు బాలురను అదుపులోకి తీసుకున్నారు. చోరీ చేసిన సెల్‌ఫోన్‌ను బర్మా బజార్‌లో రూ.2 వేలకు విక్రయించినట్లు తెలిసింది. ముగ్గురిని జువైనల్ హోంకు తరలించారు.

నకిలీ పాస్‌పోర్టుల వ్యవహారంలో వ్యక్తి అరెస్ట్

తిరువొత్తియూరు: నకిలీ పాస్‌పోర్టులు తయారు చేసి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 105 పాస్‌పోర్టులు, 60 మలేషియా సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు.. చెన్నై విమానాశ్రయంలో విదేశాలకు వెళ్లే వారి పాస్‌పోర్టులను మైగ్రేషన్ అధికారులు శుక్రవారం తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో ఆంథోని స్వామి నకిలీ పాస్‌పోర్టు కలిగి ఉన్నట్లు తెలిసింది. దీనిపై మైగ్రేషన్ అధికారులు చెన్నై పోలీస్ కమిషనర్ సందీప్ రాయ్ రాథోర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సెంట్రల్ క్రైమ్ అదనపు కమిషనర్ మహేశ్వరి నేతృత్వంలో సహాయ కమిషనర్ సరస్వతి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎమర్ విచారణ చేపట్టారు. రామనాథపురం జిల్లా ఆనందూరుకు చెందిన పురుషోత్తమన్ పాస్‌పోర్టు ఇచ్చినట్లు గుర్తించారు. చెన్నై సెంట్రల్ క్రైమ్ విభాగం పోలీసులు అక్కడికి వెళ్లి అతన్ని అరెస్టు చేశారు. పురుషోత్తమన్ వద్ద జరిపిన విచారణలో అతనికి పుదుకోట్టై జిల్లా ఆలంగుడికి చెందిన అబుదాగిరి సహకరించినట్లు తెలిసింది. పోలీసులు అతని ఇంటికి వెళ్లగా పారిపోయాడు. అతని ఇంటిలో ఉన్న 100 నకిలీ పాస్‌పోర్టులు, నకిలీ ఆధారాలు, మలేషియా సిమ్‌కార్డులు, రూ.57,000 నగదు, విదేశీ నగదును స్వాధీనం చేసుకున్నారు. అబుదాగిరి కోసం గాలిస్తున్నారు.

అమెరికన్ కరెన్సీ స్వాధీనం



స్వాధీనం చేసుకున్న అమెరికన్ డాలర్లు

అన్నానగర్: తిరుచ్చి విమానాశ్రయంలో రూ.14.50 లక్షల విలువైన అమెరికన్ డాలర్లను అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. తిరుచ్చి విమానాశ్రయం నుంచి సింగపూర్‌కు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం శనివారం వేకువజామున బయలుదేరేందుకు సిద్ధంగా ఉంది. ఈ విమానంలో ప్రయాణించేందుకు వెళ్తున్న ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల్లో రామనాథపురానికి చెందిన మహ్మద్ సిద్ధిక్(45) అనే ప్రయాణికుడి వద్ద తనిఖీ చేశారు. తనిఖీల్లో రూ.14 లక్షల 74 వేల విలువైన అమెరికన్ డాలర్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు అతడిని అరెస్ట్ చేశారు.

కూలిన రంగనాథస్వామి ఆలయ గోపుర స్లాబ్

తిరువొత్తియూరు: శ్రీరంగం రంగనాథస్వామి ఆలయ తూర్పు గోపురం పై స్లాబ్ శనివారం తెల్లవారుజామున కుప్పకూలింది. ఈ ఘటన తెల్లవారుజామున జరగడంతో పెనుప్రమాదం తప్పింది. తిరుచ్చి శ్రీరంగం రంగనాథుని ఆలయంలో శనివారం తెల్లవారుజామున 1.50 గంటలకు ఇప్పటికే దెబ్బతిన్న మొదటి దశ స్లాబ్ పూర్తిగా కూలి కిందపడింది. ఆ సమయంలో స్తంభాలపై రాళ్లు పడడంతో విద్యుత్ స్తంభం, కేబుల్ కిందపడిపోవడంతో విద్యుత్ సిబ్బంది వచ్చి విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేశారు. 3.30 గంటలకు విద్యుత్‌ను పునరుద్ధరించారు. భక్తులు అటువైపు వెళ్లకుండా బారికేడ్స్ వుంచారు. కాగా, రెండేళ్ల క్రితమే కూలింది. అప్పటి ధర్మకర్తల మండలి సొంత ఖర్చులతో పునరుద్ధరించే పనులు చేపట్టారు. కానీ ఆ పనులు ఆగిపోయాయి. స్లాబ్ పడిన ప్రదేశంలో పగటిపూట భక్తుల సంచారం ఎక్కువగా ఉంటుంది. కానీ తెల్లవారు జాము కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన విని శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ శివరామ్ కుమార్. మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరంగం జోన్ అసిస్టెంట్ కమిషనర్ వైద్యనాథన్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చెన్నై నుంచి హిందూ ధర్మాదాయ శాఖ అధికారులు శ్రీరంగం వస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. గోపుర రథం స్లాబ్ కూలిన విషయం తెలుసుకున్న భక్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.. కూలిన శిల్పాలను పునరుద్ధరించేందుకు, దెబ్బతిన్న భాగాలను పరిరక్షించేందుకు రూ.98 లక్షలతో ప్రాజెక్ట్ రిపోర్టును రూపొందించి హిందూ ధర్మాదాయ శాఖకు పంపినట్లు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ శివరామ్ కుమార్ తెలిపారు. ఆలయ పునర్నిర్మాణానికి సరిపడా నిధులు ఉన్నాయని త్వరలో ధర్మాదాయ శాఖ అనుమతి లభించగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

క్లుప్తంగా...

తెలుగు వర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో నిలపాలి

- జస్టిస్ ఎన్వీ రమణ



సత్య ప్రసాద్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న జస్టిస్ ఎన్వీ రమణ తదితరులు

నాంపల్లి (హైదరాబాద్): దేశంలో సంస్కృత, హిందీ, పాశ్చాత్య భాషలకు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఏర్పడినట్లుగా తెలుగు భాషకు కూడా జాతీయ స్థాయిలో ఒక విశ్వవిద్యాలయం ఏర్పడితే తప్ప తెలుగు భాషా, సంస్కృతిని విస్తృత స్థాయిలో భవిష్యత్ తరాలకు అందించలేమని భారత సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. శనివారం తెలుగు వర్సిటీ ఎన్టీఆర్ కళా మందిరంలో ఏర్పాటు చేసిన మండలి వెంకటకృష్ణారావు సంస్కృతీ పురస్కార ప్రదానోత్సవ సభకు ఆయన హాజరై ప్రసంగించారు. తెలుగు వర్సిటీ ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నగర శివార్లలోని బాచుపల్లిలో వందెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కాబోతున్న తెలుగు విశ్వవిద్యా లయాన్ని అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మీ య అతిథిగా హాజరైన మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ... ఉభయ తెలుగు రాష్ట్రాలలోని తెలుగు వారికన్నా ప్రవాసాంధ్రులకే తెలుగుపై మక్కువ ఎక్కువన్నారు. జర్మనీ మాజీ ఎంపీ డాక్టర్ జి.రవీంద్ర అద్భుతంగా తెలుగులో మాట్లాడి సభికులను ఆకట్టు కున్నారు. అంతర్జాతీయంగా తెలుగు భాషా సంస్కృతి, ఆధ్యాత్మిక వికాసానికి చిరస్మరణీయమైన సేవలందిస్తున్న లండన్ లోని యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసో సియేషన్ (యుక్తా) సంస్థ వ్యవస్థాపక అధ్య క్షులు సత్య ప్రసాద్ కిల్లీకి మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాన్ని ప్రదానం చేశారు.

టీడీపీ హయాంలోనే తండాల అభివృద్ధి

టీడీపీ నాయకుడు నారా లోకేశ్



వినుకొండ(నూజెండ్ల): టీడీపీ ప్రభుత్వ హయాంలోనే లంబాడీ తండాలు అభివృద్ధి చెందాయని ఆ పార్టీ నాయకుడు లోకేశ్ చెప్పారు. యువగళం పేరుతో లోకేశ్ చేపట్టిన పాదయాత్ర శనివారం వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం వనికుంట నుంచి ప్రారంభమైంది. బొమ్మరాజుపల్లి వద్ద సుగాలీ, లంబాడీ, బంజార సామాజికవర్గ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. లోకేశ్ మాట్లాడుతూ చంద్రబాబు హ యాంలో గిరిజనుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమ లు చేశామని చెప్పారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చిన మూ డేళ్లల్లోనే వరికపూడిశెల ప్రాజెక్టును నిర్మిస్తా మన్నారు.

'చంద్రబాబు భాష, ప్రవర్తన సరిగా లేదు'..

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి : పుంగనూరు ఘటనపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. చంద్రబాబు భాష, ప్రవర్తన ఏమాత్రం బాగాలేదని.. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించలేదని విమర్శించారు. శనివారం ఢిల్లీలో శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ బీజేపీ, టీడీపీలు కలవడం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని.. బీజేపీ తరఫున జనసేన ఏజెంట్‌గా పనిచేస్తోందని విమర్శించారు. చేగువేరా అంటే సినిమా క్యారెక్టర్ అని పవన్‌కళ్యాణ్ అనుకుంటున్నారని, పవన్‌ను చూసి చేగువేరా ఆత్మ ఘోషి స్తుందని చెప్పారు.

తెలంగాణ అసెంబ్లీలో చంద్రబాబు 'ఖ్యాతి'

- బాబుపై కేటీఆర్ సెటైర్లు



సాక్షి హైదరాబాద్: చంద్రబాబుపై తెలంగాణ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కే తారక రామారావు (కేటీఆర్) శనివారం అసెంబ్లీలో సెటైర్లు వేశారు. శాసనసభ వర్షాకాల సమావేశాల్లో భాగంగా శనివారం 'రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, పల్లె ప్రగతి–పట్టణ ప్రగతి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు–సాధించిన ఫలితాలు' అనే అంశంపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి జరిగిందంటూ ఆ పార్టీ నాయకులు చేసిన కామెంట్లపై కేటీఆర్ స్పందిస్తూ.. 'గతంలో ఒకాయన ఇలాగే చెప్పుకునేవాడు. అన్నీ నేనే చేశానని. అట్లనే ఈమధ్య ఎర్రగడ్డ ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడున్న పేషెంట్లను పల కరించారు. నేనెవరో తెలు సా అంటూ ఓ పేషెంట్‌ను అడిగితే, మీరెవరో నా కు తెలీదంటూ బదులిచ్చాడు. దీంతో ఆ పెద్దమనిషి నేను తెలీదా ఈ హైదరాబాద్ కట్టింది నేనే.. అని పరిచయం చేసుకున్నాడు. అప్పుడు ఆ పేషంట్ బదులిస్తూ.. అవునా విశాఖ పక్కన సముద్రాన్ని నేనే ఏర్పాటు చేసిన అని చెబితే వినకుండా ఇక్కడికి తీసుకొచ్చారని బదులిచ్చాడు'.. అంటూ బాబుపై కేటీఆర్ సెటైర్ వేశారు.

రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ఏపీకి వెళ్లిపోయింది..

గతంలో కాంగ్రెస్ సీఎంలలో బాగా పనిచేసిన వాళ్లున్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ తెచ్చారని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ఏపీకి వెళ్లిపోయింది. ఇక్కడి కాంగ్రెస్‌లో వేరే పార్టీలో నుంచి వచ్చినవారు అధ్యక్షులయ్యారన్నారు.

ఒక్క క్లిక్... రెడీ టు కుక్



60 రకాల మత్స్య ఉత్పత్తులు డోర్ డెలివరీకి ప్రభుత్వం సన్నాహాలు

- తొలి దశలో ప్రధాన నగరాలు, పట్టణాల్లో అమలు
- మలి దశలో రాష్ట్రమంతా అమలుకు ప్రణాళిక
- అందుబాటులోకి రానున్న 'ఫిష్ ఆంధ్ర' వెబ్‌సైట్
- వినియోగదారుల కోసం కాల్ సెంటర్

బతికిన చెరువు చేపలు, రొయ్యలు... తాజా సముద్రపు చేపలు, రొయ్యలు, పీతలు... ఎండుచేపలు, రొయ్యల పచ్చళ్లు... నేరుగా వండుకుని తినేలా స్నాక్ ఐటమ్స్‌తోపాటు 'రెడీ టు కుక్' పేరిట మసాలా అద్దిన (మారినేట్) మత్స్య ఉత్పత్తులు... కనీసం వారం రోజులు నిల్వ చేసుకునేలా వ్యాక్యూమ్డ్ ప్యాకింగ్‌తో ఐస్‌లో భద్రపర్చిన కటింగ్ ఫిష్, రొయ్యలు... ఇలా 60 రకాల మత్స్య ఉత్పత్తులలో ఏది కావాలన్నా ఇక నుంచి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే చాలు క్షణాల్లో డోర్ డెలివరీ ఇస్తారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది.

సాక్షి, అమరావతి: 'ఫిష్ ఆంధ్ర–ఫిట్ ఆంధ్ర' బ్రాండింగ్‌తో హబ్ అండ్ స్పోక్స్ మోడల్‌లో డొమెస్టిక్ మార్కెటింగ్ వ్యవస్థను విస్తరిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం ... మరో అడుగు ముందుకేసి స్థానిక వినియోగం పెంచడమే లక్ష్యంగా మత్స్య ఉత్పత్తులను డోర్ డెలివరీ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఏటా 50లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తుల దిగుబడులతో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం... తలసరి వినియోగంలో కేవలం 8.07 కేజీలు మాత్రమే ఉంది. దీనిని వచ్చే ఐదేళ్లలో కనీసం 30 శాతం పెంచడమే లక్ష్యంగా జిల్లాకు ఒక ఆక్వా హబ్, దానికి అనుబంధంగా రిటైల్ అవుట్‌లెట్లతోపాటు ఈ–మొబైల్ 3 వీలర్, 4 వీలర్ ఫిష్ వెండింగ్ వెహికల్స్ డెయిలీ (ఫిష్ కియోస్క్), సూపర్ (లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్స్), లాంజ్ (వాల్యూ యాడెడ్) యూనిట్లను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులో భాగంగా 1,826 స్టోర్స్ అందుబాటులోకి రాగా, మరో 2వేల యూనిట్లను త్వరలో ప్రారంభించనుంది. తాజాగా ఒక్కో కేటగిరీలో 20 చొప్పున ఫ్రెష్ వాటర్, బ్రాకిష్ వాటర్, మెరైన్ కేటగిరీల్లో 60కి పైగా మత్స్య ఉత్పత్తుల డోర్ డెలివరీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితోపాటు డిమాండ్ ఎక్కువగా ఉన్న రకాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో సర్వే కూడా చేస్తున్నారు. తొలి దశలో ప్రధాన నగరాలు, పట్టణాల్లో, రెండో దశలో రాష్ట్రమంతా అమలు చేయాలని నిర్ణయించారు. డోర్ డెలివరీ కోసం స్విగ్గీ, జొమాటో వంటి కంపెనీలతో ఒప్పందం చేసుకోనున్నారు. ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ వారు సొంతంగా డోర్ డెలివరీ చేసుకునే వెసులుబాటు కూడా కల్పిస్తారు.



సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం

ఫిష్ ఆంధ్ర బ్రాండింగ్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు డిజిటల్ మార్కెటింగ్ అండ్ కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (డీఎం–సీఆర్ఎం)ను అందుబాటులోకి తెచ్చారు. యూ ట్యూబ్, గూగుల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా విస్తృత ప్రచారానికి ప్రణాళిక సిద్ధంచేశారు. కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ద్వారా వినియోగదారుల ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో ప్రత్యేకంగా కాల్‌సెంటర్ కూడా అందుబాటులోకి తీసుకువస్తారు. డిజిటల్ చెల్లింపుల కోసం పేటీఎం సంస్థతో ఒప్పందం చేసుకున్నారు.

ప్రత్యేకంగా వెబ్‌సైట్

మత్స్య ఉత్పత్తులను ప్రజల ముంగిటకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో 'ఫిష్ ఆంధ్ర' ఆన్‌లైన్ అమ్మకాలకు శ్రీకారం చుట్టేందుకు ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌ను ఇటీవల రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆవిష్కరించారు. రిటైల్ అవుట్‌లెట్స్, ఇతర యూనిట్లను ఈ వెబ్‌సైట్‌తో అనుసంధానం చేయడానికి మ్యాపింగ్ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. స్విగ్గీ, జొమాటో తరహాలో ఫిష్ ఆంధ్ర వెబ్‌సైట్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తారు.



త్వరలో డోర్ డెలివరీకి శ్రీకారం

ఫిష్ ఆంధ్ర పేరిట దాదాపు 2వేల అవుట్‌లెట్స్ ఏర్పాటు చేశాం. ఇంత పెద్దఎత్తున చైన్ వ్యవస్థ దేశంలో మరెక్కడా లేదు. మరో అడుగు ముందుకేసి కోరుకున్న మత్స్య ఉత్పత్తులను ప్రజల ముంగిటకు తీసుకువెళ్లేందుకు డోర్ డెలివరీ సదుపాయాన్ని కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఇందుకోసం వెబ్‌సైట్‌ను ప్రారంభించాం. డోర్ డెలివరీ కోసం స్విగ్గీ, జొమాటో తరహా కంపెనీలతో ఒప్పందం చేసుకుంటాం.

– కూనపురెడ్డి కన్నబాబు,
రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్

అమరావతిలో అంతిమ విజయం పేదలదే

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాలకు అమరావతిలో ఇళ్లు కట్టించి తీరుతాం
- రాష్ట్రానికి చంద్రబాబు, పవన్ ప్రమాదకరం
- వైఎస్సార్‌సీపీ ఎంపీ నందిగం సురేష్



సాక్షి, అమరావతి: అమరావతిలో అంతిమ విజయం పేదలదేనని వైఎస్సార్‌సీపీ ఎంపీ నందిగం సురేష్ చెప్పారు. అమరావతి సీఆర్డీఏ పరిధిలో 50 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే.. కోర్టులకు వెళ్లి అడ్డుకుని చంద్రబాబు అండ్ కో శునకానందం పొందుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అమరావతి ప్రాంతంలో కచ్చితంగా పేదలకు ఇళ్లు కట్టిస్తారని చెప్పారు. ఐదుగురికి 5 ఊర్లు ఇవ్వాలని పాండవులు కోరితే, సూది మొనంత కూడా ఇవ్వబోమని కౌరవులు అహంకారంతో విర్రవీగి, యుద్ధం చేసి చివరికి ఓడిపోయారని, అలానే అమరావతిలో చంద్రబాబు బ్యాచ్ ఓటమి తప్పదని, పేదలే విజయం సాధిస్తారని అన్నారు. రౌడీయిజం, దుర్మార్గాలు చేసయినా అధికారంలోకి రావాలనుకొంటున్న చంద్రబాబు, పవన్ రాష్ట్రానికి ప్రమాదకరమని చెప్పారు. పుంగనూరులో బాబు రౌడీయిజానికి పవన్ వత్తాసు పలుకుతున్నట్లుందని అన్నారు. ఆ నా కొడుకులను కొట్టండ్రా.. నరకండ్రా అని పుంగనూరులో చంద్రబాబు అన్నారని, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన నాయకుడు మాట్లాడే మాటలేనా ఇవి అని ప్రశ్నించారు. నోటికొచ్చినట్లు దూషించిన జనసేన కార్యకర్తను అంజూ యాదవ్ అనే మహిళా సీఐ 'వెధవ' అని చెంపమీద కొడితే అదేదో పెద్ద నేరం జరిగిందని పవన్ ఎస్పీకి ఫిర్యాదు చేశారని, మరి, పుంగనూరులో టీడీపీ వారు 40 మంది పోలీసుల్ని కొడితే ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని నిలదీశారు. పైగా చంద్రబాబుకు మద్దతుగా ఖండన ఇచ్చి, దత్త తండ్రికి ఎప్పుడూ మద్దతిస్తానని చెప్పుకుంటున్నారన్నారు. పవన్ అటు రాజకీయాలకు, ఇటు సినిమాలకు రెండింటికీ కాకుండా పోతారని అన్నారు. ఎన్టీఆర్ పేరు తప్పితే.. వాళ్ళ తండ్రుల పేరు చెప్పుకోలేని పరిస్థితుల్లో చంద్రబాబు, లోకేశ్ ఉన్నారన్నారు. టీడీపీ మాజీ మంత్రి నారాయణ రాసలీలలను, మహిళల పట్ల వేధింపులను స్వయానా ఆయన మరదలు బయటపెడితే పవన్ స్పందించలేదని తెలిపారు. ఆమె జనసేన కార్యకర్త, పవన్ అభిమాని అయిన ఆమె ఆవేదన కూడా వినపడనంతగా బాబు చట్రంలో పవన్ ఉన్నారని చెప్పారు. 2024లో మరోసారి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు, పవన్ కుళ్ళి కుళ్ళి ఏడవటం తప్ప చేయగలిగిందేమీ లేదని అన్నారు.

సచివాలయాలు, వలంటీర్లు పంచాయతీలకు అవరోధం

- దేశం మన్ననలు పొందిన వ్యవస్థ పైనా పవన్ తీవ్ర వ్యాఖ్యలు
- మంగళగిరి పార్టీ కార్యాలయంలో కొందరు సర్పంచులతో సమావేశం
- పంచాయతీ నిధుల దుర్వినియోగం డెకాయిటీనే అని వ్యాఖ్య
- పంచాయతీలకు సమాంతర వ్యవస్థల ఏర్పాటును నిరసిస్తున్నామంటూ తీర్మానం



సాక్షి, అమరావతి: రాష్ట్రంతోపాటు దేశ ప్రజలందరి మన్ననలు పొందిన గ్రామ సచివాలయాల వ్యవస్థ పైనా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నోరు పారేసుకున్నారు. గ్రామ సచివాలయాలు, వలంటీరు వ్యవస్థ గ్రామ పంచాయతీలకు అవరోధాలని, సమాంతర వ్యవస్థలుగా రూపొందాయని అన్నారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో 'పంచాయతీలను కాపాడుకుందాం' పేరుతో కొందరు సర్పంచులతో ఓ చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. పంచాయతీల అధికారాలను తీసేసి, ఊరికి 15, 20 మంది వలంటీర్లను పెట్టారన్నారు. వలంటీర్లకు ఐదేసి వేలు ఇస్తూ, సర్పంచులకు మాత్రమే గౌరవ వేతనం అని రూ.3 వేలు ఇస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవ ఎన్నికలకు జనసేన పార్టీ పూర్తి వ్యతిరేకమని పవన్ చెప్పారు. ఏకగ్రీవ ఎన్నికలంటే కొందరి హక్కులు కాలరాయడమేనని అన్నారు. ప్రధాన మంత్రికి చెప్పి పంచాయతీల్లో ఎన్నికలు ఏకగ్రీవం చేయకుండా చట్టం తేవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగమవుతున్నాయని, ఇది డెకాయిటీ కిందకే వస్తుందని చెప్పారు. డబ్బులు దొంగిలించే వాళ్లను దొంగలే అంటామన్నారు. రాష్ట్రంతో సంబంధం లేకుండా నేరుగా గ్రామ పంచాయతీలకే నిధులు వచ్చేలా చేయాలని చెప్పారు. పంచాయతీ నిధులు సర్పంచులకు వచ్చేలా చేయడం, ఏకగ్రీవాలు లేకుండా చేయడం, సర్పంచులకు జీవిత భీమా జనసేన పార్టీ ఉద్దేశమని తెలిపారు. పార్టీ పెద్దలందరితో మాట్లాడి వీటిని పార్టీ మేనిఫెస్టోలో పెడతామన్నారు. పంచాయతీ వ్యవస్థలను కొన్ని దశాబ్దాలుగా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే అన్నీ నడపాలంటే అంతకు మించిన అవివేకం మరొకటి ఉండదన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు గ్రామ సభలు నడిపే పరిస్థితి కూడ లేదని, దీనిపై అందరం కలిసి ఉద్యమం చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం సమాంతర వ్యవస్థ తేవడాన్ని ఈ సమావేశం నిరసిస్తుందంటూ ఓ రాజకీయ తీర్మానాన్ని ఈ సమావేశంలో ఆమోదించారు.

'సహకార రంగ' సంస్కరణల్లో ఏపీదే అగ్రస్థానం

రాష్ట్రంలో సహకార వ్యవస్థ మరింత బలపడింది • దశాబ్దాలుగా నష్టాల్లో ఉన్న బ్యాంకులు లాభాల్లోకి రావడం ఆషామాషీ కాదు

- సాధ్యమైనంత త్వరగా సహకార ఎన్నికలు నిర్వహించాలి
- అపెక్స్ బ్యాంకులకు నాబార్డు 80 శాతం రీఫైనాన్స్ చెయ్యాలి
- 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూలో నాఫ్‌స్కాబ్ ఎండీ, ఐసీఏ సభ్యుడు భీమా సుబ్రహ్మణ్యం

(పంపాన వరప్రసాదరావు – సాక్షి, అమరావతి) : 'సహకార రంగ సంస్కరణల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. సహకార రంగం బలోపేతానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటు ప్రశంసనీయం. ఈ రంగంలో అంతర్జాతీయంగా భారత్ ఎంత బలంగా ఉందో.. దేశంలో ఆంధ్రప్రదేశ్ అంతే బలంగా ఉంది. రాష్ట్ర సహకార బ్యాంక్ (ఆప్కాబ్)తో పాటు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీలు) చాలా బాగా పనిచేస్తున్నాయి. రికార్డుస్థాయి వ్యాపారంతో మంచి లాభాలు ఆర్జిస్తున్నాయి. 36 ఏళ్ల తర్వాత కర్నూలు, 28 ఏళ్ల తర్వాత కడప డీసీసీబీలు లాభాల బాట పట్టాయంటే ఆషామాషీ కాదు. ప్యాక్స్‌ను కూడా లాభాల్లోకి తేవాలి' అని జాతీయ సహకార బ్యాంకుల సమాఖ్య (నాఫ్‌స్కాబ్) మేనేజింగ్ డైరెక్టర్, అంతర్జాతీయ సహకార బ్యాంకింగ్ సమాఖ్య (ఐసీఏ) సభ్యుడు భీమా సుబ్రహ్మణ్యం చెప్పారు. ఐసీఏ సభ్యునిగా ఎన్నికై తొలిసారి రాష్ట్రానికి వచ్చిన ఆయన 'సాక్షి ప్రతినిధి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

డీసీసీబీలకూ షెడ్యూల్ హోదా వచ్చేలా కృషి



రాష్ట్రాల సహకార బ్యాంకుల (అపెక్స్ బ్యాంకు)ను ఒకే గొడుగు కిందకు తేవాలన్న సంకల్పంతో నాఫ్‌స్కాబ్ ఏర్పాటైంది. ఇది అపెక్స్ బ్యాంకులకు – ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తుంది. రైతులకు అనుకూలంగా పాలసీల రూపకల్పనలో కృషి చేస్తుంది. దేశంలోని 351 డీసీసీబీల్లో 348 డీసీసీబీలకు ఆర్‌బీఐ లైసెన్సు లిచ్చేలా కృషి చేశాం. నాఫ్‌స్కాబ్ కృషి వల్లే దేశంలోని 34 అపెక్స్ బ్యాంకుల్లో 24 షెడ్యూల్ హోదా పొందాయి. డీసీసీబీలకు కూడా షెడ్యూల్ హోదా కల్పించేలా పాలసీ తేవాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. నాఫ్‌స్కాబ్‌లో అపెక్స్ బ్యాంకులతో పాటు డీసీసీబీలకు కూడా సభ్యత్వం ఇవ్వాలా లేక అసోసియేట్‌గా గుర్తించాలా అనే విషయంపై సెప్టెంబర్‌లో నిర్ణయం తీసుకుంటాం.

రీ ఫైనాన్స్ 80 శాతానికి పెంచాల్సిందే

సహకార స్ఫూర్తితో ఏర్పాటైన బ్యాంకులు లాభాపేక్షతో పనిచేయడం సరికాదు. నాబార్డు 80 శాతం రీఫైనాన్స్ చేస్తేనే అపెక్స్ బ్యాంకులు డీసీసీబీలకు, వాటి పరిధిలోని ప్యాక్స్‌కు ఆ స్థాయిలో రీఫైనాన్స్ చేస్తాయి. నాబార్డు రీఫైనాన్స్‌ను 50 శాతం నుంచి 80 శాతానికి పెంచేలా నాఫ్‌స్కాబ్ కృషి చేస్తోంది. నష్టాల్లో ఉన్న ప్యాక్స్‌లకు ఆర్థిక సాయం చేయాల్సిన బాధ్యత అపెక్స్ బ్యాంకులదే. ఈ రంగంలో రెండంచెల వ్యవస్థ కంటే మూడంచెల వ్యవస్థ చాలా మంచిది. రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీవో)ను ప్రోత్సహించడం మంచిదే కానీ, సహకార చట్టం ప్రకారం వాటికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలి.

భారత్ సహకార వ్యవస్థ బలంగా ఉంది

భారత్‌లో సహకార వ్యవస్థ చాలా బలంగా ఉంది. సుమారు 15 కోట్ల మంది భాగస్వాములైన వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా లేదు. అయితే, దేశంలో సగానికిపైగా రాష్ట్రాల్లో ఏళ్ల తరబడి ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో నియామకాలు చేపడుతున్నారు. ఇది సహకార స్ఫూర్తికి విరుద్ధం. క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించి, ఎన్నికైన పాలక మండళ్ల ద్వారా పాలన సాగిస్తే సహకార వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది.

ఆర్బీకేలతో అనుసంధానం మంచి ఆలోచనే

దేశంలో ఏపీ, తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయి. మంచి వృద్ధి రేటు నమోదు చేస్తున్నాయి. ఏపీలో మంచి పురోగతి కనిపిస్తోంది. దశాబ్దాలుగా నష్టాల్లో ఉన్న బ్యాంకులు లాభాల బాట పట్టాయంటే దాని వెనుక ఎంతో కృషి ఉంది. ఆర్బీకేలతో పీఏసీఎస్‌లను అనుసంధానించడం మంచి ఆలోచనే. దీనివల్ల గ్రామ స్థాయిలో రైతులకు మరింత మంచి జరుగుతుంది.

రాజకీయాల్లో 'సినిమా'లొద్దట!

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొత్త పల్లవి
- సినిమాల ప్రస్తావన వద్దని జన సైనికులకు సూచన
- అంబటి ఆరోపణలపై జవాబు చెప్పలేకే కూనిరాగం
- 'బ్రో' నిధుల రూపంలో ప్యాకేజీ ఆరోపణపై స్పందన కరువు
- ఏం మాట్లాడితే ఏం బయట పడుతుందోనని భయం!
- పార్టీ నేతలు, అభిమానులు విస్మయం

సాక్షి, అమరావతి: పవన్‌కళ్యాణ్ తాజాగా నటించిన 'బ్రో' సినిమా వ్యవహారంలో మంత్రి అంబటి రాంబాబు చేసిన పలు సంచలన ఆరోపణలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించకపోగా, ఇక నుంచి పార్టీ నేతలెవ్వరూ సినిమాల గురించి మాట్లాడకండంటూ హుకుం జారీ చేయడం పట్ల విస్తుపోతున్నారు. రాజకీయాల్లో సినిమా ప్రస్తావనలొద్దని చెప్పడం వెనుక కారణం ఏంటని చర్చించుకుంటున్నారు. సాధారణంగా 'ఈ వకీల్‌సాబ్.. చెబుతున్నాడు' అంటూ.. తాను నటించిన సినిమాలోని పాత్రలను ఉటంకిస్తూ మాట్లాడటం పరిపాటి. తన రాజకీయ ప్రసంగాల్లో ఎక్కువగా సినిమా విష యాలే ప్రస్తావిస్తూ ఉంటారు. అలాంటిది.. హఠాత్తుగా 'సినిమాలను రాజకీయాల్లోకి తీసుకురావొద్ద'ంటూ నేతలకు బహిరంగంగా స్పష్టమైన సూచనలు చేయడం మంత్రి అంబటి లేవనెత్తిన అంశాలపై పార్టీ నాయకులు సైతం మాట్లాడకుండా ఉండడం కోసమేనని స్పష్టమవుతోంది. ఈ విధంగా తమ నోళ్లను కూడా మూయించారని జనసేన పార్టీలో అంతర్గతంగా చర్చ సాగుతోంది.

పవన్ ఎంత తీసుకున్నాడు?

'బ్రో' సినిమాలో పరోక్షంగా మంత్రి అంబటిని ఉద్దేశించి కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు చిత్రీకరించడంపై సినిమా రిలీజ్ అయిన వెంటనే ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు. రాజకీయాల కోసం సినిమాలు చేస్తున్నానని, రోజుకు రూ.రెండు కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటానని చెబుతున్న పవన్ కళ్యాణ్.. బ్రో సినిమాకు నిర్మాతల నుంచి ఎంత తీసుకున్నాడు?.. అసలు ఈ పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయో తేల్చి చెప్పాలంటూ మంత్రి అంబటి డిమాండ్ చేశారు. ఆ సినిమా వెనుక పెద్ద స్కామ్ దాగి ఉందని.. చంద్రబాబు అండ్ ముఠా అమెరికాలో చందాలు వసూలు చేసి, ఆ బ్లాక్ మనీని వైట్ చేసి పవన్ కళ్యాణ్‌కు ప్యాకేజీ రూపంలో ఇచ్చారని ఆరోపించారు. వీటన్నింటిపై కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ జరగాలన్న డిమాండ్‌తో అంబటి ఢిల్లీ పర్యటనకు కూడా వెళ్లి రావడం తెలిసిందే. మంత్రి అంబటి ఢిల్లీలో ఎంపీ విజయసాయిరెడ్డితో కలిసిన అనంతరం విలేకరులతో కూడా ఇవే విషయాలు చెప్పారు. ఈ విషయాలు నిజం కాకపోతే పవన్‌కళ్యాణ్ ఎందుకు ఖండించడం లేదనే చర్చ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోంది. దీనిపై ఏం మాట్లాడితే ఏం బయట పడుతుందోనని పవన్ భయపడటం వల్లే 'సినిమా' ప్రస్తావనలు వద్దని సూచించారని జనసేనకు చెందిన ఓ నేత తెలిపారు. సినిమాలను రాజకీయాల్లోకి లాగొద్దని హితవు పలికిన పవన్.. ఆ సినిమాలో అంబటిని అవమానించేలా నృత్యం ఎందుకు పెట్టించాడో సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాజకీయ, సినీ విమర్శకులు పేర్కొంటున్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే మత్స్యకారులకు న్యాయం

- రాష్ట్రంలో 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం
- చంద్రబాబు ఒక్క పోర్టయినా కట్టారా?
- మంత్రి సీదిరి అప్పలరాజు



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కంచిలి, సోంపేట : వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే మత్స్యకారులకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా సోంపేటలోని ఓ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన 'జై మత్స్యకార.. జయహో జగన్'అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మత్స్యకారులంటే చంద్రబాబుకు ద్వేషమని, ఓట్లు వేయించుకోవడానికి మాత్రమే ఇన్నాళ్లూ ఉపయోగించుకున్నారని విమర్శించారు. వైఎస్ జగన్ మాత్రం మత్స్యకార సామాజికవర్గానికి చెందిన మోపిదేవి వెంకటరమణను రాజ్యసభ సభ్యుడిగా, తనను ఎమ్మెల్యే.. ఆపై మంత్రిని చేశారని గుర్తు చేశారు. కుప్పంలో కేజే భరత్‌ను ఎమ్మెల్సీగా చేసి, రానున్న ఎన్నికల్లో చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేయిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక 4 పోర్టులు, 10 హార్బర్లు, 6 జెట్టీలను మంజూరు చేశారని, వాటిలో కొన్ని పనులు జరుగుతున్నాయన్నారు. టీడీపీ హయాంలో ఒక్క పోర్టుకు గానీ, లేదా ఒక్క హార్బర్‌గానీ కనీసం శంకుస్థాపన చేసిన దాఖలాలు ఏమైనా ఉంటే సెల్ఫీ తీసి చూపాలని మంత్రి చాలెంజ్ చేశారు. ఫేజ్–2లో రాష్ట్రంలో 14 చోట్ల జెట్టీల నిర్మాణాన్ని సాగరమాల ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసేందుకు కేంద్రానికి ప్రతిపాదించామని, ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇద్దివానిపాలెంలో జెట్టీ నిర్మాణానికి కూడా ప్రతిపాదించినట్లు మంత్రి సీదిరి వివరించారు.

ఆక్వా రైతును కాపాడుకుందాం..

- హేచరీలు కూడా వారికి అండగా నిలవాలి
- తక్కువ ధరకే సీడ్, ఫీడ్ అందించాలి
- ఎంపీ బీదా మస్తాన్‌రావు, అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం

సాక్షి, అమరావతి : ఆక్వా రైతును కాపాడుకోకుంటే ఆ పరిశ్రమ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు, అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాంలు కంపెనీలను హెచ్చరించారు. ఆక్వా రైతుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, అదే రీతిలో ఈ పరిశ్రమలు కూడా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, హేచరీలు, మందుల కంపెనీల ప్రతినిధులతో శనివారం విజయవాడలో జరిగిన సాధికారత కమిటీ భేటీలో ఎంపీ మస్తాన్‌రావు మాట్లాడుతూ తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలు యూనిట్ విద్యుత్ రూ.8కి సరఫరా చేస్తుండగా.. మన రాష్ట్రంలో మాత్రమే యూనిట్ రూ.1.50కే సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కౌంట్ రూ.210 చొప్పున కొనుగోలు చేసినా ఎగుమతిదారులకు ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. హేచరీలతో పాటు ఫీడ్ ప్లాంట్ నిర్వాహకులు కూడా రైతులపై భారం తగ్గించేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రైతులతో పాటు హేచరీలు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు సంబంధించి ఢిల్లీకి ప్రతినిధుల బృందం వస్తే సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీఆర్‌జెడ్ పరిధిలోని హేచరీలను మూసివేయాలన్న గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అమలు చేయకుండా అడ్డుకోగలిగామని, ఆ మేరకు కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ(సీఏఏ) చట్టసవరణ జరిగేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. వడ్డి రఘురాం మాట్లాడుతూ నాణ్యమైన సీడ్ సరఫరా చేయని హేచరీలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అనధికారిక, నిబంధనలు పాటించని హేచరీలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి ప్రతి నెలా రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించినట్టు వెల్లడించారు.

30 పైసలకే వనామీ సీడ్ సరఫరా

నాణ్యమైన వనామీ సీడ్‌ను 30 పైసలకు రైతులకు అందుబాటులో ఉంచుతామని హేచరీ యజమానులు భరోసా ఇచ్చారు. నాణ్యమైన టైగర్ సీడ్ దొరకని కారణంగా ఉత్పత్తి దెబ్బతిని నష్టపోయామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సీజన్‌లో టైగర్ సీడ్ ఉత్పత్తిని తగ్గించాలని రఘురాం కోరగా.. హేచరీల యజమానులు ఆ మేరకు స్పందించారు. బ్రూడ్ స్టాక్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌పై సెప్టెంబర్ 29న విశాఖలో జరిగే జాతీయ స్థాయి సెమినార్‌లో రైతులను కూడా భాగస్వాములను చేస్తామని హేచరీ ప్రతినిధులు చెప్పారు. జాతీయ రొయ్య హేచరీల సంఘం అధ్యక్షుడు యల్లంకి రవికుమార్, జాతీయ రొయ్య రైతుల సంఘం అధ్యక్షుడు ఐపీఆర్ మోహన్‌రాజు, సీఏఏ డైరెక్టర్ (చెన్నై) పి.శంకరరావు ఎంపెడా రీజనల్ మేనేజర్ జయభేల్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఫ్యామిలీ
చెన్నై
ఆదివారం ॥ 6-8-2023

HAPPY Friendship DAY





ఆ నలుగురు స్నేహితులు

ఇంగ్లీష్ సింగర్, సాంగ్ రైటర్, మ్యూజిషియన్, పీస్ యాక్టివిస్ట్ జాన్ లెనన్ తన 'ఇమేజిన్' పాటలో ఏం అంటాడు?

నీ తల మీద ఆకాశం తప్ప, స్వర్గనరకాలు, మతాలు, కులాలు, సరిహద్దు ద్వేషాలు లేని ఒక కొత్త ప్రపంచం, ఆస్తులు, అంతస్తుల తేడా లేని సరికొత్త సమాజాన్ని ఊహించుకో అంటాడు.

'ఐయామ్ ఏ డ్రీమర్ బట్ ఐయామ్ నాట్ ది వోన్లీ వన్' అని కూడా అంటాడు.

ప్రపంచంలో ఎంతోమందిలాగే ఈ పాటతో ప్రభావితమైన వాళ్లలో బెంగళూరుకు చెందిన నలుగురు స్నేహితులు ఉన్నారు. మెలిషా, వినోద్ లోబో, నితిన్ కుమార్, విగ్నేష్‌లు 'ఇమేజిన్' సాంగ్ స్ఫూర్తితో 'ఇమేజిన్ ట్రస్ట్' ప్రారంభించారు. సేవాకార్యక్రమాలకు సంబంధించి తొలి దశలో భాగంగా 'క్లాత్ బ్యాంక్'కు శ్రీకారం చుట్టారు. దాతల నుంచి సేకరించిన ఈ దుస్తులను పేదలు రూపాయి ఇచ్చి కొనవచ్చు.

friends forever

ఫ్రెండూ... ఇదొక ట్రెండు!

'స్నేహంలో విభేదాలు ఉండవు' అని అనుకోవడానికి లేదు. ఎన్నో కారణాల వల్ల ఫ్రెండ్‌షిప్ బ్రేక్‌డౌన్ కావచ్చు. మళ్లీ కలుసుకోవాలని, మునపటిలా హాయిగా మాట్లాడుకోవాలని ఉన్నా ఏవో ఇగోలు అడ్డుపడుతుంటాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని పాశ్చాత్య దేశాల్లో 'ఇన్విజిబిలియా: థెరపీ విత్ ఫ్రెండ్స్' అనే ట్రెండ్ మొదలైంది. అనగా ఒక సైకాలజిస్ట్ విడిపోయిన ఇద్దరు స్నేహితులను ఒక దగ్గర కూర్చోబెట్టుకొని ఒకటి లేదా రెండు మూడు రోజుల సెషన్‌లతో వారి స్నేహాన్ని తిరిగి పట్టాలకెక్కిస్తారు.

'ఇదంతా ఎందుకు?' అనుకునేవారు దూరం అయిన ఫ్రెండ్‌కు 'సారీ రా' అని మెసేజ్ పెట్టి చూడండి చాలు...'సారీ'కి ఉండే పవర్ ఏమిటో మీకే తెలుస్తుంది!



వన్స్‌మోర్ ఫ్రెండ్‌షిప్ డైలాగ్‌లు

'నిజమైన స్నేహితులు కన్నీటి చుక్కల్లాంటి వారు. మనసు బాధగా ఉన్నప్పుడు చప్పున బయటికి వస్తారు' 'స్నేహంతో పని జరిగినప్పుడు, శత్రుత్వంతో పని ఎందుకు!'
- వన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ ముంబై సినిమా


నిజమైన స్నేహితుడు, స్నేహితుడి తప్పులను తన తప్పులుగా భావించి క్షమిస్తాడు.
- ఏ రస్తే ప్యార్ కే

స్నేహం అనేది ఎలా బతకాలో మాత్రమే కాదు ఎలా చావకూడదో నేర్పుతుంది.
- ఏబీసీడీ-ఎనీబడి కెన్ డ్యాన్స్

స్నేహితుడు చనిపోవచ్చు, స్నేహం చనిపోదు.
- ఎల్‌వోసీ కార్గిల్

స్నేహితులు ఉన్న వారే అసలైన సంపన్నులు
- రంగ్ దే బసంతీ

స్నేహంలోని ఒక నియమం... నో సారీ... నో థ్యాంక్!
- కుచ్ కుచ్ హోతా హై



కాలాతీత స్నేహ గీతం

స్నేహితుల దినోత్సవం సందర్భంగా అంతర్జాలంలో అలనాటి సినిమా 'దోస్తీ' (1964) తప్పనిసరిగా ప్రస్తావనకు వస్తుంది. సత్యన్‌బోస్ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ కొట్టింది. 'బెస్ట్ ఫిల్మ్'తో సహా ఆరు ఫిల్మ్‌ఫేర్ అవార్డ్‌లు గెలుచుకుంది.

ఒక యాక్సిడెంట్‌లో కాలు కోల్పోయిన రాము, కంటి చూపు లేని మోహన్ అనే ఇద్దరు కుర్రాళ్ల మధ్య స్నేహానికి అద్దం పట్టే చిత్రం ఇది. ఈ ఇద్దరు స్నేహితులకు పాట స్నేహితురాలు. అన్నదాత. ఎన్నో కష్టాలు, ప్రలోభాలు ఎదురైనా వారి స్నేహప్రపంచం చెక్కు చెదరదు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా చూడాల్సిన సినిమాలలో ఇదొకటి.

వైరల్

ఔరా అమ్మకచెల్ల... భాంగ్రా స్టెప్పులు వేయడం ఇల్లా!



'ఆఫీసులో ఉద్యోగులు ఏం చేస్తారు?' అనే ప్రశ్నకు... 'ఆఫీసు వర్క్ చేస్తారు' అని మాత్రమే ఊరుకోనక్కర్లేదు. 'భాంగ్రా డ్యాన్స్ కూడా చేస్తారు' అని భేషుగ్గా చెప్పవచ్చు. ఎందుకంటే ఇదిప్పుడు ఒక ట్రెండ్‌గా మారనుంది. విషయంలోకి వస్తే... డల్ వర్క్‌డేకు ఒక కార్పొరేట్ కంపెనీ ఫన్ ట్విస్ట్ ఇచ్చింది.

'పనిచేసింది చాలు. ఇప్పుడిక భాంగ్రా నేర్చుకోండి' అంటూ ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్, డ్యాన్సర్ సాహిల్‌శర్మను ఆఫీసుకు తీసుకువచ్చింది.

'లెట్స్ డ్యాన్స్' అంటూ శర్మ భాంగ్రా స్టెప్పులు స్టార్ట్ చేయడంతో ఉద్యోగులు ఎవరి డెస్కుల దగ్గర వారు అతడిని అనుసరించి డ్యాన్స్ చేయడం మొదలు పెట్టారు.

'ఐ వాంట్ యాన్ ఆఫీస్ లైక్ దిస్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో 2.9 మిలియన్‌ల వ్యూస్ సొంతం చేసుకుంది.

'గుడ్ ఐడియా. 9 టు 5 జాబ్ వల్ల ఉద్యోగులు ఫిజికల్ యాక్టివిటీకి దూరం అవుతున్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల వ్యాయామం చేసినట్లుగా ఉంటుంది. హుషారు వస్తుంది' అని ఒక యూజర్ స్పందించాడు.

దోసే వారు ఎవరురా!



మనసు దోచే దోసె గురించి ఎంత చెప్పినా తక్కువే. దోసె ప్రియుల కోసం సరికొత్త 'ఫుడ్ చాలెంజ్' ముందుకు వచ్చింది. 'ఆరడుగుల పొడవు ఉన్న దోసెను ఒక్క సిట్టింగ్‌లో తినగలరా?' అనే సవాలు విసురుతుంది ఈ ఫుడ్ చాలెంజ్. విజేత పాట్లశ్రమ వృథా పోదు. పదకొండు వేల రూపాయలను నగదు బహుమతిగా ఇస్తారు.

పాపులర్ బ్లాగర్స్ వాణి, సావిలు 'సమ్‌వన్ హు కెన్ ఫినిష్ దిస్?' ట్యాగ్‌తో పోస్ట్ చేసిన 'ఫుడ్ చాలెంజ్' 5.7 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

ఢిల్లీలోని పాపులర్ రెస్టారెంట్ 'దోసె ఫ్యాక్టరీ'లో ఈ ఆరు అడుగుల దోసెను తయారు చేయడంతోపాటు షూట్ చేశారు. మూడు రకాల మసాలాలు, నెయ్యితో తయారు చేసిన ఈ మెగా దోసెకు సాంబార్, చట్నీ, రవ్వ కేసరి కాంబినేషన్‌లుగా ఉంటాయి.

'టైమ్ లిమిట్ లేకపోతే ఈజీగా లాగించవచ్చు' అని కొందరు నెటిజనులు స్పందించారు.

ఖాకీ కిచెన్

కాసేపు లాఠీని పక్కనపెట్టి
గరిటను పట్టుకుందాం
అనుకుని కేరళలోని ఒక పోలీస్ స్టేషన్ వారు
ఈ వానల్లో
వేడివేడిగా వంట చేశారు.
వీడియో కూడా తీశారు.
వాళ్లు లొట్టలేసుకు తింటుంటే
నెటిజన్లు 'ఈ మాత్రం కళాపోషణ' ఉండాలి
అని మెచ్చుకున్నారు.
కాని పోలీసు బాసులు మాత్రం
వేరొకటి తలచారు.
ఏమా వంట? ఏమా వైరల్?

ఆ పోలీసులు ఇంట్లో వంట చేసుకుని ఉంటే బాగుండు. కాని వానాకాలంలో వేడివేడిగా ఏదైనా తినాలనిపించిందో ఏమో, కొంచెం బోర్‌ను బ్రేక్ చేద్దాం అనుకున్నారో ఏమో ఏకంగా స్టేషన్‌లోనే వంట చేశారు. ఆ చేయడం వీడియోలో షూట్ చేసి ఇన్‌స్టాలో పెట్టారు. చూసిన జనం ఈ మాత్రం సర్దా ఉండాల్లే అని ముచ్చట పడితే పోలీసు బాసులు మాత్రం కయ్యిమన్నారు. అసలేం జరిగిందంటే కేరళలోని ఇలవుంతిట్ట అనే స్టేషన్‌లో పోలీసులు వంట చేసుకు తిన్నారు. చికెన్‌ని తేవడం, ముక్కలు కొట్టించడం, కూర చేయడం, మటన్ కూర, దాంతో పాటు చిలగడదుంపల సంగటి కెమెరా ముందు అద్భుతంగా వండారు. పెద్ద పెద్ద అరిటాకులు తెచ్చి స్టేషన్ ఎస్.ఐతో పాటు అందరూ ఆరగించారు. దానికి మంచి పాట జత చేశారు. వీడియో సోషల్ మీడియాలో వదిలారు. ఇంకేముంది... జనం రకరకాల సరదా కామెంట్‌లు చేశారు. 'అప్పుడప్పుడు తినండోయ్... ఎప్పుడూ డ్యూటీయేనా' అన్నారు. కాని ఈ వీడియో పోలీస్ బాస్‌ల కంట పడింది. ఆ ఏరియా ఐ.జి 'ఈ విధంగా డ్యూటీలో వండుకు తినడం ఏ విధంగా విధులకు భంగకరం కాదో' వివరణ ఇమ్మని ఆదేశించాడు. మరి ఐ.జి గారికి ఎక్స్‌ప్లనేషనే పంపుతారో ఇంకో కూర వండి కూల్ చేస్తారో తెలియదు.





హెల్త్

పాదాల వాపు... పలు కారణాలు... పరిష్కారాలు!

సాధారణంగా ఏ బస్సులోనో చాలాసేపు కూర్చుని ప్రయాణం చేశాక... పాదాల్లో వాపురావడం చాలామందిలో కనిపించేదే. ఇది నిరపాయకరమైన వాపు. కానీ కొన్నిసార్లు అలా ఏ కారణం చేత ఆ వాపు వచ్చిందో తెలుసుకోడానికి డాక్టర్‌ను సంప్రదించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ వాపు కొన్నిసార్లు ప్రమాదకరం కావచ్చు. అప్రమత్తంగా ఉండాల్సి రావచ్చు. పాదాలవాపు కనిపించినప్పుడు ఏయే అంశాలపై దృష్టిపెట్టాలన్న అవగాహన కోసమే ఈ కథనం.



కాళ్లలో/పాదాల్లో వాపు కనిపించడాన్ని 'ఎడిమా' అంటారు. దీనికి చాలా కారణాలు ఉంటాయి. ముఖ్యంగా సెల్యులైటిస్, డీప్‌వీన్ థ్రాంబోసిస్ అనే కండిషన్లతో పాటు హార్ట్ ఫెయిల్యూర్, కిడ్నీ ఫెయిల్యూర్, లివర్ ఫెయిల్యూర్... ఈ మూడు కీలక అవయవాల పనితీరు తగ్గడం వల్ల ఇలా జరిగిందేమో చూడాలి. హైపోథైరాయిడిజమ్ వల్ల కూడా ఇలా జరగవచ్చు. దాంతోపాటు కొన్ని మందుల వాడకంతో పాటు, అసలు ఏ కారణమూ తెలియకుండా కూడా పాదాల్లో వాపు రావచ్చు. అయినప్పుడు దానికి అనుగుణంగా చికిత్స అందించాల్సి ఉంటుంది.

కిడ్నీ ఫెయిల్యూర్ వల్ల...

కిడ్నీ ఫెయిల్యూర్‌లో ముఖం మాత్రమే ఉబ్బుతుందని చాలామంది అనుకుంటారు. కానీ కాళ్లవాపూ కనిపిస్తుంది. ఇలాంటప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ నిర్ధారణకు రీనల్ ఫంక్షన్ టెస్ట్ అనే పరీక్ష చేయించి, దానికి అనుగుణంగా చికిత్స అందించాల్సి ఉంటుంది.

లివర్ ఫెయిల్యూర్ వల్ల...

కాలేయ వైఫల్యంలోనూ కాళ్ల వాపు కనిపిస్తుంది. దీని నిర్ధారణ కోసం 'లివర్ ఫంక్షన్ టెస్ట్ - ఎల్ఎఫ్‌టీ' పరీక్ష చేయించి, సమస్య నిర్ధారణ

కాలి సిరల్లో లోపంతో...

కొన్నిసార్లు కాళ్లలోని సిరలు చక్కగా పనిచేయకపోవడం వల్ల రక్తంలోని నీరు అక్కడే ఉండిపోయి, పాదాల వాపు రూపంలో బయటపడుతుంది. ఎక్కువసేపు నిల్చుని పనిచేసే వృత్తుల్లో ఉన్నవారిలో, ఊబకాయం ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువ. పిక్కల్లో నొప్పి, కాళ్ల బరువుగా అనిపించడం, అటు తర్వాత క్రమంగా కాళ్లపైనా, మడమ లోపలి వైపున నల్లటి మచ్చలు, కొంత కాలానికి కాలి సిరలు ఉబ్బి మెలికలు తిరిగి ఉన్నట్లుగా చర్మంలోంచి బయటికి కనిపించడంతో

కాళ్లవాపు ఆ తర్వాత రోజంతా ఉంటుంది ● ఇది కాకుండా సెల్యులైటిస్ అనే కండిషన్‌లోనూ కాళ్ల వాపు కనిపిస్తుంది. అంతేకాదు.. ఇలా వాపు వచ్చిన కారణంగా కాలు కాస్త మెరుపుతో కనిపిస్తుంది ● దీనితో పాటు కాలి సిరల్లో రక్తం గడ్డకట్టడం వల్లకనిపించే 'డీప్ వీన్ థ్రాంబోసిస్ - (డీవీటీ)' అనే కండిషన్‌లో కూడా కాలివాపు కనిపిస్తుంది ● ఈ కండిషన్స్ అన్నింటి నిర్ధారణ కోసం కాలి సిరలకు వీనస్ డాప్లర్ టెస్ట్ అనే పరీక్ష చేయించాలి.

జాగ్రత్తలు / ఫస్ట్‌లైన్ చికిత్స :

● చాలాసేపు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ● వాపు ఉన్న కాళ్లపై ఎలాస్టిక్ స్టాకింగ్స్ తొడగాలి. ఈ జాగ్రత్తలతో కాలి వాపును నివారించవచ్చు. స్టాకింగ్ సిరలకు అది మంచి సపోర్ట్ ఇవ్వడం వల్ల క్రమేణా రక్తం సజావుగా ప్రవహిస్తుంటుంది. ఈ దశలో నిర్లక్ష్యం చేసి, సమస్య ముదిరి 'వేరికోస్ వెయిన్స్'గా పరిణమిస్తే, కాళ్లకు పుండ్లు వంటి దుష్ప్రభావాలు (కాంప్లికేషన్లు) రావచ్చు. ఆయా కండిషన్లకు అనుగుణంగా రేడియాలజీ చికిత్స, శస్త్రచికిత్సలు అవసరం కావచ్చు.

కారణం తెలియకుండా...

కొందరిలో, ముఖ్యంగా 40 ఏళ్ల మహిళల్లో కాళ్ల వాపుతో పాటు మరి కొందరిలో ముఖం, చేతులు కూడా ఉబ్బడం జరగవచ్చు. ఇలా ఎందుకు జరుగుతుందన్న కారణం కొన్నిసార్లు తక్షణం తెలియకపోవచ్చు. వీరికి అన్ని పరీక్షలూ చేసి... నిర్దిష్టంగా ఎలాంటి కారణం లేదని తెలుసుకున్న తర్వాత డైయూరెటిక్స్ వాడాలి. ఆహారంలో ఉప్పు తక్కువగా తీసుకోవాలనీ డాక్టర్లు సూచిస్తారు.

పాటు, అవి పచ్చగా లేక నల్లగా కనిపిస్తే, అది 'వేరికోస్ వెయిన్స్' లేదా ''వీనస్ ఇన్‌సిఫిషియెన్సీ' అనే కండిషన్ కావచ్చు. తొలి దశలో సాయంత్రం మాత్రమే ఉండే

ఊపిరితిత్తుల్లో రక్తపోటు పెరగడం...

ఊపిరితిత్తుల్లో రక్తపోటు పెరగడం వల్ల కూడా పాదాలకు వాపు వస్తుంది. ఊబకాయం ఉన్నవారిలో ఇది ఎక్కువ. ఈ కారణంగా సమస్య వస్తే... నిద్రలో పెద్దగా గురకపెట్టడం, నిద్రనుంచి అకస్మాత్తుగా లేవడం, నిద్రలో ఊపిరి తీసుకోవడం కష్టంగా మారడం కనిపిస్తాయి. వీరు తక్షణం డాక్టర్‌ను సంప్రదించాలి. లంగ్స్‌లో రక్తపోటు పెరగడాన్ని తెలుసుకోవడం కోసం డాక్టర్లు ఎకో పరీక్ష చేయిస్తారు. వయసు 40 దాటి, కాళ్ల వాపులు ఉన్నవారు ఒకసారి తప్పనిసరిగా ఎకో పరీక్ష చేయించడం మంచిది.

చికిత్స : ఊపిరితిత్తుల్లో రక్తపోటు కారణంగా వచ్చే స్లీప్ ఆప్నియాకు తప్పనిసరిగా చికిత్స చేయించాలి. దాంతో స్లీప్ ఆప్నియా సమస్య తగ్గి, కాళ్ల వాపూ తగ్గుతుంది.

గుండె పంపింగ్ తగ్గడం వల్ల...

గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గినప్పుడు పాదాల వాపు కనిపిస్తుంది. ఒక్కోసారి రక్తపోటు పెరగడమూ జరుగుతుంది. గుండెజబ్బు కారణంగా రెండు కాళ్లలోనూ వాపు కనిపిస్తుంది. ముందుగా కాలి ముందు భాగంలోనూ... ఆ తర్వాత మడమ భాగంలో వాపు వస్తుంది. మొదట్లో నొప్పి ఉండదు. ఆయాసం, నడవలేకపోవడం జరగవచ్చు. ఈ లక్షణాలు కనిపిస్తే తక్షణం మెడికల్ స్పెషలిస్ట్ / గుండె వైద్య నిపుణులను కలవాలి. గుండెజబ్బు వల్లనే పాదాల వాపు వచ్చిందా అన్న విషయం తెలుసుకోవడం కోసం బీఎన్‌పీ అనే రక్తపరీక్ష చేయించి, ఈ విలువ 100 కంటే ఎక్కువగా ఉంటే గుండె సమస్య ఉందేమోనని అనుమానించాలి. అప్పుడు గుండె నిపుణుల ఆధ్వర్యంలో ఈసీజీ, ఎకోకార్డియోగ్రఫీ వంటి పరీక్షలు చేయించుకోవాలి.

చికిత్స :

ఇది గుండెజబ్బు కారణంగానే జరిగితే డైయూరెటిక్స్ అనే మందులు వాడాల్సి ఉంటుంది. ఇవి మూత్రం రూపంలో దేహంలోంచి నీటిని బయటకు పంపిస్తాయి. అయితే గుండె జబ్బు ఉన్నప్పుడు మాత్రమే ఈ డైయూరెటిక్స్ వాడాలి, లేకపోతే అవి ప్రమాదకరంగా పరిణమించవచ్చు. అంతేకాదు... గుండెజబ్బు కాకుండా ఇతర కారణాల వల్ల కాలి వాపు వచ్చి ఉంటే... ఆ మూల కారణాన్ని కనుగొనే అవకాశం ఉండక, ఇతరత్రా సమస్యలు రావచ్చు.



డాక్టర్ జగదీశ్ కుమార్ .వి
సీనియర్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్

ఇవేగాక... ఇతర సమస్యల్లో కూడా...

ఇక్కడ పేర్కొన్న సమస్యలతో పాటు అనేక ఇతర సమస్యల వల్ల కూడా కాళ్ల/పాదాల వాపు రావచ్చు. కొన్ని ప్రోటీన్ల లోపం, మహిళల్లో కటి భాగంలో వచ్చే క్యాన్సర్లలో కూడా కాళ్ల వాపు రావచ్చు. కొందరు గర్భవతుల్లో కాలి సిరలు సామర్థ్యం తగ్గడం, కొన్నిసార్లు థైరాయిడ్ హార్మోన్ లోపించినప్పుడూ వాపు రావచ్చు. ఇలాంటి సందర్భాల్లో జనరల్ ఫిజీషియన్‌ను సంప్రదించి, తగిన పరీక్షలు చేయించడం, తదనుగుణంగా చికిత్సలు అవసరం.

రాడిక్యులోపతి అంటే...?

మెడలోని వెన్ను ఎముకలు అరిగి... అవి దగ్గరగా రావడంతో వెన్నుపూసల నుంచి వివిధ అవయవాలకు వచ్చే నరాలపై ఒత్తిడి పడుతుంటుంది. ఆ నొప్పిని 'స్పాండిలోసిస్' అంటారు. మొదట్లో అది స్పాండిలోసిస్ అని తెలియక నొప్పి నివారణ మందులు వాడుతుంటారు. కానీ అసలు సమస్య వల్ల కొద్ది రోజులు లేదా నెలల్లోనే నొప్పి మళ్లీ తిరగబెడుతుంది. మెడ నుంచి చేతి వరకూ పాకుతుంది. వేళ్లకు స్పర్శ తగ్గడం, తిమ్మిర్లలా అనిపిస్తుంది. అలాగే నడుము నుంచి కాళ్లలోకీ పాకవచ్చు. ఇలా ఈ నొప్పి చేతులూ, వేళ్లవరకూ పాకుతూ స్పర్శ కోల్పోయే పరిస్థితినీ, అలాగే నడుము నుంచి కాళ్లలోకి నొప్పి పాకడాన్ని ర్యాడిక్యులోపతిగా చెప్పవచ్చు.



రాడిక్యులోపతికి కారణాలు... చేతులు, కాళ్ల నొప్పుల రూపంలో ర్యాడిక్యులోపతి రెండు రకాలుగా వస్తుంది. మెడ దగ్గర సర్వైకల్ ఎముకల్లో నరాలు నలగడం వల్ల మెడ నుంచి చేతుల్లోకీ, అలాగే నడుము దగ్గర లంబార్ వెన్నుపూసల్లోంచి వచ్చే నరాలు నలగడం వల్ల నడుము నుంచి కాళ్లలోకీ నొప్పి పాకుతుంది. చేతి విషయానికి వస్తే... సమస్య స్టేజ్-1లో నొప్పి- భుజానికీ, చేతికీ పాకుతుంది. అదే స్టేజ్-2లో భుజం, చేయి ప్రభావితం కావడంతో పాటు చేతి వేళ్లకు స్పర్శ కొంతమేర తగ్గుతుంది. స్టేజ్-3కి చేరితే చేతి కండరాలు ఒకింత చచ్చుబడినట్లుగా కావచ్చు, వేళ్లు ముందులాగా చురుగ్గా కదిలించలేకపోవచ్చు. ఇక కాళ్ల విషయంలోనూ ఇలాంటి సమస్యలే వచ్చే అవకాశం ఉంది.

చికిత్స... డాక్టర్ సలహా మేరకు గాబాపెంటిన్ వంటి మాత్రలు నొప్పితీవ్రతను బట్టి రోజూ 2 - 3 వరకు తగిన మోతాదులో వాడాలి. అవసరాన్ని బట్టి అసెక్లోఫినాక్ వంటి నొప్పినివారణ మాత్రల్ని కూడా వాడాల్సి రావచ్చు. మందులతో పాటు కొన్ని జాగ్రత్తలు పాటించడమే ర్యాడిక్యులోపతి చికిత్సలో మరీ ముముఖ్యమైన అంశం.

జాగ్రత్తలు... ● పడుకునేటప్పుడు తలగడ కేవలం తల కింది వరకే కాకుండా, మెడకు సపోర్ట్ దొరికేలా భుజాల వరకూ ఉండేలా చూసుకోవాలి. ● తలగడ లేకపోతే బెడ్‌షీట్‌ను నాలుగు ఇంచుల ఎత్తుగా ఉండేలా మడత వేసి తల కిందా; అలాగే దాని మీద ఓ టర్కీ టవల్‌ను రోల్ చేసినట్లుగా చుట్టి మెడకింద పెట్టుకోవాలి. ● ఈ సమస్య ఉన్నప్పుడు కొందరు చెబుతున్నట్లుగా తలగడ లేకుండా పడుకోవడం అన్నది సరికాదు. తలగడ ఉండటం వల్లనే తప్పనిసరిగా మెడకూ, భుజాలకు సపోర్ట్ ఉంటుంది ● నడుము దగ్గర వచ్చే నొప్పి నివారణకు ముందుకు ఒంగకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి ● బరువైన వస్తువులు... అంటే నీళ్ల బకెట్లు, సూట్‌కేసులు, బ్రీఫ్‌కేసుల వంటివీ, అలాగే తలపైన మూటలు, గంపలు వంటి బరువైనవి ఎత్తుకోకూడదు.



డాక్టర్ సుధీర్ రెడ్డి
సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్

గర్భవతుల్లో ఛాతీలో మంట తగ్గడం ఎలా? మెడిటిప్

గర్భవతుల్లో గుండెల్లో లేదా ఛాతీలో మంటగా ఉండటం, తేన్పులు, అజీర్తి ఫీలింగ్... ఇవన్నీ చాలా సాధారణంగా కనిపించే సమస్యలు. అయితే స్త్రీ, పురుషులు అనే భేదం లేకుండా చాలామందిలో ఈ సమస్య కనిపించినప్పటికీ గర్భవతుల్లో... మరీ ముఖ్యంగా ఐదారు నెలల గర్భిణిగా ఉన్నప్పుడు ఈ లక్షణాలు ఎక్కువ.



కారణాలివి... గర్భవతుల్లో ప్లాసెంటా నుంచి ప్రొజెస్టెరాన్ హార్మోన్ ఉత్పత్తి అవుతుంటుంది. నెలలు నిండుతూ గర్భసంచిలో పిండం పెరుగుతున్న కొద్దీ... దానికి మరింతగా చోటు కల్పించడానికి గర్భసంచి కండరాలు వదులయ్యేలా చేయడం కోసం ప్రకృతిపరమైన ఏర్పాటిది. ఈ హార్మోన్ కేవలం గర్భసంచినే కాకుండా జీర్ణాశయం-అన్నవాహిక మధ్యన ఉండే 'లోవర్ ఈసోఫేజియల్ స్ఫింక్టర్'పైనా ప్రభావం చూపుతుంది. దాంతో ఆ స్ఫింక్టర్ వదులై, జీర్ణరసాలు పైకి ఎగజిమ్మడంతో గర్భవతుల్లో ఈ సమస్య కనిపిస్తుంది.

ఇవీ సూచనలు... ● ఆహారంలో కారం, మసాలాలూ, వేపుళ్లు పరిమితంగా తీసుకోవాలి. మజ్జిగ, పెరుగు వంటివి తీసుకోవాలి ● ఒకేసారి ఎక్కువ మోతాదుల్లో కాకుండా చిన్న చిన్న మోతాదుల్లో ఎక్కువసార్లు తినాలి ● భోజనం పూర్తికాగానే పడుకోకూడదు. కాసేపు అటూ ఇటూ తిరగాలి ● పడుకునే సమయంలో తలగడ పెట్టుకుని, తల కాస్త ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి ● అప్పటికీ సమస్య తగ్గకపోతే డాక్టర్ల పర్యవేక్షణలో మాత్రమే యాంటాసిడ్స్ వాడాలి.

కార్తీక్ జోడీకి టైటిల్, రన్నరప్‌గా శ్రీవల్లి ద్వయం

కజకిస్తాన్‌లోని ఆస్తానలో జరిగిన ఐటీఎఫ్ ప్రపంచ టెన్నిస్ టూర్ ఫ్యూచర్స్ టోర్నీలో హైదరాబాద్ క్రీడాకారులు సత్తా చాటుకున్నారు. పురుషుల డబుల్స్ ఈవెంట్‌లో గంటా సాయికార్తీక్ రెడ్డి-సిద్ధాంత్ బంటియా జోడీ విజేతగా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో కార్తీక్-సిద్ధాంత్ జోడీ 7-5, 6-7 (13/15), 10-4తో గ్లింకా డానిల్-కార్ల్ కియుర్ సార్ (ఈస్తోనియా) జంటపై గెలుపొందింది. ఇక్కడే జరిగిన మహిళల ప్రెసిడెంట్ కప్ ఫైనల్లో మూడో సీడ్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక-వైదేహి చద్దారి జంట 7-6 (7/5), 3-6, 5-10తో టాప్‌సీడ్ ఎరికసేన- అరకవా (జపాన్) ద్వయం చేతిలో పోరాడి ఓడింది. దీంతో శ్రీవల్లి జోడీ రన్నరప్‌తో తృప్తిపడింది.





అంతర్జాతీయ వేదికపై భారత ఆర్చర్లు అద్భుతం చేశారు...గతంలో ఎన్నడూ చూపించని ప్రదర్శనతో కొత్త చరిత్రను సృష్టించారు... గురి తప్పకుండా లక్ష్యం చేరిన బాణాలతో మన ఆర్చర్లు ప్రపంచ చాంపియన్లుగా నిలిచారు...అటు మహిళల విభాగంలో అదితి స్వామి, ఇటు పురుషుల విభాగంలో ప్రవీణ్ ఓజస్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణాలు సాధించి శిఖరాన నిలిచారు. ఈ మెగా ఈవెంట్ చరిత్రలో భారత్‌కు తొలి వ్యక్తిగత స్వర్ణం అందించి అదితి ఆనందం పంచిన కొద్ది సేపటికే ప్రవీణ్ కూడా పసిడి గెలవడంతో 'డబుల్ ధమాకా' మోగింది!



ఓజస్ ఆఖరి 3 బాణాలు





అదితి ఆఖరి 3 బాణాలు



అదరహో అదితి... ఓహో ఓజస్

- ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు
- విజేతలుగా నిలిచిన అదితి స్వామి, ఓజస్ ప్రవీణ్

> చాలా గర్వంగా ఉంది. 17 ఏళ్లకే ఈ ఘనత సాధించడం సంతోషంగా అనిపిస్తోంది. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో 52 సెకన్ల మన జాతీయ గీతం వినపడాలని కోరుకున్నాను. పూర్తి ఏకాగ్రతతో షాట్‌పై దృష్టి పెట్టడంతో లక్ష్యం తప్పలేదు. ఇది ఆరంభం మాత్రమే. దేశం తరఫున మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా
>
> – అదితి స్వామి

బెర్లిన్: వరల్డ్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో ఒకే రోజు భారత్ తరఫున ఇద్దరు చాంపియన్‌లుగా నిలిచారు. శనివారం జరిగిన ఈ పోటీల కాంపౌండ్ విభాగంలో ముందుగా మహారాష్ట్రకు చెందిన అదితి గోపీచంద్ స్వామి అగ్రస్థానం సాధించింది. ఫైనల్లో 17 ఏళ్ల అదితి 149–147 స్కోరుతో మెక్సికోకు చెందిన ఆండ్రీయా బెసెరాపై విజయం సాధించింది. పురుషుల కాంపౌండ్ ఫైనల్లో ఓజస్ ప్రవీణ్ దేవ్‌తలే 150–147 తేడాతో ల్యూకాజ్ జిలస్కీ (పోలాండ్)ను ఓడించాడు. వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన నెల రోజుల్లోపే సీనియర్ విభాగంలోనూ అదితి విశ్వ విజేత కావడం విశేషం కాగా...టోర్నీ చరిత్రలో పురుషుల విభాగంలోనూ భారత్‌కు ప్రవీణ్ సాధించిందే తొలి స్వర్ణం. వీరిద్దరూ మహారాష్ట్ర సతారాలోని అకాడమీలో ఒకే చోట శిక్షణ పొందుతున్నారు. ఓవరాల్‌గా 3 స్వర్ణాలు, ఒక కాంస్యంతో (మొత్తం 4 పతకాలు) సాధించి భారత్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో తమ అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసింది. శుక్రవారం భారత్ మహిళల టీమ్ విభాగంలో స్వర్ణం సాధించింది.

పూర్తి ఆధిపత్యం...

డిఫెండింగ్ చాంపియన్ సారా లోపెజ్‌ను ప్రీక్వార్టర్స్‌లో ఓడించిన బెసెరా, అదితి మధ్య ఫైనల్ పోటాపోటీగా సాగింది. తొలి మూడు బాణాలను సమర్థంగా సంధించిన అదితి మొదటి రౌండ్‌లోనే 30–29తో ఆధిక్యంలో నిలిచింది. నాలుగు రౌండ్‌లు ముగిసే సరికి 12 బాణాలను లక్ష్యం వద్దకు చేర్చిన అదితి మూడు పాయింట్లు ముందంజలో ఉంది. చివరి రౌండ్‌లో మాత్రం ఒక బాణంతో '9' మాత్రమే స్కోర్ చేసినా...అప్పటికే ఆమె విజేత కావడం ఖాయమైంది. శనివారం సెమీస్, ఫైనల్‌లోనూ 149 పాయింట్లు సాధించిన అదితి మొత్తం నాలుగు పాయింట్లు మాత్రమే కోల్పోయింది. ఫైనల్లో చివరి నాలుగు అవకాశాల్లోనూ ఆమె 30 పాయింట్లు సాధించడం విశేషం. పురుషుల విభాగంలో కూడా ప్రవీణ్ 'పర్‌ఫెక్ట్ స్కోర్'తో పసిడి గెలుచుకున్నాడు. ప్రవీణ్ ఎక్కడా ఎలాంటి పొరపాటు చేయకపోగా, ఒత్తిడిలో పడిన ల్యూకాజ్ చివర్లో ఒక పాయింట్ పోగొట్టుకొని రజతంతో సంతృప్తి చెందాడు.

జ్యోతి సురేఖకు కాంస్యం

ప్రపంచ చాంపియన్‌షిప్ వ్యక్తిగత విభాగంలో 2019లో కాంస్యం, 2021లో రజతం సాధించి ఈ సారి స్వర్ణంపై గురి పెట్టిన ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖకు నిరాశ ఎదురైంది. కాంపౌండ్ విభాగంలో సురేఖ మూడో స్థానంలో నిలిచి కాంస్యం గెలుచుకుంది. సెమీ ఫైనల్లో సురేఖ 145 – 149 స్కోరుతో అదితి స్వామి చేతిలో ఓటమి పాలైంది. అయితే మూడో స్థానం కోసం జరిగిన పోరులో సురేఖ చక్కటి ప్రదర్శనతో 150 స్కోరు నమోదు చేసింది. ఆమె 150 - 146 స్కోరుతో తుర్కియేకు చెందిన ఐపెక్ తోమ్రుక్‌ను ఓడించింది. ఓవరాల్‌గా



ఆర్చరీ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సురేఖకు ఇది ఎనిమిదో పతకం. టీమ్, వ్యక్తిగత విభాగాల్లో కలిపి ఆమె ఒక స్వర్ణం, 4 రజతాలు, 3 కాంస్యాలు గెలుచుకుంది.

గెలుపు బాట పడతారా!

- టీమిండియాపై ఒత్తిడి
- నేడు వెస్టిండీస్‌తో రెండో టి20 మ్యాచ్
- రా.గం. 8 నుంచి డీడీ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం



ప్రావిడెన్స్ (గయానా): వెస్టిండీస్‌పై టెస్టు, వన్డే సిరీస్ నెగ్గిన భారత్‌కు తొలి టి20లో అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. సాధారణ లక్ష్యాన్నీ ఛేదించలేక చతికిలపడిన జట్టు ఓటమిని కొనితెచ్చుకుంది. ఈ నేపథ్యంలో మళ్లీ కోలుకొని స్థాయికి తగినట్లుగా సత్తా చాటడం అవసరం. ఇలాంటి స్థితిలో నేడు విండీస్‌తో రెండో టి20 మ్యాచ్‌కు హార్దిక్ సేన సిద్ధమైంది. తొలి టి20లా ఆదమరిస్తే మాత్రం ఇక్కడ కుదరదు. అందుకోసం నిలకడలేని బ్యాటింగ్ ఆర్డర్ మారాలి. స్పిన్ మ్యాజిక్, పేస్ పదును పెరగాలి. గత మ్యాచ్‌లా తేలిగ్గా తీసుకోకూడదు. సీనియర్లు రోహిత్, కోహ్లిలు ఆడకపోవడం వల్లే ఓటమంటే కుదరదు. ఎందుకంటే గత మ్యాచ్ బరిలోకి దిగిన వారంతా ఐదారేళ్లుగా ఐపీఎల్‌లో విశేషంగా రాణిస్తున్నవారే! ఐపీఎల్‌లో అతి తక్కువ అనుభవమున్న తిలక్‌వర్మే మొదటి మ్యాచ్‌లోనే చక్కగా ఆడితే... ఐపీఎల్ హిట్లర్లు ఇషాన్ కిషన్, గిల్, సూర్యకుమార్, సంజూ సామ్సన్, అక్షర్, హార్దిక్ పాండ్యా ఇంకెలా ఆడాలి. కాబట్టి సాకులు వెతక్కుండా బ్యాటర్లు తమ శైలిలో మెరుపులు మెరిపిస్తే పరుగులు, విజయం కష్టం కానేకాదు. ఇక విండీస్ విషయానికొస్తే చెసిన తక్కువ స్కోరునే నిలబెట్టుకొని మరీ ఈ సిరీస్‌లో శుభారంభం చేసింది. ప్రపంచ శ్రేణి టి20 స్పెషలిస్టులున్న విండీస్ ఇప్పుడు మరింత ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. ఈ నేపథ్యంలో ఒత్తిడంతా భారత్‌పైనే ఉంది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం కానీ మ్యాచ్‌కు వాన ముప్పు ఉంది.

ట్రాక్‌పై విషాదం

13 ఏళ్ల రేసర్ దుర్మరణం

చెన్నై: బెంగళూరుకు చెందిన 13 ఏళ్ల కుర్రాడు కొప్పారం శ్రేయస్ హరీశ్‌కు రేసింగే ప్రాణం. మోటార్‌సైకిల్ రేసింగ్‌లో బుల్లెట్‌లా దూసుకెళ్లే ఈ రైడర్ తన కలల్ని సాకారం చేసుకోకముందే కన్నవాళ్లకు కన్నీళ్లను మిగిల్చివెళ్లాడు. తనకెంతో ఇష్టమైన ట్రాకే అతని ప్రాణం తీసింది. రేసింగ్‌లో మెరికగా చిరుప్రాయంలోనే జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన ఈ టీనేజ్ కుర్రాడు శనివారం పోల్ పొజిషన్‌తో భారత జాతీయ మోటార్‌సైకిల్ రేసింగ్ చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొన్నాడు. రేసు ప్రారంభమైన కాసేపటికే మెరుపు వేగంతో దూసుకెళ్తున్న అతని బైక్ 'టర్న్–1' (మలుపు) వద్ద అదుపుతప్పింది. వేగంతో ఉండటం, కిందపడగానే తలకు బలయమైన గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.



ఫైనల్లో ప్రణయ్

ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్



సిడ్నీ: భారత స్టార్ షట్లర్ హెచ్.ఎస్. ప్రణయ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిలే లక్ష్యంగా ఫైనల్లోకి ప్రవేశించాడు. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్–500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల మధ్యే జరిగిన సెమీఫైనల్లో ప్రణయ్ వరుస గేముల్లో విజయం సాధించాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీస్‌లో 31 ఏళ్ల ప్రణయ్ 21–18, 21–12తో సహచరుడు ప్రియాన్షు రజావత్‌పై అలవోక విజయం సాధించాడు. ఆదివారం జరిగే టైటిల్ పోరులో ప్రపంచ 9వ ర్యాంకర్ ప్రణయ్... చైనాకు చెందిన వెంగ్ హాంగ్‌యంగ్‌తో తలపడతాడు. మరో సెమీస్‌లో 24వ ర్యాంకర్ హాంగ్‌యంగ్ 21–19, 13–21, 21–13తో మలేసియాకు చెందిన 17వ ర్యాంకర్ లీ జి జియాపై పోరాడి గెలిచాడు. కాగా హాంగ్‌యంగ్‌పై భారత ఆటగాడికి టైటిల్ గెలిచిన అనుభవం వుంది. గత మేలో కౌలాలంపూర్‌లో జరిగిన మలేసియన్ మాస్టర్స్ సూపర్–500 టోర్నమెంట్‌లో అతన్ని ఓడించే ప్రణయ్ విజేతగా నిలిచాడు. ఈ సీజన్‌లో రెండో టైటిల్‌పై కన్నేసిన భారత షట్లర్ ఇపుడు అడుగు దూరంలో ఉన్నాడు.

సినిమా

ప్రతి ఒక్కరి జీవిత పుస్తకంలో స్నేహానికి ముఖ్యమైన పేజీలు ఉంటాయి. స్నేహితులు లేనివాళ్లు దాదాపు ఉండరు. అసలు స్నేహం లేకుండా జీవితమే ఉండదంటే అతిశయోక్తి కాదు. కష్ట సుఖాల్లో దోస్త్ మేరా దోస్త్ అని చెప్పుకునే ఫ్రెండ్ ఒకరుంటే అంతకన్నా మించినది ఏం ఉంటుంది? కొన్ని సినిమాల్లో స్నేహానికి చాలా ప్రాధాన్యం ఉంటుంది. ఇలా వెండి తెరపై ప్రస్తుతం కొనసాగుతున్న కొందరు స్టార్స్ దోస్తీ గురించి తెలుసుకుందాం.



● ప్రభాస్ ● అల్లు అర్జున్ ● నాని

దోస్త్ మేరా దోస్త్

ఫ్రెండ్‌షిప్ డే స్పెషల్



● పృథ్వీరాజ్



● జగదీశ్



● శ్రుతీహాసన్

సలార్ స్నేహం

అమ్మకు ఇచ్చిన మాట తాలూకు లక్ష్యం ఓ వైపు.. తన మిత్రుడి రక్షణ మరోవైపు... సలార్‌కి ఉన్న రెండు పెద్ద బాధ్యతలు ఇవి. ప్రభాస్ టైటిల్ రోల్‌లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'సలార్'. శ్రుతీహాసన్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అమ్మకు ఇచ్చిన మాట, స్నేహితుణ్ణి రక్షించుకోవాల్సిన బాధ్యత.. ఈ రెండింటి మధ్య నలిగిపోయే హీరో పాత్రను ప్రభాస్ చేస్తున్నారని టాక్. అలాగే ఈ సినిమాలో ఫ్రెండ్‌షిప్‌కి సంబంధించి ఓ స్ట్రాంగ్ ఎపిసోడ్‌ను ప్రశాంత్ నీల్ డిజైన్ చేశారని, ఈ సన్నివేశాలు ప్రేక్షకుల హృదయాలను తాకే విధంగా ఉంటాయని సమాచారం. కాగా 'సలార్' కథలో పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలో కాస్త నెగటివ్ షేడ్స్ ఉన్నప్పటికీ ప్రభాస్‌కు ఫ్రెండ్‌గా కనిపిస్తారని ఫిల్మ్‌నగర్ భోగట్టా. విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలోని తొలి భాగం 'సలార్: సీజ్ ఫైర్' సెప్టెంబరు 28న రిలీజ్ కానుంది.

హాయ్ ఫ్రెండ్

స్నేహానికి ఏజ్‌తో, జెండర్‌తో పని లేదు. ఓ అమ్మాయి, ఓ అబ్బాయి మధ్య ఉండే స్నేహం నేపథ్యంలో చిరంజీవి 'ఇద్దరు మిత్రులు', వెంకటేశ్ 'వసంతం', సిద్ధార్థ్ 'ఓ.. మై ఫ్రెండ్' వంటి చిత్రాలు వచ్చాయి. తాజాగా ఈ జాబితాలో ఓ సినిమా చేరనుందని టాక్. అదే నాని హీరోగా నటిస్తున్న 'హాయ్ నాన్న'. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతీహాసన్ కీలక పాత్ర చేస్తున్నారు. శ్రుతీది నాని ఫ్రెండ్ క్యారెక్టర్ అని, వీరి కాంబినేషన్ సీన్స్ బాగుంటాయని టాక్. శౌర్యువ్ దర్శకత్వంలో మోహన్ చెరుకూరి, డా. విజయేందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబరు 21న విడుదల కానుంది.

పుష్పగాడి ఫ్రెండ్

'ఆర్య' సినిమాలో ప్రేమలోని ఓ కొత్త కోణాన్ని ప్రేక్షకుల ముందుకు తెచ్చారు హీరో అల్లు అర్జున్–దర్శకుడు సుకుమార్. అలాగే 'ఆర్య 2'లో ఫ్రెండ్‌షిప్‌లోని మరో కోణాన్ని చూపించింది ఈ కాంబినేషన్. ఇప్పుడు 'పుష్ప'తో మరోసారి స్నేహాన్ని చూపించారు. హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'పుష్ప'. ఇందులో పుష్పరాజ్ పాత్రలో అల్లు అర్జున్ నటించగా, ఆయన ఫ్రెండ్ కేశవగా జగదీష్ నటించారు. పుష్పరాజ్, కేశవల మధ్య ఉన్న స్నేహం ఆడియన్స్‌కు భలే అనిపిస్తుంటుంది. సినిమాలో పుష్ప చేసే ప్రతి పనిలో కేశవ ఉంటుంటాడు. ఫ్రెండ్‌కు పుష్పరాజ్ ఇచ్చే ఇంపార్టెన్స్ అది. పుష్పరాజ్, కేశవల బాండింగ్‌ను 'పుష్ప: ది రైజ్'లో కొంత చూశాం. అలాగే 'పుష్ప' మలి భాగం 'పుష్ప: ది రూల్'లోనూ వీరి ఫ్రెండ్‌షిప్ కొనసాగుతుంది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న 'పుష్ప: ది రూల్' వచ్చే ఏడాది విడుదల కానుంది.

ఈ చిత్రాలే కాదు.. మరికొన్ని చిత్రాలు కూడా స్నేహం ఓ ప్రధానాంశంగా తెరకెక్కుతున్నాయి.

ట్రైలర్ ఎమోషనల్‌గా ఉంది

– నాగార్జున

‘‘మిస్టర్ ప్రెగ్నెంట్’ అనగానే మగవాళ్లు ఎలా ప్రెగ్నెంట్ అవుతారు? ఆ అంశాన్ని ఎలా చూపించారు? అనే ఇంట్రస్ట్ క్రియేట్ అయ్యింది. ట్రైలర్ చూశాక సినిమా చూడాలనే ఆసక్తి ఏర్పడింది. ట్రైలర్ ఎమోషనల్‌గా చాలా బాగుంది’’ అన్నారు నాగార్జున. సోహైల్, రూపా కొడవయూర్ జంటగా శ్రీనివాస్ వింజనంపాటి దర్శకత్వంలో అప్పిరెడ్డి, రవిరెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'మిస్టర్ ప్రెగ్నెంట్'. శనివారం జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జున మాట్లాడుతూ– ‘‘సోహైల్ ఈ సినిమాను పట్టుదలతో చేశాడనిపిస్తోంది. శ్రీనివాస్‌కు ఇది తొలి సినిమానే అయినా డిఫికల్ట్ సబ్జెక్ట్‌ను బాగా తెరకెక్కించాడని అర్థమవుతోంది. ఈ సినిమా హిట్ అవ్వాలి’’ అన్నారు. ‘‘మిస్టర్ ప్రెగ్నెంట్’లో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ రెండూ ఉంటాయి’’ అన్నారు సోహైల్. ‘‘ఎంతోమంది ప్రతిభావంతులను పరిచయం చేసిన ఘనత నాగార్జున గారికే దక్కింది’’ అన్నారు రవిరెడ్డి సజ్జల. ‘‘యూనిక్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేశాం’’ అన్నారు వెంకట్ అన్నపరెడ్డి. ‘‘మహిళా ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించాలి’’ అన్నారు అప్పిరెడ్డి. ‘‘డెలివరీ కోసం అమ్మ పడే కష్టాన్ని తీసుకున్న ఓ నాన్న కథ ఇది’’ అన్నారు శ్రీనివాస్ వింజనంపాటి.



● సోహైల్, నాగార్జున, రూపా కొడవయూర్

చంద్రముఖి

ఆత్మవిశ్వాసం.. ఆత్మాభిమానం.. ఎదురులో ఉన్నది రాజు అయినా ఎదిరించి నిలబడే ధైర్యం.. ఈ లక్షణాలన్నీ ఉన్న చంద్రముఖిగా కనిపించనున్నారు కంగనా రనౌత్. రజనీకాంత్, నయనతార, ప్రభు, జ్యోతిక కాంబినేషన్‌లో పి. వాసు తెరకెక్కించిన 'చంద్రముఖి' సీక్వెల్ 'చంద్రముఖి 2'లో కంగనా టైటిల్ రోల్ చేశారు. శనివారం ఆమె లుక్‌ని విడుదల చేశారు. కంగనా కాస్ట్యూమ్స్‌ని ప్రముఖ బాలీవుడ్ డిజైనర్ నీతు లుల్లా డిజైన్ చేశారు. రాఘవా లారెన్స్ లీడ్ రోల్‌లో పి. వాసు దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతం అందించగా, ఆర్.డి. రాజశేఖర్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు. 'చంద్రముఖి 2' వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్‌లో రిలీజ్ కానుంది.



● కంగనా రనౌత్

నవ్వించే ప్రేమ్‌కుమార్

సంతోష్ శోభన్, రాశీ సింగ్, రుచిత సాధినేని హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రేమ్ కుమార్'. రైటర్ అభిషేక్ మహర్షి దర్శకత్వంలో శివ ప్రసాద్ పన్నీరు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 18న విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో సంతోష్ శోభన్ మాట్లాడుతూ– ‘‘దర్శక–నిర్మాతలు నమ్మడంవల్లే ఈ సినిమా ఇంత దూరం వచ్చింది. నా సినిమాల్లో నటించిన అభిషేక్ దర్శకుడు అవుతాడని ఊహించలేదు. భవిష్యత్‌లో హ్యూమర్‌కి తనో బ్రాండ్ అవుతాడనిపిస్తోంది. 'ప్రేమ్‌కుమార్' రెండు గంటలు నవ్వించే చిత్రమవుతుంది’’ అన్నారు. ‘‘ఈ సినిమా చూస్తున్నప్పుడు మన ఫ్రెండ్స్ గుర్తొస్తారు. బయట మనం ఎలా ఉంటామో అవే పాత్రలను ఈ సినిమాలో చూస్తాం’’ అన్నారు అభిషేక్ మహర్షి. ‘‘ప్రేక్షకులను నవ్వించాలని చేసిన సినిమా ఇది’’ అన్నారు శివ ప్రసాద్.



● సంతోష్ శోభన్, రాశీ సింగ్

వెనక్కి తిరిగి చూసుకుంటే ఫీలవ్వకూడదు!

– కీర్తి సురేష్

‘‘నాకు ఒక సిస్టర్ ఉంది. బ్రదర్‌లాంటి ఫ్రెండ్ ఒకరు ఉన్నారు. 'భోళా శంకర్' చేశాక మెహర్ రమేష్‌లాంటి అన్నయ్య దొరికారు’’ అన్నారు కీర్తీ సురేష్. చిరంజీవి టైటిల్ రోల్‌లో మెహర్ రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మించిన చిత్రం 'భోళా శంకర్'. చిరంజీవి సరసన తమన్నా నటించగా, ఆయన చెల్లెలి పాత్రను కీర్తి సురేష్ చేశారు. ఈ నెల 11న ఈ చిత్రం రిలీజ్ కానున్న సందర్భంగా కీర్తీ సురేష్ చెప్పిన విశేషాలు.

● 'భోళా శంకర్'లో చిరంజీవిగారి చెల్లెలి ఆఫర్ వచ్చినప్పుడు రజనీకాంత్‌గారి చెల్లెలిగా చేసిన 'అన్నాత్తే' ('పెద్దన్న') పూర్తి చేశాను. అందుకే వెంటనే చెల్లెలిగా అంటే ఫర్వా లేదా? అని మెహర్ రమేష్‌గారితో అన్నాను. అయినప్పటికీ సూపర్ స్టార్ రజనీకాంత్‌గారికి చెల్లెలిగా నటించిన వెంటనే మెగాస్టార్ చిరంజీవిగారి చెల్లెలిగా అంటే ఇంకేం కావాలి? అనిపించింది. దాంతో పాటు చిరంజీవిగారితో ఒక్క ఫ్రేమ్‌లో అయినా డ్యాన్స్ చేయాలనుకున్న నాకు రెండు పాటలు చేసే చాన్స్ స్క్రిప్ట్‌లో ఉంది. మెహర్ రమేష్‌గారు నా క్యారెక్టర్‌ని కూడా బాగా డిజైన్ చేశారు.

● మా అమ్మ (మేనక) గతంలో చిరంజీవిగారి సరసన 'పున్నమి నాగు'లో నటించారు. అప్పుడు చిరంజీవిగారు తీసుకున్న కేర్, ఆయన ఇచ్చిన సలహాల గురించి అమ్మ ఇప్పుడు నాతో చెప్పారు. అవి చిరూగారితో చెబితే.. 'ఈ సలహాలు కూడా ఇచ్చాను' అంటూ అమ్మ చెప్పనివి కూడా చెప్పారు. ఇన్నేళ్లయినా ఆయన గుర్తుంచుకోవడం ఆశ్చర్యం అనిపించింది. ఇప్పుడు నా విషయంలోనూ కేర్ తీసుకున్నారు. అయితే 'మీ అమ్మలా నువ్వు అమ్మాయకురాలివి కాదు... చాలా స్మార్ట్' అని నవ్వుతూ అన్నారు. ఆయన ఇంటి నుంచే నాకు ఫుడ్ వచ్చేది. ఈ సినిమా రూపంలో నాకో మంచి ఫ్రెండ్ (చిరంజీవిని ఉద్దేశించి) దొరికారు.

● రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్‌గా, లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో లీడ్‌గా, చెల్లెలి క్యారెక్టర్లు.. ఇలా పలు వేరియేషన్స్ ఉన్నవి చేస్తున్నాను. ఇలా చేయడం అంత ఈజీ కాదు. అయితే ఓ పదేళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే మనం ఇలాంటివి చేయలేదే అని ఫీల్ కాకూడదు. అందుకే అన్ని రకాల సినిమాలు చేస్తున్నాను.



తప్పుడు ప్రచారం జరుగుతోంది

– ప్రతాని రామకృష్ణ గౌడ్

‘‘తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్’ (టీఎఫ్‌సీసీ) ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సెప్టెంబరులో దుబాయ్‌లో నిర్వహించాలనుకుంటున్న టీఎఫ్‌సీసీ నంది అవార్డ్స్ ఫంక్షన్‌కు, తమకు సంబంధం లేదని, టీఎఫ్‌సీసీకి ప్రభుత్వ గుర్తింపు లేదని తెలుగు, తెలంగాణ చలన చిత్ర వాణిజ్య మండలి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశాయి. ఈ విషయంపై శనివారం టీఎఫ్‌సీసీ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ స్పందిస్తూ– ‘‘మాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది. సౌత్ ఇండియాలోని ఆర్టిస్టులకు అవార్డులు ఇవ్వనున్నాం. దీన్ని కాదనే హక్కు దామోదర ప్రసాద్, సునీల్ నారంగ్‌లకు లేదు. 'టీఎఫ్‌సీసీ' పేరుతో ట్రేడ్ మార్క్, టీఎఫ్‌సీసీ నంది అవార్డ్స్ రిజిస్ట్రేషన్ చేయించాం. టీఎఫ్‌సీసీ నంది ఈవెంట్స్ పేరుతో దుబాయ్ ప్రభుత్వం నుండి లైసెన్స్ తీసుకున్నాం. సెప్టెంబర్ 28న దుబాయ్‌లో టీఎఫ్‌సీసీ నంది అవార్డుల వేడుక జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం టీఎఫ్‌సీసీ నంది అవార్డులకు అనుమతితో కూడిన లెటర్ కూడా ఇచ్చింది’’ అన్నారు.

హీరోయిన్‌గా...

బాల నటిగా పలు చిత్రాల్లో నటించిన ఆని కథానాయికగా పరిచయమవుతున్న చిత్రం 'తికమక తాండ'. రామక్రిష్ణ, హరిక్రిష్ణ హీరోలుగా బాలవెంకట్ దర్శకత్వంలో తిరుపతి శ్రీనివాసరావు నిర్మించిన ఈ చిత్రం రిలీజ్‌కు రెడీ అవుతోంది. ‘‘1990లో గ్రామీణ నేపథ్యంలో సాగే కథ ఇది. ఓ సమస్య వల్ల ఒక గ్రామ ప్రజలు మతిమరుపుతో బాధపడుతుంటారు. దాన్నుంచి ఎలా బయటపడ్డారనే అంశంతో ఈ చిత్రం ఉంటుంది’’ అన్నారు దర్శక–నిర్మాతలు.



● ఆని

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



క్రిస్టియన్ మాదిగ/M.Tech, IIT/C. Govt. ఎలక్ట్రికల్ ఇంజినీర్/ ONGC/ 1.30Lakhs. PM/5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-13646]

విశ్వబ్రాహ్మణ/కట్నప్రసక్తి లేదు/B.Tech/ Govt.Asst.Exg.ఇంజినీర్/టూరిజమ్ Dept /60,000/-PM/5'11" ఎత్తు/28సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-13646]

మాదిగ/M.Tech /Govt.AE / జెన్‌కో/ 1,00,000/-PM/5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9642459724 [HA-13646]

యాదవ/కట్న ప్రసక్తి లేదు/M.Tech, JNTU/ C.Govt.సైంటిఫిక్ ఆఫీసర్/ NPCIL/ 14 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13646]

SC మాల/కట్న ప్రసక్తి లేదు/B.Tech/C. Govt. గ్రూప్-I ఆఫీసర్/RTO/80,000/-PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13645]

క్రిస్టియన్ మాల/కట్న ప్రసక్తి లేదు/ 28/5'10"/B.Tech/Govt.AE/ఎలక్ట్రికల్ Dept/1 Lakh PM/అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13645]

శెట్టి బలిజ/45yrs/Pvt జాబ్/30K & 58yrs కాంట్రాక్టర్స్ 40 వేలు (PM) గల వరులకు కుల ప్రసక్తిలేని వధువులు కావలెను (డైరెక్ట్, నో బ్రోకర్స్) సంప్రదించండి: 8331905109 [H-788800]

బిజినెస్ చేస్తున్న 36 సం.ల వరునికి (50 to 1 Cr) రెండవ/విడో పిల్లలు ఉన్న వారైనా సం॥ది. డౌరీ, కుల ప్రసక్తి లేదు. Ph: 8885582668, 7396730091 [H-780742]

క్రిస్టియన్ మాల/ B.Tech (ECE)/ C. Govt.Asst. మేనేజర్/ SBI/60,000/- /5'8" ఎత్తు/30 సం॥ల వెల్ సెటిల్ వరుడికి వధువు కావలెను. 8790016395 [H-780742]

క్రిస్టియన్ మాల/2వ పెళ్లి/MS/USA/Sr. Manager/5'8" ఎత్తు/38 సం॥ల వెల్ సెటిల్ పిల్లలు లేని వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [H-780742]

గౌడ: B.Tech/C.Govt. డిప్యూటీ మేనేజర్/ DRDL/ 1 Lakh pm/6' ఎత్తు/ 29 సం॥ల వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 7032058965 [H-13649]

రజక: ఏకైక కుమారుడు/B.E/Govt, A.E.E/ R&B Dept/80,000/- PM/ 5'8" ఎత్తు/ 29 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 8897389698 [H-13649]

రెడ్డి/55y/ డైవర్స్/CNB/ AP స్టేట్ Govt. లో గ్రూప్-1 ఆఫీసర్‌గా ఉంటూ, సెలవులో UK Govt.లో ఆఫీసర్‌గా జాబ్ చేస్తూ UK PR కలిగిన వరునికి ఇండియా / అబ్రాడ్‌లో సెటిల్ అయ్యేందుకు అందమైన Rich వధువు కావలెను. Ph:6303487992, నో బ్రోకర్స్. [HA-13954]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/MBBS / PG * 1990 / 5'8" / 50Cr * 1990/5'10"/10Cr *1993/6"/5Cr *1993/5'7" /15Cr *1995/5'5"/20Cr. * Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/ MS/INDIA / 1994/5'11"/ 150Cr *SWEDEN/1997/5'9"/60Cr/5L/M/ 3L/M Rents *Aus-Citizen/1994/5'8"/30Cr* Cont : K.C. Reddy-Hyd. Ph:9849321309

Reddy/Govt. Officer.B.Tech/Hyd/ 14L/ yr/ Rich /1988/5'6" *1993/ 5'8"/12L/yr/ 20Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309 9347807015

Reddy/Business/B.Tech/MBA/1997/5'9 "/60Cr *1997/5'11"/100Cr *1995/5'9"/ 500 Cr*1994/5'11"/250Cr. * Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/ MBBS/PG*1995 /5'10"/400Cr *1989/5'9"/30Cr *1994/5'10"75Cr*1993/ 5'10"/50Cr. *1993/5'10"/20Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/USA Doctor*1995/5'8" * 1989/ 5'9" *1992/5'11" *1998/5'8" *1990/6" * 1991/5'10". * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1991/ 5'11"/ 200Cr *1991/5'7"/60Cr *1995/ 5'7"/300K *1995/ 5'10"/260K/70Cr *1992/5'11/495K. *Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Divorcee *B.Tech/MBA/Business/1981/5'8"/250Cr *IIT/B.Tech/ 1992/ 6"/ 200K/ 20Cr *IIT/ 1988/ 5'7"/42 L/yr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Business/B.Tech/MBA/1993/5' 7"/50Cr *1993/6"/50Cr *1988/5'8"/ 200Cr *1995 / 5'10" / 80Cr *1995 /6"/ 100 Cr. * Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/1994/5'11/150 Cr *1995/6"/130K/400Cr *1997/6"/400Cr * 1993/5'9"/150K/20Cr *1994/5'7"/ 230K/ 60Cr * Cont: K.C. Reddy-Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/(Divorcee) MBBS / MD / 1986/ 5'4"/30Cr *1994/5'5"/100Cr *1986/5'6"/ 50Cr *1981/5'3" *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)B.Tech/1989 /5'5"/25Cr *1986/5'6"/20Cr*1993/5'6"/50Cr *1984/5'1"/ 20Cr *1985/5'5"/400Cr *1991/5'4"/ 15Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Divorcee/ USA/MBBS/MD/1993/ 5'8"/40Cr*1992/5'3"/9Cr *USA/B.Tech/MS / 1986/5'6"/20Cr *1993/5'7"/15Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/Divorcee /B.Tech/SWE/India/ 1993/5'4"/50L/yr/10Cr *1991/5'4"/10Cr *1987/ 5'6"/15Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/Divorcee/ MBBS/MD/DM/1986/ 5'4"/Rich *1986/5'4"/30Cr *1993/5'8"/ Own Hospital/40Cr *1991/5'4"/10Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/MBBS/PG/DM *1994/5'6"/100 Cr/ 1993/5'7"/100Cr *1995/5'5"/100Cr *1996/ 5'6"/60Cr *1995/ 5'7"/ 20Cr. * Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Rich Family/ *1993/5'3"/ 500Cr *1997/5'4"/150Cr *1998/5'5"/100Cr *1993/5'7"/100Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/1999/5'6"/500 Cr *1996/5'8"/15Cr *1990/5'8"/30Cr *1996/ 5'7"/50Cr *1998/5'4"/30Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/1992/5'7"/20Cr *2001/5'3"/ 20Cr *1991/5'7"/10Cr *1997/5'5"/25Cr * 1999/ 5'8"/15Cr *1996/5'4"/30Cr. *Cont:K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/IIT/2001/5'5"/42L/yr*1998/5'3" /70L/yr *1994/5'4"/150K*1996/5'7" * 1997/5'4"/200K *1995/5'6"/150K*Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309 [D-525]

రెడ్డి Male, 33 సం॥ Fair 5'-10", M.Tech, M.S (USA) 2.5 Cr ప్రోపర్టీ Rs. 3.L / PM గల వరుడుకి వధువు కావలెను. Cont: 94932 42896 [G-787556]

డైరెక్ట్ కులం పట్టింపు లేదు. 43 సం॥లు. హిందు, మాల, చదువు MBA, Ph.D., Govt. గ్రూప్-1 ఆఫీసర్, 32 లక్షలు జీతం, 5 కోట్లు ఆస్తి, వాట్సప్ నెం.93810 93808 [V-11665]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/ 5'10" /B.Tech IIT - MS - USA - 350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-189240]

Reddy, 25/5'4"/M.Com. *22 / 5'4"/ B.Com. *26/ 5'4"/ B.Tech/ SWE - Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189240]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189240]

★

డైరెక్ట్ నో బ్రోకర్స్ సెండ్ ఫోటోస్. రెడ్డి/51/5'6"/డైవర్స్/బిజినెస్/వెల్ సెటిల్ వరుడికి కుల పట్టింపు లేని ఒకటవ రెండవ వధువు కావలెను. Ph: 9505499614 [HA-13650]

బిసి. కుల పట్టింపు లేదు/విడోయర్, వయస్సు 60 సం॥లు పెన్షనర్ వరునకు OC/BC వధువు కావలెను. డైరెక్ట్ (నో బ్రోకర్స్). సంప్ర: 8309158580 [HA-13650]

కమ్మ/59 వయసు 10 Lakhs ప్రాపర్టీ, జాబ్ చేస్తున్న వరుడికి వధువు కావలెను. డైరెక్ట్ No Brokers, క్యాస్ట్ నో బార్. Ph: 9392103524. [HA-29924]

రెడ్డి: లేట్ మ్యారేజ్ /34y నెలకు లక్ష రూపాయల ఆదాయం Hydలో సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి ఓక్లీ తెలంగాణ వధువు కావలెను. డైవర్సీ/విడో OK కుల, కట్న ప్రసక్తి లేదు డైరెక్ట్. Ph:7989079290 [H-189373]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 5' 10", Cloud Architect, 170 K, Rich, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి M Tech (BITS), 28, 5' 9", SWE, 24 L P/A, 6 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", SWE, 140 K, 35 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6' 2", Engineer, 150 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE (IIT), MS, 26, 5' 9", Engineer, 110 K, 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 27, 6' 1", Engineer, 150 K, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 10", P.G Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE (NIT), 38, 5' 8", Sr SWE, 60 L P/A, 15 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 10", Analyst, 85 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5' 3", Analyst, 12 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 26, 5' 3", Manager, 150 K, 6 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 23, 5' 4", Developer, 10.8 L P/A, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (ISB), 27, 5' 4", 28 L P/A, 10 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 8", SWE, 120 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 3", P.G Doctor, 15 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 31, 5' 4", SWE, 11 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

★★

కమ్మ 35/5'8", డిగ్రీ 1.5 L. P.M, బిజినెస్ చేయు వరుడికి కుల ప్రసక్తి లేని తగిన 2nd, విడో, డైవర్స్ వధువు కావలెను. పిల్లలు ఉన్నా OK. ఫోన్: 80746 74048 [V-778143]

రెడ్డి/డైవర్స్/2nd మ్యారేజ్/ 29y/5'5"/ MBA/కోట్ల ప్రాపర్టీ గల పిల్లలు లేని ఏకైక వధువుకు వరుడు కావలెను. Ph: 9848226983 [H-788516]

కమ్మ/28y/5'5" / Fair / B.Tech/SWE/ 10 Lakhs P/A/కోట్ల ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9553652167 [H-788516]

కాపు/25y/5'4"/ Very Fair / Degree/ Business/కోట్ల ప్రాపర్టీ గల అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. Ph: 9640667754 [H-788516]

పద్మశాలి/M.Sc/C.Govt.స్టెనోగ్రాఫర్/ రైల్వేస్/45000/-PM /5'4" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-13646]

ముదిరాజ్/B.Tech/C.Govt. Jr. అకౌంటెంట్/ఫారెస్ట్ Dept/45000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-13646]

వరుడు కావలెను



కుల పట్టింపు లేదు/విడో/46y/District పంచాయత్ ఆఫీసర్/2L PM/Own House/40 ఎ॥ పొలాలు/కోట్ల ప్రాపర్టీ గల వెల్ సెటిల్డ్ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550453046 [H-788516]

రెడ్డి/విడో/50y/Fair/Nellore/Govt. Job/Own House, Rents, Well Settled ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (పిల్లలున్నా OK) Ph: 8519803423 [H-788516]

రజక/50 లక్షల ఆస్తి/CA/చార్టెడ్ అకౌంటెంట్/60,000/-PM/5'5" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-13646]

SC హిందూ మాల/ఏకైక కుమార్తె/ B.Tech/Govt. ల్యాండ్ సర్వేయర్/రెవెన్యూ Dept/ 48000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-13646]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech, MBA/C.Govt.మేనేజర్/SBI/60,000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-13646]

SC మాల & క్రిస్టియన్/M.Tech(EEE)/ C.Govt.డిప్యూటీ మేనేజర్/SBI/65000/- PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13646]

విడో/కుల పట్టింపు లేదు/40/5'5" ఎత్తు/తల్లిదండ్రులు లేరు, మంచి ప్రాపర్టీ గల అందమైన వధువుకు సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 9676581950 [HA-13645]

2వ పెళ్లి/40Y, Job+ప్రాపర్టీ ఉన్న అందమైన పిల్లలు లేని వధువుకి సెటిల్డ్ వరుడు కావలెను. (Any FC/BC only) Ph: 9542098659 [HA-13645]

క్రిస్టియన్ మాల/25/5'3"B.Tech/ C. Govt.ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్/ 60,000/- PM/అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13645]

బ్రాహ్మణ/విడో/ 52y /తెలగాణ్య/Govt. Job/సొంత ఇల్లు & రెంట్స్/మంచి ఆర్థిక స్తోమత గల వధువుకు స్నేహస్వభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9133521622 [H-788934]

రెడ్డి/59yవిడో/ 5'5"/V.Fair/Govt(H.M)/ సొంత ఇల్లు & రెంట్స్/25 ఎకరాల మాగాణి, సాంప్రదాయమైన వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 9492718486 [H-788934]

ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. ఫ్యామిలీ పెన్షనర్/60y/విడో/5'4"/ 50,000/-PM/సొంత ఇల్లు & రెంట్స్/50,000/- PM/పిల్లలు లేరు. Ph: 8885428274 [H-788934]

రెడ్డి/విడో/58y / ప్రభుత్వ ఉన్నత ఉద్యోగం/Own House మంచి ఆర్థిక స్తోమత గల వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. Ph: 9121509718 [H-788934]

పద్మశాలి/విడో/53y/డిగ్రీ/సొంత బిజినెస్ (షాప్)/Own House/3 ఎకరాల ల్యాండ్ గల వెల్ సెటిల్డ్ వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. 9703982351 [H-788934]

గౌడ్/33/5'7"MS పీడియాట్రిక్ & క్రిటికల్ కేర్ Hyd *29/5'6"MS General Surgery *29/5'4"/MD/ Bio Chemistry 2nd yr. *29/5'6"MS ENT 1st Year *29/5'4"/ MD/Pulmonology/Hyd *28/5'5"MD/ Anesthesia 2nd year *31/5'3"MS&MCH Surgical Oncology BLR * అమ్మాయిలకు తగిన డాక్టర్ అబ్బాయిలు కావలెను. సం॥ "శుభమస్తు DSNR, Hyd. S.నామాల గౌడ్ Ph: 8790690309 [H-788933]

2వ పెళ్లి/38yrs/Govt.ఎంప్లాయ్ 3,00,000/- (PM) బాగా స్థిరపడిన కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు (పిల్లలున్నా & ఇల్లరికం OK) సంప్రదించండి: 7386550413 [H-788800]

2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/35yrs/M.Sc/Govt. ఆఫీసర్/3 లక్షలు (PM) 20 కోట్ల ఆస్తి గల పిల్లలులేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) సంప్ర: 8341454870 [H-788800]

కమ్మ/విడో/53y/5'3"/ప్రొఫెసర్ ఆంధ్ర, Hydలో సొంత బిజినెస్/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను (ఇల్లరికం) వారికే ప్రాధాన్యత (నో బ్రోకర్స్). 7799083500, 7386660643 [H-788800]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/35yrs/Govt. ఎంప్లాయ్ 2,50,000/- (PM) బాగా స్థిరపడిన ప్రాపర్టీస్ కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) సంప్రదించండి : 9502046384 [H-788800]

SC మాల హిందూ/B.Tech/25y/ 5'4"/ సాఫ్ట్‌వేర్/TCS (Hyd) 60K Per Month/చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-780742]

రెడ్డి/తక్కువ వయస్సు/విడో/సొంత ఇల్లు/ 15 ఎకరాల పొలం స్థిరాస్తి కలిగిన సంప్రదాయమైన వధువుకు తగిన మధ్య తరగతి వరుడు కావలెను. Ph: 6301135887 [H-780742]

SC మాల: B.Tech/C.Govt. Asst. కమర్షియల్ టాక్స్ ఆఫీసర్/60,000/- PM/ 5'3" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [H-13649]

2వ పెళ్లి: B.Tech/C.Govt. బ్యాంక్ మేనేజర్/ SBI/ 80,000/- PM/5'4" ఎత్తు/ 31 సం॥ల వధువుకు వరుడు కావలెను. Ph: 9963757612 [H-13649]

వడ్డెర: ఏకైక కుమార్తె/ B.Tech/C.Govt. క్లర్క్/ రైల్వేస్/ 45,000/- PM/5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [H-13649]

రెడ్డి విడో: కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ A:30,Qly: డిగ్రీ/ బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph: 8143011223 [H-13649]

BC : 42/ 5'2"/ V.Fair/ డిగ్రీ, వ్యాపారం 60L.PA, 25 కోట్ల స్థిరాస్తి కల్గి బాగా స్థిరపడిన బాదరబందీలేని ఏకైక వధువుకు మంచి సాంప్రదాయ కుటుంబపు వరుడు కావలెను. 9573943211, 9346929647 [H-13649]

బ్రాహ్మణ: 25/5'4"/B.Tech *28/5'3"/B.Sc *30/ 5'4"/ MBA *27/5'3"/ ఇంటర్. వధువులకు వరులు కావలెను. కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రత్యేకం. వాట్సప్: 7207634758 [H-13649]

రెడ్డి: విడో/ కుల ప్రసక్తి లేదు/43/5'3" సొంత ఇల్లు/2Cr ప్రాపర్టీ వధువుకు వరుడు కావలెను. వెరీ వెరీ అర్జెంటు. 1st/2nd మ్యారేజ్/ఇల్లరికం అయిన OK. Ph: 6303293337, వాట్సప్: 8187053655 [H-13649]

రెండో పెళ్లి/63y&60y & 58y & 56y & 54y & 52y & 50y & 48y & 46y & 44y & 42y & 40y & 37 y & 35y & 33y & 31y & 29y & 27y & 25y/ "మా సేవ" (Since 1998): PH/WA: 9291503949 [H-780723]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-189240]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-1892240]

★★

ఓక్లీ కాపు, 30, 5'.2'', M.Sc., B.Ed., Pvt. కాలేజ్ లెక్చరర్ జాబ్‌లో ఉన్న హిందూ సాంప్రదాయ వధువునకు కట్న ప్రసక్తిలేని తగిన వరుడు కావలెను. నో బ్రోకర్స్. సంప్ర :✆ 97031 49324 [B-1193136]

SC Mala Christian B.Tech 24 5'4' Fair Job Swe Hyd F&M Employees వధువుకు Well Settled Family SWE God's Fear Boy Required. No Brokers ✆ 9573034412. [O-787231]

Wanted Bridegroom for BARIKI / SC MBBS / 26 yrs / 5'5" / medium to fair complexion, NEET PG aspirant, suitable Super Specialist / Specialist doctor. contact WhatsApp : Retd. Professor No: 9949442343. NO MEDIATORS Pls. [A-776808]

వేదికలు



Madiga - Mala పెళ్లి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13648]

Christian పెళ్లి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13648]

Brahmin పెళ్లి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13648]

Reddy పెళ్లి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13648]

Kamma - Kapu పెళ్లి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13648]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తగిన సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [H-13649]

శ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులముల వారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS/15 సం॥ Exp. Ph: 9989140444 [HA-30213]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-780945]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.నామాల గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.నారదాగౌడ్, Ph: 8790690309 [H-788922]

"పెళ్లి" ఫాస్ట్ సెటిల్‌మెంట్ మా ప్రత్యేకత. Software, Doctors, Abroad, Rich, Group 1,2 వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1481]

15 ఏ॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com, Cont ✆ 94418 29644, 9849058673, 94407 85888 W [B-945]

★

CNB రెడ్డి, కమ్మ 1వ, 2వ, లేటు విడో, విడోయర్స్, పెన్షనర్స్, SWE & USA/ఆస్ట్రేలియా సంబంధాలకు మా ప్రత్యేకత, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర మ్యారేజ్ కన్సల్టెన్సీ సంప్ర: 9346659936, 9347576651 [H-788798]

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC Matches, Late & 2nd Matchesకై సంప్రదించండి. Ph: 9704656103, 9533608887 (Whatsapp) [H-370]

విశ్వ బ్రాహ్మణ వధూ-వరుల స్వయంవరం (online) 13th August 2023, Free Registration. bhavanimatrimony.com Hyd. Ph: 9704656103, 9533608887 [HA-297]

★★

కళ్యాణం మ్యారేజ్ బ్యూరో గచ్చిబౌలి, Hyd, AP, రెడ్డీస్, కమ్మ, కాపులకు, సాఫ్ట్‌వేర్, US, UK, AS, CANADA సంబంధములు కుదర్చబడును. ✆ 93922 34044, 98495 17613 [B-1193878]

మీకు పెళ్లి సంబంధాలు కావాలా ! అయితే మా దగ్గర అన్ని కులాలు వారికి 1st, 2nd పెళ్లి సంబంధలు ఉన్నాయి. మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 94917 52682 [V-10936]

పర్యావరణ పరిరక్షణతో సుస్థిర అభివృద్ధి

- ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ శాస్త్రవేత్త అర్చన భట్టాచార్య
- ఘనంగా ఐఐపీఈ మూడో స్నాతకోత్సవం

టీచ్‌రోడ్డు: పర్యావరణాన్ని పరిరక్షిస్తూ భారతదేశ సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జియోమాగ్నెటిజం ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ గౌరవ శాస్త్రవేత్త, ప్రొఫెసర్ అర్చన భట్టాచార్య అన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో శనివారం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ) మూడో స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం రెండు పెద్ద సమస్యలతో పోరాటం చేస్తుందని, అందులో ఒకటి పర్యావరణమన్నారు. సహజ పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ఇంధన వినియోగం పర్యావరణంపై ప్రభావం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని సహజ వాయువులు వినియోగించేలా సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని ఇబ్బంది పెడుతున్న రెండో సమస్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. దీని వల్ల కలిగే లాభాలు నష్టాలు సమానంగా ఉన్నాయన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 102 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేసినట్లు ఐఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శాలివాహన్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి బీటెక్‌లో మెకానికల్ ఇంజినీరింగ్, మాస్టర్స్‌లో జియోలజీ కోర్సులను ప్రవేశ పెట్టామన్నారు.

అనకాపల్లి కలెక్టర్‌కు గౌరవ డాక్టరేట్



ఇనిస్టిట్యూట్ నుంచి మొదటి గౌరవ డాక్టరేట్‌ను అనకాపల్లి కలెక్టర్ రవి పటాన్‌శెట్టికి అందజేశారు. ఐటీడీఏ పీవోగా ఉన్న సమయంలో గిరిజన, గ్రామీణ ప్రజల అభివృద్ధికి ఆయన చేసిన కృషికి ఈ డాక్టరేట్ అందజేసినట్లు పేర్కొన్నారు.

నీతిఆయోగ్ టాప్ ఫెర్ఫార్మెన్స్‌లో 'విశాఖ ఏఎంటీజెడ్ ఇంక్యుబేషన్'కు చోటు

దేశవ్యాప్తంగా 7.5 కంటే ఎక్కువ మార్కులతో టాప్ ఫెర్ఫారమ్స్‌గా నిలిచిన 12 ఇంక్యుబేటర్స్

ఫ్రంట్ రన్నర్స్ లిస్ట్‌లో చోటు దక్కించుకున్న ఎస్‌కేయూ కాన్ఫడరేషన్ ఇంక్యుబేటర్

6.5 -7.5 మార్కులతోఫ్రంట్ రన్నర్స్ లిస్ట్‌లో చోటు దక్కించుకున్న 22 ఇంక్యుబేటర్స్

నీతి ఆయోగ్ తాజా నివేదికలో వెల్లడి



సాక్షి, అమరావతి : రాష్ట్రంలో స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్లు అద్భుతమైన పనితీరుతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాయి. విశాఖ మెడ్‌టెక్ జోన్‌లో, అనంతపురం జిల్లా శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్లు నీతిఆయోగ్ ప్రకటించిన సర్వేలో అగ్రస్థానాలను దక్కించుకున్నాయి. 2021కి సంబంధించి నీతిఆయోగ్ 68 అటల్ ఇంక్యుబేషన్ సెంటర్స్ పనితీరును అధ్యయనం చేసి.. వచ్చిన మార్కుల ఆధారంగా నాలుగు కేటగిరీలుగా విభజించి నివేదిక విడుదల చేసింది. పదికి 7.5 కంటే ఎక్కువ మార్కులు సాధించిన వాటిని టాప్ ఫెర్ఫార్మ్స్‌గా నీతి ఆయోగ్ ప్రకటించింది. ఈ విభాగంలో దేశవ్యాప్తంగా 12 ఇంక్యుబేటర్స్‌కు స్థానం లభించగా.. విశాఖకు చెందిన ఏఎంటీజెడ్(మెడ్‌టెక్ జోన్) మెడ్‌వ్యాలీ ఇంక్యుబేషన్ సెంటర్‌కు స్థానం లభించింది. ఒకే రంగంపై అత్యధికంగా దృష్టిసారించడం, అనేక రకాల గ్రాంట్ ఇన్ ఎయిడ్స్ పొందడం, సీడ్ ఫండ్ గ్రాండ్స్ ఫండ్స్‌లో మంచి పనితీరు కనపర్చిన వాటిని ఈ విభాగం కింద ఎంపిక చేసింది. అదే విధంగా 6.5–7.5 మధ్య మార్కులు పొందిన వాటిని ఫ్రంట్ రన్నర్స్‌గా కేటాయించింది. ఈ విభాగంలో దేశవ్యాప్తంగా 22 ఇంక్యుబేటర్స్ ఎంపికకాగా, రాష్ట్రానికి చెందిన ఎస్‌కేయూ కాన్ఫడరేషన్ ఇంక్యుబేషన్ సెంటర్ చోటు దక్కించుకుంది. ఈ విభాగంలో ఎంపికైన ఇంక్యుబేటర్స్‌కు ఇన్‌పుట్స్, ప్రాసెస్‌లన్నీ ఉన్నాయని, కానీ భాగస్వాములను పెంచుకోవాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్ తన నివేదికలో సూచించింది.

అటల్ ఇంక్యుబేటర్స్‌తో 35,000 మందికి ఉపాధి

దేశవ్యాప్తంగా పరిశోధనలను నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి 2016లో 68 అటల్ ఇంక్యుబేషన్ సెంటర్స్‌ను ఏర్పాటుచేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీటి ద్వారా 3,200కు పైగా యాక్టివ్ స్టార్టప్స్ అభివృద్ధి చెందినట్టు నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొంది. ఇందులో 30 శాతం స్టార్టప్స్ మహిళల నాయకత్వంలో ఉండటం గమనార్హం. ఈ అటల్ ఇంక్యుబేషన్ సెంటర్స్ ద్వారా 30,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్టు నీతి ఆయోగ్ పేర్కొంది. దేశవ్యాప్తంగా 700 ఇంక్యుబేటర్స్ ఉండగా.. వాటిలో 450 ఇంక్యుబేటర్స్‌కు వివిధ మంత్రిత్వ శాఖల నుంచి, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.2,100 కోట్ల వరకు ఆర్థిక మద్దతు లభించినట్టు వెల్లడించింది. ఇందులో 70 శాతం అంటే 1,500 కోట్లు ప్రభుత్వం నుంచే వస్తే, ప్రైవేటు రంగం నుంచి కేవలం 18 శాతం అంటే సుమారు రూ.400 కోట్లు మాత్రమే వచ్చింది. సీఎస్ఆర్ నిధుల కింద మరో 12 శాతం లభించింది. ఈ గణాంకాలు ప్రైవేటు రంగ పెట్టుబడులు మరింత పెరగాల్సిన ఆవశ్యకతను సూచిస్తోందని నీతి ఆయోగ్ తెలిపింది.

గ్రిడ్‌కు ప్రమాదం వస్తే థర్మల్ షట్‌డౌన్

- అకస్మాత్తుగా డిమాండ్ పడిపోయినా ఉత్పత్తి తగ్గించొచ్చు
- థర్మల్ విద్యుత్ స్టేషన్ల రిజర్వ్ షట్‌డౌన్‌పై విధివిధానాలు ప్రకటించిన ఏపీఈఆర్‌సీ
- రాష్ట్రంలో 73 శాతం సామర్థ్యంతో నడుస్తున్న థర్మల్ స్టేషన్లు
- విద్యుదుత్పత్తి సామర్థ్యంలో 50 శాతానికి తగ్గించాలంటున్న ఐఈజీసీ
- పునరుత్పాదక విద్యుత్ ద్వారా పదేళ్లలో రూ.76 వేల కోట్లకుపైగా ఆదా

సాక్షి, అమరావతి: విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించుకోవడం రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ల మనుగడకు అనివార్యంగా మారింది. అదే విధంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం, అవసరం లేనప్పుడు ఉత్పత్తి కేంద్రాల నిర్వహణ ఖర్చులు తగ్గించుకోవాల్సిన అవసరం ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీజెన్‌కో)కు ఉంది. పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచుకుని, థర్మల్ విద్యుత్ తగ్గించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చెబుతోంది. 2070 నాటికి దేశంలో కర్బన ఉద్గారాలను జీరో స్థాయికి తేవాలన్న లక్ష్యానికి ఇది కీలకం. ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో రిజర్వు షట్‌డౌన్ (ఉత్పత్తి తగ్గింపు)పై విధివిధానాలను రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) ప్రకటించింది. రాష్ట్ర లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ) రూపొందించిన డ్రాఫ్ట్‌ను, కేంద్ర విద్యుత్తు సంస్థల విషయంలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన కమిషన్.. ఈ ఉత్పత్తి తగ్గింపు విధివిధానాలను ఖరారు చేసింది. గ్రిడ్‌కు ప్రమాదం వాటిల్లే పరిస్థితి వస్తే థర్మల్ యూనిట్లు షట్‌డౌన్ చేయవచ్చని తెలిపింది. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకస్మాత్తుగా విద్యుత్ డిమాండ్ పడిపోయినప్పుడు కూడా ఉత్పత్తి తగ్గించవచ్చని స్పష్టం చేసింది. తక్కువ ధరకు విద్యుత్తు అందించే ఉత్పత్తి సంస్థలకు మొదట ప్రాధాన్యం ఇచ్చేలా కొన్ని యూనిట్లను రిజర్వు షట్‌డౌన్ చేసే వెసులుబాటు కల్పించింది. ఆ వివరాలను ఎప్పటికప్పుడు కమిషన్‌కు అందించాలని చెప్పింది.

ఎక్కువైనా, తక్కువైనా ప్రమాదమే

రాష్ట్ర ప్రజల అవసరాల మేరకు థర్మల్ పవర్ స్టేషన్లు



సగటున 73 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో 40 నుంచి 45 శాతం ఏపీ జెన్‌కో నుంచే సమకూరుతోంది. లోడ్ డిస్పాచ్ సెంటర్ ఫ్రీక్వెన్సీని బట్టి గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా, స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. గ్రిడ్‌కు మనం ఎంత విద్యుత్ సరఫరా చేస్తామో అంత తీసుకోవచ్చు. తక్కువ ఇచ్చి ఎక్కువ (ఓవర్ డ్రాలో) తీసుకుంటే ఆ మేరకు చెల్లించాలి. అపరాధ రుసుం భరించాలి. తరచూ ఇలా చేస్తే గ్రిడ్ కనెక్షన్ తప్పిస్తుంది. మన అవసరాలకు మించి గ్రిడ్‌కు సరఫరా చేస్తే డిమాండు లేనప్పుడు అదనపు విద్యుత్‌కు పైసా రాదు. అయితే సౌర, పవన విద్యుత్ అందుబాటులో ఉంటే దానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని కేంద్రం స్పష్టంగా చెప్పింది. దీంతో పర్యావరణ హితం కోరి పవన, సౌర విద్యుత్ వినియోగానికి 'మస్ట్ రన్ స్టేటస్' కింద రాష్ట్ర విద్యుత్ సంస్థలు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. అదే విధంగా థర్మల్ విద్యుదుత్పత్తి సామర్థ్యంలో 50 శాతం తగ్గించాలని ఇండియన్ ఎలక్ట్రిసిటీ గ్రిడ్ కోడ్ (ఐఈజీసీ) నిబంధనలు చెబుతున్నాయి. అలాగే పాత బొగ్గు యూనిట్లను మూసివేస్తే పదేళ్లలో రాష్ట్రం రూ.76 వేల కోట్లకు పైగా ఆదా చేయగలదని 'రిటైరింగ్ టు సేవ్' పేరుతో జరిగిన థింక్ ట్యాంక్ క్లైమేట్ రిస్క్ హారిజన్స్ పరిశోధనలో తేలింది. ఖరీదైన బొగ్గు యూనిట్లను చవకైన పునరుత్పాదకశక్తితో భర్తీ చేయడం వల్ల వినియోగదారులకు విద్యుత్ ఖర్చులను తగ్గించడం, పంపిణీ సంస్థల ఆర్థిక పనితీరు మెరుగుపరచడం, రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను సాధించడంలో మూడు రెట్లు ప్రయోజనాలు ఉంటాయని ఈ అధ్యయనం వెల్లడించింది. దేశంలోనే పునరుత్పాదక విద్యుత్ రంగంలో వేగంగా వృద్ధిని సాధిస్తున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఇప్పటికే ముందు వరుసలో ఉంది. థర్మల్ విద్యుత్‌కు బదులు తక్కువ ధరకు దొరికే పునరుత్పాదక విద్యుత్‌ను కొనడం ద్వారా డిస్కంలకు దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు.

పర్యాటకుల ఆకర్షణలో జోష్

మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్

2022 గణాంకాలు వెల్లడించిన కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ



దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తున్న టాప్ పది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. 2022 సంవత్సరానికి సంబంధించి కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ వెల్లడించిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంచేశాయి. మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ ఉండగా.. రెండో స్థానంలో తమిళనాడు ఉంది. అలాగే, కర్ణాటక నాలుగో స్థానంలో.. గుజరాత్ ఐదో స్థానంలో ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ మాత్రం వరుసగా 2021, 2022లో మూడో స్థానంలో ఉంది. అయితే, 2021 సంవత్సరంతో పోలిస్తే 2022లో ఏపీలో భారీ వృద్ధి నమోదైనట్లు ఆ గణాంకాలు పేర్కొన్నాయి. 2021లో ఆంధ్రప్రదేశ్ 9.32 కోట్ల మంది దేశీయ పర్యాటకులను ఆకర్షించగా 2022లో ఏకంగా 19.27 కోట్ల మందిని ఆకర్షించింది. అంటే 2021తో పోలిస్తే 2022లో దేశీయ పర్యాటకుల సంఖ్య 107 శాతం పెరిగింది.

- సాక్షి, అమరావతి


84.76 శాతం పర్యాటకులు ఆ రాష్ట్రాలకే..

ఇక 2022లో దేశీయ పర్యాటకులను ఆకర్షించిన టాప్–10 రాష్ట్రాల్లోనే 84.76 శాతం మంది ఉన్నారని, మిగతా రాష్ట్రాల్లో కేవలం 15.24 శాతం ఉన్నట్లు కేంద్ర పర్యాటక శాఖ తెలిపింది. నిజానికి.. కోవిడ్ కారణంగా 2021లో దేశం మొత్తం మీద దేశీయ పర్యాటకుల సంఖ్య తగ్గింది. ఆ ఏడాది దేశం మొత్తం మీద పర్యాటకుల సంఖ్య 67.76 కోట్లు మాత్రమే ఉంది. అదే 2022లో భారీగా పెరిగింది. ఈ ఏడాది ఆ సంఖ్య మొత్తం 173.10 కోట్లు ఉన్నట్లు కేంద్రం పేర్కొంది. అలాగే, 2021తో పోలిస్తే 2022లో దేశీయ పర్యాటకుల సంఖ్య 155.45 శాతం వృద్ధి నమోదైంది. కోవిడ్ పూర్వ స్థితితో పోలిస్తే దేశీయ పర్యాటకుల వృద్ధి 2022లో 25.45 శాతం క్షీణించిందని.. అయినప్పటికీ 2020, 2021లో కన్నా 2022లో దేశీయ పర్యాటకుల సంఖ్య భారీగా పెరిగింది. మరోవైపు.. 2022లో దేశీయ పర్యాటకులను ఆకర్షించిన టాప్–10 రాష్ట్రాల్లో మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, తెలంగాణ, ఉత్తరాఖండ్ కూడా ఉన్నాయి.



2022లో టాప్-10 రాష్ట్రాల్లో దేశీయ పర్యాటకుల సంఖ్య ఇలా..

రాష్ట్రం	పర్యాటకులు (కోట్లలో)	వాటా శాతం	ర్యాంకు
ఉత్తరప్రదేశ్	31.79	18.37	1
తమిళనాడు	21.85	12.63	2
ఆంధ్రప్రదేశ్	19.27	11.13	3
కర్ణాటక	18.24	10.54	4
గుజరాత్	13.58	7.85	5
మహారాష్ట్ర	11.13	6.43	6
రాజస్థాన్	10.83	6.26	7
పశ్చిమ బెంగాల్	8.45	4.88	8
తెలంగాణ	6.07	3.51	9
ఉత్తరాఖండ్	5.46	3.16	10
మొత్తం	146.67	84.76	
ఇతర రాష్ట్రాలు	26.40	15.24	
మొత్తం	173.07	100	



● తెలంగాణ

కోతుల దాడితో బావిలోపడ్డ వృద్ధురాలు

ఎల్లారెడ్డిపేట (సిరిసిల్ల): కోతులు మూకుమ్మడిగా దాడి చేయడంతో ప్రమాదవశాత్తు ఓ వృద్ధురాలు బావిలో పడింది. ఈ సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లో శనివారం చోటుచేసుకుంది. రాచర్లబొప్పాపూర్‌కు చెందిన గంభీర్‌పూర్ రాజవ్వ (68) ఇంటి బయట కూర్చుని ఉండగా.. హఠాత్తుగా కోతుల గుంపు దాడి చేశాయి. కోతుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో పక్కనే ఉన్న 25 గజాల లోతు గల బావిలో పడి మధ్యలో ఇరుక్కుపోయింది. అరుపులు.. కేకలు వేయడంతో సమీప ఇళ్లలోని యువకులు వచ్చి బావిలో వేలాడుతున్న రాజవ్వను తాళ్ల సహాయంతో బయటకు లాగారు. అపస్మారకస్థితిలో ఉన్న రాజవ్వను ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉంది.

నేనేం పాపం చేశానమ్మా..

- చెట్ల పొదల్లో ఆడ శిశువు మృతదేహం
- కొరుక్కుతింటూ బయటికి లాక్కొచ్చిన శునకాలు

భువనగిరి: నవజాత శిశువును ఓ తల్లి కనకరం లేకుండా వదిలేసుకుంది. చెట్ల పొదల్లో విసిరేసిన ఆ శిశువును కుక్కలు పీక్కుతింటూ బయటకు తీసుకురావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. యాదాద్రి జిల్లాలో ఈ దారుణ ఘటన వెలుగు చూసింది. భువనగిరి పట్టణంలోని పాత శిల్పా హోటల్ వెనుక భాగంలో బాబూ జగ్జీవన్‌రామ్ భవనం ఉంది. అక్కడ ఓ పార్టీకి చెందిన నాయకులు శనివారం సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. భవనం సమీపంలోనే సమాధులు, చెట్ల పొదలు ఉన్నాయి. సమావేశం నుంచి బయటికి వచ్చిన ఓ మహిళ చెట్ల పొదల్లో అప్పుడే పుట్టిన శిశువును కుక్కలు కొరుక్కుతింటూ బయటకు లాక్కురావడాన్ని గమనించింది. ఈ విషయాన్ని ఆమె తోటి నాయకులకు చెప్పగానే వారు అక్కడికి వచ్చి కుక్కలను తరిమికొట్టారు. అయితే అప్పటికే ఆ ఆడశిశువు మృతిచెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఐసీడీఎస్ సిబ్బంది సహాయంతో పోస్టుమార్టం నిమిత్తం శిశువు మృతదేహాన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. స్థానిక కౌన్సిలర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధీర్‌కృష్ణ తెలిపారు.

ఎంఎస్ఎంఈలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల బకాయిల వసూళ్లలో సాయం

- ఈ యూనిట్లు రుణాలు చెల్లించలేక ఎన్‌పీఏలుగా మారకుండా చర్యలు
- ప్రత్యేకంగా ఎంఎస్ఈ ఫెసిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు
- కౌన్సిల్‌లో ఫిర్యాదు చేస్తే బకాయిల వసూళ్లకు కృషి
- ఇప్పటివరకు రూ.654 కోట్లకు సంబంధించి 534 కేసులు నమోదు
- అందులో రూ.97 కోట్ల విలువైన 149 కేసులకు పరిష్కారం



సాక్షి, అమరావతి: ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను (ఎంఎస్ఈలను) రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోంది. ఇతర ఎంఎస్ఈలు, ప్రభుత్వ సంస్థల నుంచి బకాయిలు వసూలు కాక ఇబ్బందులు పడుతున్న సూక్ష్మ, చిన్న తరహా యూనిట్లకు అండగా నిలుస్తోంది. ఈ పరిశ్రమల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఏపీ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ ఫెసిలిటేషన్ కౌన్సిల్ వాటి బకాయిల వసూళ్లలోనూ సహాయపడుతోంది. ఇప్పటివరకు ఈ కౌన్సిల్‌కు రూ.654 కోట్ల బకాయిలకు సంబంధించిన 534 ఫిర్యాదులు రాగా వాటిలో 149 ఫిర్యాదులను పరిష్కరించింది. తద్వారా రూ.97 కోట్ల బకాయిలకు పరిష్కారం చూపింది. మిగిలిన 385 కేసుల్లో 60 కేసులను ఈ నెలలో జరిగే కౌన్సిల్ సమావేశంలో పరిష్కరించనున్నట్లు కౌన్సిల్ సభ్యుడు, ఫెడరేషన్ ఆఫ్ ఏపీ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (ఫాప్సియా) అధ్యక్షుడు మురళీకృష్ణ 'సాక్షి'కి తెలిపారు. కౌన్సిల్ ముందుకు కొత్తగా 65 కేసులు వచ్చాయని, మరో 78 కేసులు ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఎక్కువ సమస్యలను ఇరు వర్గాలతో మాట్లాడటం ద్వారా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న తరహా సంస్థలు ఆర్థిక ఇబ్బందులతో రుణాలను చెల్లించలేక ఎన్‌పీఏలుగా మారకుండా ఎంఎస్ఎంఈడీ యాక్ట్ 2006 కింద ప్రభుత్వం ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది.

పరిశ్రమల శాఖ కమిషనర్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కౌన్సిల్ కమిటీలో ఫాప్సియా ప్రెసిడెంట్, ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ, ఏపీఐఐసీ జీఎం (లీగల్) ఎంఎస్ఎంఈ జేడీ సభ్యులుగా ఉంటారు. బకాయిల కోసం కోర్టులకు వెళ్లి సుదీర్ఘ సమయం వృథా చేసుకునే అవసరం లేకుండా వేగంగా పరిష్కరించే చట్టపరమైన హక్కులు ఈ సంస్థకు ఉన్నాయి. కౌన్సిల్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలపై సూక్ష్మ, చిన్న తరహా సంస్థలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కేఎస్ జవహర్ రెడ్డి జిల్లా పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉద్యం పోర్టల్‌లో నమోదు చేసుకున్న సంస్థలు మాత్రమే కౌన్సిల్‌లో ఫిర్యాదు చేసే అవకాశం ఉండటంతో అన్ని సంస్థలు ఆ పోర్టల్‌లో నమోదు చేసుకునేలా చూడాలని చెప్పారు.

ప్రతి ఒక్కరికీ ఉద్యోగమే లక్ష్యం

- ఈ ఏడాది నుంచి నూతన సిలబస్
- ప్రభుత్వ కళాశాలల్లో ప్లేస్‌మెంట్స్ సెల్స్ ఏర్పాటు చేశాం
- ఈ ఏడాది ఆరు వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి
- పాలిటెక్నిక్ విద్యపై సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నాగరాణి



మురళీనగర్(విశాఖ ఉత్తర): నేటి తరం విద్యార్థులు ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. విశాఖపట్నం వచ్చిన ఆమె శనివారం 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ముఖ్యంగా పాలిటెక్నిక్ చదివిన ప్రతి విద్యార్థికీ ఉద్యోగం కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో ప్లేస్‌మెంట్ సెల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. పాలిటెక్నిక్‌లో ఈ ఏడాది ఆరు వేల మంది ఉద్యోగాలు పొందగా.. 939 మంది బాలికలు మంచి వార్షిక వేతనాలు దక్కించుకున్నారని వెల్లడించారు. వీరిలో గూడూరు కాలేజీ విద్యార్థులు సిరామిక్ టెక్నాలజీస్ కంపెనీలో రూ.7 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారన్నారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర స్థాయిలో సెంట్రలైజ్డ్ సెల్ ఏర్పాటు చేశామని చెప్పారు. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విజయం సాధించడానికి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులను టెక్నాలజీ 4.0కు అనుగుణంగా తీర్చిదిద్దడానికి నూతన సిలబస్ రూపొందించామన్నారు. పరిశ్రమల ఉన్నతాధికారులను ఇందులో భాగస్వాములను చేసి వారికి కావాల్సిన సిలబస్‌కు ప్రాధాన్యమిచ్చామని వివరించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్‌ను అమలు చేస్తామన్నారు. ఆధునిక టెక్నాలజీలో వచ్చిన మార్పులపై కంపెనీ ప్రతినిధుల సహకారంతో వెబినార్‌ల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇప్పటివరకు పాలిటెక్నిక్ కాలేజీల విద్యార్థులకు ప్రత్యేకంగా పాఠ్యపుస్తకాలు లేవన్నారు. ఈ ఏడాది నుంచి పాఠ్యపుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నైపుణ్యాభివృద్ధిలో భాగంగా సర్వే, జీపీఎస్ సర్వేయింగ్, డ్రోన్ టెక్నాలజీ, మెకట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ క్యాడ్, సాలిడ్ ఎడ్జ్ వంటి కోర్సులు నేర్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రస్తుతం 7 కాలేజీలకు ఎన్‌బీఏ గుర్తింపు వచ్చిందన్నారు. మరో 38 కాలేజీలకు ఈ ఏడాది గుర్తింపు తేవాలని కృషి చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకనుగుణంగా కోర్సులను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈసీఈ ఇండస్ట్రీ ఇంటిగ్రేటెడ్, ఆర్అండ్ ఏసీ, ఫ్యాషన్ టెక్నాలజీ అండ్ అపెరల్ టెక్నాలజీ, లాజిస్టిక్స్, సిరామిక్స్, ప్యాకింగ్, డ్రోన్ అసెంబ్లింగ్ కోర్సులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza,2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) RNI No:TNTEL/2008/25943 Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.